సత్యం, సమర్థత, విశ్వసనీయత

# సాక్ష్యం


తెలుగు దినపత్రిక

Telangana

హైదరాబాద్
శనివారం 02 ఆగస్టు 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

సంపుటి: 16 | సంచిక: 215
పేజీలు: 08 | వెల: రూ.2:00

WWW.SAKSHYAM.COM





## జాతీయ ఉత్తమ చలనచిత్ర అవార్డుల ప్రకటన

ఉత్తమ చిత్రంగా '12త్ ఫెయిల్'కి అవార్డు
ఉత్తమ నటులుగా షారుక్ ఖాన్, విక్రాంత్ మస్సే
ఉత్తమ నటిగా రాణీ ముఖర్జీ
ఉత్తమ తెలుగు చిత్రంగా భగవంత్ కేసరి
బలగం పాటకు ఉత్తమ గేయరచయిత అవార్డు

న్యూఢిల్లీ,ఆగస్ట్1(సాక్ష్యం): 2023 సంవత్సరానికి సంబంధించిన 71వ జాతీయ చలన చిత్ర అవార్డులను కేంద్రం ప్రకటించింది. ఈ అవార్డుల

మిగతా 2 లో..



## ఆగస్టు 5న విచారణకు రండి

### అనిల్ అంబానీకి ఈడీ సమన్లు

న్యూఢిల్లీ,ఆగస్ట్1(సాక్ష్యం): ప్రముఖ పారిశ్రామికవేత్త అనిల్ అంబానీకే ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ నోటీసులు ఇచ్చింది. రూ. 17వేల కోట్ల లోన్ ఫ్రాడ్ కేసులో సమన్లు జారీ చేసింది. ఈ నేపథ్యంలో ఆయన ఆగస్టు 5వ తేదీ విచారణకు హాజరు కావాలని అందులో పేర్కొంది. ఇక ఢిల్లీలో ఇది ప్రధాన కార్యంలో విచారకు హాజరైనప్పుడు మనీలాండరింగ్ నిరోధక చట్టం

మిగతా 2 లో..

# సీఎం చెంతకు..

## సీఎం కాళేశ్వరం కమిషన్ నివేదిక అందచేత

- అందచేసిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- మంత్రులు, సీఎస్‌తో సీఎం రేవంత్ రెడ్డి భేటీ
- నివేదికపై ఎలా ముందుకెళ్లాలన్నదానిపై చర్చ



హైదరాబాద్,ఆగస్ట్1(సాక్ష్యం): తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డికి కాళేశ్వరం కమిషన్ నివేదిక అందింది. శుక్రవారం దీనిని రాష్ట్ర నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్వయంగా అందజేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పీసీ ఘోష్ న్యాయ విచారణ చేపట్టిన సంగతి తెలిసిందే. సంబంధిత నివేదికను గురువారం నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జాకు ఆయన అందజేశారు. శుక్రవారం ఆ నివేదిక సీఎంకు చేరింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌తో డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీఎస్ రామకృష్ణారావు భేటీ- అయ్యారు. కాళేశ్వరం కమిషన్ నివేదికపై వీరంతా చర్చించారు. కాళేశ్వరం బ్యారేజీల నిర్మాణంలో అన్ని రకాల వైఫల్యాలు జరిగాయని, దీనికి కింది స్థాయి నుంచి ఉన్నత స్థాయి వరకు పలువురు కారణమని నివేదికలో జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ స్పష్టం చేసినట్లు- తెలిసింది. వ్యవస్థలు కాకుండా వ్యక్తుల ఇష్టాల ప్రకారం పనులు జరిగాయని, ఉన్నత

మిగతా 2 లో..

## కమ్యూనిస్టులు లేకుంటే రాజకీయాలు లేవు

- సమస్యలపై పోరాటంలో అగ్రభాగం
- అధికారంలో ఉన్నవారిని దించడంలోనూ ముందే..
- దిగజారుతున్న జర్నలిజం విలువలు...
- సోషల్ మీడియా పేరుతో అరాచకాలు
- నవ తెలంగాణ దశమ వార్షికోత్సవంలో రేవంత్ రెడ్డి



హైదరాబాద్,ఆగస్ట్1(సాక్ష్యం): ప్రజాసమస్యలపైపోరాటంలో కమ్యూనిస్టులు ఎప్పుడూ ముందుంటారని, వారిది రాజీలేనిపోరాటమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. అధికారంలోకి తేవడానికి కమ్యూనిస్టులు ఉపయోగపడతారో లేదో విశ్లేషించలేను కానీ, అధికారంలో ఉన్నవారిని దించడానికి మాత్రం పనికొస్తారని ముఖ్యమంత్రి అన్నారు. హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన నవ తెలంగాణ

మిగతా 2 లో..

## సెప్టెంబర్ 9న ఉపరాష్ట్రపతి ఎన్నిక పోలింగ్

### షెడ్యూల్ విడుదల చేసిన ఎన్నికల సంఘం

న్యూఢిల్లీ,ఆగస్ట్1(సాక్ష్యం): ఉపరాష్ట్రపతి ఎన్నికకు భారత ఎన్నికల సంఘం(ఈసీ) షెడ్యూల్ విడుదల చేసింది. సెప్టెంబర్ 9న ఉపరాష్ట్రపతి ఎన్నిక పోలింగ్, కౌంటింగ్ నిర్వహించనున్నట్లు పేర్కొంది. ఈ మేరకు వచ్చే నెల 9న ఉదయం 10 నుంచి సాయంత్రం 5 వరకు పోలింగ్ నిర్వహించనున్నట్లు వెల్లడించింది. ఇందుకోసం ఆగస్టు 7న ఉపరాష్ట్రపతి ఎన్నికకు నోటిఫికేషన్‌ను విడుదల చేయనుంది.

మిగతా 3 లో..

## 41 శాతం వరకు సుంకాలు విధింపు

- ఆగస్టు 7నుంచి కొత్త సుంకాలు అమల్లోకి..
- ఉత్తర్వులపై సంతకాలు చేసిన డొనాల్డ్ ట్రంప్



న్యూఢిల్లీ,ఆగస్ట్1(సాక్ష్యం): భాగస్వామ్య దేశాలపై కొత్త సుంకాలు విధించే కార్యనిర్వాహక ఉత్తర్వుపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంతకం చేశారు. కాగా ఆగస్టు 7 నుంచి కొత్త సుంకాలు అమల్లోకి రానున్నాయి. 10 శాతం నుంచి 41 శాతం వరకు పరస్పర సుంకాలను ఉత్తర్వులపై సంతకాలు చేశారు. దాదాపు 70 దేశాలపై ఉన్న సుంకాలను పెంచగా, ఇందులో సిరియాపై అత్యధికంగా 41శాతం టారిఫ్‌ను విధించారు. ఇంకా

మిగతా 3 లో..

## గొర్రెల పథకంలో భారీ అవకతవకలు!?

### వెయ్యికోట్లకు పైగా అక్రమాలు!

### దర్యాప్తులో గుర్తించిన ఈడీ అధికారులు

హైదరాబాద్,ఆగస్ట్1(సాక్ష్యం): తెలంగాణలో సంచలనం సృష్టించిన గొర్రెల పంపిణీ పథకంలో రూ.వెయ్యి కోట్లకుపైనే అక్రమాలు జరిగినట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ప్రాథమిక దర్యాప్తులో గుర్తించింది. గొర్రెల పెంపకం, అభివృద్ధి పథకం అమలులో భారీ అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ

మిగతా 2 లో..

## ప్రజాస్వామ్యంపై దాడి జరుగుతోంది

- అణుబాంబు లాంటి సాక్ష్యాలున్నాయి
- ఎన్నికల సంఘం ఓట్లను దొంగతనం చేస్తోంది
- ఈసీపై విపక్షనేత రాహుల్ గాంధీ విమర్శలు
- రాహుల్ వ్యాఖ్యలు బాధ్యతా రాహిత్యం
- తీవ్రంగా ఖండించిన కేంద్ర ఎన్నికల సంఘం



న్యూఢిల్లీ,ఆగస్ట్1(సాక్ష్యం): 2024 మహారాష్ట్ర శాసనసభ ఎన్నికలలో ఓటర్ల జాబితాలో అకస్మాత్తుగా 1 కోటి కొత్త ఓటర్లు చేర్చారని రాహుల్ గాంధీ ఆరోపించారు. ఈ అసాధారణ పెరుగుదల %జుజ×% చర్యలపై అనుమానాలను రేకెత్తించిందన్నారు. 2023 మధ్యప్రదేశ్ శాసనసభ ఎన్నికలు మరియు 2024 లోక్‌సభ ఎన్నికల ఫలితాల తర్వాత

మిగతా 3 లో..



## యాదాద్రి థర్మల్ కేంద్రం జాతికి అంకితం

### మొదటి యూనిట్ గ్రిడ్‌కు అనుసంధానం

### 800 మెగవాట్ల సామర్థ్యం కలిగిన యూనిట్ ప్రారంభం

నల్లగొండ,ఆగస్ట్1(సాక్ష్యం): నల్గొండ జిల్లా దామరచర్లలోని యాదాద్రి థర్మల్ విద్యుత్కేంద్రంలోని 800 మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తి సామర్థం కలిగిన మొదటి యూనిట్ అందుబాటులోకి వచ్చింది. దీనిని జాతికి అ÷-కితం చేశారు. మంత్రులు భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ శుక్రవారం నాడిక్కడ జరిగినకార్యక్రమంలో జాతికి అంకితం చేశారు. కార్యక్రమంలో మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి కూడా పాల్గొన్నారు. అంతకుముందు యాదాద్రి థర్మల్ విద్యుత్కేంద్రంలో ఇంటిగ్రేటెడ్ టౌన్‌షిప్‌కు మంత్రులు శంకుస్థాపన చేశారు. 55 ఎకరాల్లో రూ.970 కోట్లతో టౌన్‌షిప్‌ను నిర్మించనున్నారు. వనమహోత్సవంలో భాగంగా మంత్రులు ఇక్కడ మొక్కలు నాటారు. అనంతరం భూనిర్వాసితులతో మాట్లాడారు. ఆగస్టు 15 లోపు వారికి ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం

మిగతా 3 లో..

## ఫ్యూచర్ సిటీకి కొత్త వెబ్‌సైట్

- సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు
- ఆగస్టు 15లోగా వెబ్‌సైట్ పూర్తి

హైదరాబాద్,ఆగస్ట్1(సాక్ష్యం): తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఫ్యూచర్ సిటీకి కొత్త వెబ్‌సైట్‌ను అధికారులు రూపొందిస్తున్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఆగస్టు 15లోగా ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ పేరుతో వెబ్‌సైట్ ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ బాధ్యతను ఐటీ శాఖలోని ఓ విభాగానికి అప్పగించారు. జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ వెబ్‌సైట్ల తరహాలో ఇది ఉండనుంది. సిటీలో దేని గురించైనా దరఖాస్తు చేసుకోవాలి అంటే



మిగతా 2 లో..

## ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో అవకతవకలు!

- తనిఖీల్లో 1,950 మంది అనర్హులు గుర్తింపు!
- హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ గౌతమ్ సీరియస్
- సంబంధిత అధికారుల నిర్ణయంపై చర్యలు
- అనర్హుల ఇళ్లను రద్దుచేస్తూ కీలక నిర్ణయం



హైదరాబాద్,ఆగస్ట్1(సాక్ష్యం): తెలంగాణ ప్రభుత్వం పేదవారి సొంతింటి కలను సాకారం చేయడానికి ప్రారంభించిన ఇందిరమ్మ ఇళ్ల పథకం అందరికీ తెలిసిందే..! తొలి విడతలో ప్రతి నియోజకవర్గం నుంచి 3,500 మందికి ఇందిరమ్మ ఇళ్లను కేటాయించారు. ప్రస్తుతం ఈ ఇళ్లన్నీ నిర్మాణ దశలో ఉన్నాయి. వచ్చే ఆగస్టు 15 నాటికి పెద్ద ఎత్తున ఇళ్ల నిర్మాణం పూర్తిచేసి,

మిగతా 3 లో..

## సాగునీటి జలాలపై అవగాహన తెచ్చుకోండి

- బనకచర్లపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఎలా?
- ఇదేమీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాదని గుర్తుంచుకో
- నదీజలాల కేటాయింపులు తెలిసి మాట్లాడాలి
- కాళేశ్వరంను అడ్డుకోవడానికి చంద్రబాబు లేఖలు రాసారు
- లోకేశ్ వ్యాఖ్యలపై మండిపడ్డ బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు



హైదరాబాద్,ఆగస్ట్1(సాక్ష్యం): సాగునీటి జలాల్లో నారా లోకేశ్‌కు అవగాహనం లోపం ఉందని, ఆయన యంగ్‌స్టర్.. భవిష్యత్‌ను చెడగొట్టుకుంటున్నారని, అవగాహన లేకుండా మాట్లాడి ప్రజల ముందు అభాసుపాలు కావద్దని, ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌పై బిఆర్ఎస్ నేత, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. ఇది ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాదు.. పొక్కలు కొట్టేందుకు అని నారా లోకేశ్‌కు హరీశ్‌రావు వార్నింగ్ ఇచ్చారు. బనకచర్ల ప్రాజెక్టుపై తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. గురువారం నారా లోకేశ్ మాట్లాడుతూ.. మిగులు జలాలు సముద్రంలో కలుస్తున్నాయి.. కనబడుతలేదా అంటున్నాడు. అధికారం ఉంది కదా.. మందబలం ఉంది.. సీఎం రేవంత్, కేంద్రం మా చేతుల్లో ఉన్నారని ఏది మాట్లాడితే అది మాట్లాడితే చెల్లుతదనుకుంటే పొరపాటని అన్నారు. మిగులు జలాలు సముంద్రంలో

మిగతా 2 లో..

## కేసీఆర్, హరీష్‌రావు తాకట్టు రాజకీయాలు

- ఆంధ్రాకు మేలుచేసేలా గతంలో నిర్ణయాలు
- తప్పిదాలు సరిదిద్దేలా కాంగ్రెస్ అడుగులు
- టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్
- పాదయాత్రలో బీఆర్ఎస్‌పై ఘాటు విమర్శలు

వికారాబాద్,ఆగస్ట్1(సాక్ష్యం): బీఆర్ఎస్ అధినాయకత్వంపై టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ సంచలన ఆరోపణలు చేశారు. బనకచర్ల విషయంలో గత పాలకులదే



మిగతా 3 లో..

# సంపాదకీయం

## విపత్తు సాయం కోసం ప్రత్యేక దళం !

విపత్తుల సమయంలో సకాలంలో స్పందించేలా వ్యవస్థను పటిష్టం చేసుకోవాల్సిన అవసరం ఉంది.విపత్తు నిర్వహణకు కూడా ఆర్మీలాంటి దళాన్ని ఏర్పాటు చేసి శిక్షణ ఇస్తే మంచిది. భూకంపాలు, అగ్నిప్రమాలు, వరదలు లాంటి ప్రమాదాల సమయాల్లో తక్షణం స్పందించేలా శిక్షణ ఇవ్వాల్సి ఉంటుంది. దేశంలో ఎక్కడ ఏ మూల ప్రమాదం జరిగినా సహాయక చర్యలకు దిగేలా తీర్చిదిద్దాలి. ఇలాంటి దళాలను ఏర్పాటు చేయడంతో పాటు,ఆర్థిక సంపత్తిని కూడా కట్టిబెడితే మంచిది. దీనిద్వారా విపత్తు నిర్వహణతో పాటు, నిరుద్యోగ సమస్యకూడా కొంతమేర తీరవచ్చు. విపత్తు నిర్వహణ అన్నది ఉమ్మడి వ్యవహారంగా ఉంటనే ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు తక్షణం ఆదుకునేలా చర్యలు తీసుకునే అవకాశం ఉంటుంది. దీనికి ప్రత్యేక యంత్రాంగం ఏర్పాటు చేసుకోవాలి. ప్రత్యేకంగా నిధులను సమకూర్చాలి. లేదా కేంద్ర,రాష్ట్రాలు ఉమ్మడిగా నిధులు సమకూర్చాలి. అలాగే దీనిని సైన్యంలో ఒక భాగంగా చేస్తే మంచి ఫలితాలు వస్తాయి. భారత్ లాంటి దేశానికి ఇది తక్షణావసరమని పాలకులు గుర్తించాలి. ఇప్పటివరకు జరిగిన అనేక విపత్తులను దృష్టిలో పెట్టుకుని తగిన తర్ఫీదు ఇచ్చి స్వయం శక్తిగా దీనిని రూపొదించాలి. దేశంలో ఎక్కడ ఏ మూలన ఎలాంటి ఉపద్రవం వచ్చిపడినా తక్షణం రంగంలోకి దిగేలా అన్ని రాష్ట్రాల్లో సన్నద్ధంగా ఉండేలా చూడాలి. ఈ దిశగా ఆలోచ నలు చేసి ఆచరణకు సిద్దపడాలి. ఎన్డీఆర్ఎఫ్ దళాలు ఉన్నా దానిని మరితంగా పటిష్టం చేయాలి. దీనికి ఆర్మీ తరహా వ్యవస్థ అవసరం ఉంది. దేశంలో ఏ మూల ఎలాంటి ఉపద్రవం ముంచుకుని వచ్చినా సకాలంలో చేరుకుని సేవలు అందించే విధంగా తయారు కావాల్సి ఉంది. రైలు ప్రమాదాలు కావచ్చు.. వరదలు, భూకంపాలు వంటి ప్రకృతి వైపరీత్యాల సమయంలో సకాలంలో సత్వర సేవలు అందించే వీలు కలుగుతుంది. ఇటీవలి వరదలు, రైలు ప్రమాదాలు చూశాక శిక్షిత సిబ్బందంది అవసరముందని తెలుస్తోంది. దానికి సాంకేతికంగా సహాయ సహకారం అందించాలి. ప్రస్తుతానికి విపత్తులను ఎదుర్కోవడంలో ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు అనుసరించిన మార్గాలే ఇప్పుడు శరణ్యంగా మారాయి. ఈ దుస్తితి పోవాలంటే ఓ అత్యున్నత వ్యవస్థ అవసరం అన్నది గుర్తించాలి. కేంద్రరాష్ట్రాలు ఇందుకు ముందుకు రావాలి. ఉమ్మడిగా వ్యవస్థను తయారు చేసుకోవాలి. దీనిని ఆర్మీలో భాగంగా చేస్తే మరీ మంచిది. సాధారణ ఆర్మీ ఇలాంటి సమయాల్లో అంతగా పనిచేయకపోవచ్చు. కానీ అప్పుడు ఎక్కడ ఏ ఉపద్రవం వచ్చినా రంగంలోకి దిగేలా అవకాశం ఉంటుంది. ఏటా దేశవ్యాప్తంగా భారీ వర్షాల కారణంగా వరదలు ముంచెత్తుతున్నాయి. భారీ వర్షాల మూలంగా పెద్దయెత్తున నీరు వచ్చి చేరుతుండడంతో ప్రధానమైన డ్యాముల గేట్లను తెరవాల్సి రావడంతో దిగువన ఉన్న లోతట్టు ప్రాంతాలు జలదిగ్బంధనంలో చిక్కుకుని విలవిల్లా డుతున్నాయి. విపత్తుల సమయంలో స్వతంత్ర వ్యవస్థ రంగంలోకి దిగి ప్రజలను కాపాడడంతో పాటు, సహయాక చర్యల్లో నిమగ్నమయ్యేలా ఉంటే విమర్శలకు ఆస్కారం ఉండదు. హిమాచల్ ప్రదేశ్, మహారాష్ట్ర, కర్నాటక, కేరళ తమిళనాడు, తెలంగాణ, ఎపిల్లో ఏటా కుండపోతగా కురుస్తున్న వర్షాలతో ప్రజాజీవనం అతలాకుతలం అవుతున్నాయి. పొంగిపొర్లుతున్న వాగులు, వంకలు, విరిగిపడుతున్న కొండ చరియలు, తెగిపోయిన రోడ్లు సాధారణ పౌర జీవనాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. లోతట్టు ప్రాంత ప్రజలను సకాలంలో సహాయక శిబిరాలకు తరలించడం, ప్రాణనష్టాన్ని తగ్గించగలగడం అన్నది ఇలాంటి సమయాల్లో ముఖ్యం. పునరావాస శిబిరాల్లో బాధితులకు మంచినీరు, ఆహారం, మందులు వంటి కనీస సదుపాయాలు కల్పించడం, అంటువ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం కూడా ముఖ్యమే. ప్రత్యేక యంత్రాంగం ఉండివుంటే వెంటనే రంగంలోకి దిగి యుద్ధ ప్రాతిపదికపై సహయక చర్యలు చేపట్టే వీలుంటుంది. ప్రస్తుత వ్యవస్థలో ముంపు ప్రాంతాల ప్రజలను సురక్షితంగా బయటకు తీసుకురావడంలో కేంద్ర, రాష్ట్ర విపత్తు, సహాయక బృందాలు ప్రశంసనీయమైన కృషిచేస్తున్నాయి. అయితే ఇందులో ప్రధాన భూమిక రాష్ట్రాలదిగానే ఉంటోంది. అలాగాకుండా వ్యవస్థ ఉంటే సాయం కోసం కేంద్రంవైపు చూడాల్సిన ఆగత్యం రాదు. ఇప్పటికే స్వచ్ఛంద సంస్థలు, సహకార సంఘాలు, చలన చిత్ర పరిశ్రమ, ఇతర రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రజలు ఉదారంగా ముందుకు వచ్చి విరాళాలందిస్తున్నారు. అయితే ఏటా ఎక్కడో ఓ చోట ఇలాంటి విపత్తులు సర్వ సాధారణంగా మారిన దశలో ప్రత్యేక,శాశ్వత ఏర్పాటు అవసరాన్ని గుర్తించాలి. అసాధారణ వరదలు కావడంతో పెద్దయెత్తున ఆస్తినష్టం కలిగించాయి. ఇటీవలి వరదల్లో వేల ఎకరాల్లో పంటలు తుడిచి పెట్టుకునిపోయాయి. రాష్ట్ర విపత్తుల నిర్వహణ, సహాయక అథారిటీని పటిష్టపరచినప్పటికీ ఇప్పుడు సంభవించిన విపత్తు అసాధారణమైనది. దీనిని ఎదుర్కోవడం అంత తేలికేమీ కాదు. అయినా, పరిస్థితి తీవ్రతకు మించిన వేగంతో ప్రభుత్వం కదిలింది. నదికి ఇరువైపులా వున్న ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేసింది. ఇకపోతే విపత్త బృందం ఉంటే నష్టం అంచనా కూడా వెంటనే గుర్తించవచ్చు. లేకుంటే కేంద్రబృందం ఎప్పుడో నెల తరవాత రావడం...పోటోలు చూడడం.. అంచనా వేయడం జరుగుతోంది. అలా గాకుండా వెంటనే నష్టం అంచనాలు కూడా జరిగిపోవాలి. సహాయక చర్యలతో పాటు పునరావాస చర్యల్లో కూడా ఈ బృందాలు పాల్గొనేలా చేయాలి. ఇలా చేస్తే మంచి ఫలితాలతో పాటు సకాలంలో సాయం అందగలదు.

# సీఎం చెంతకు..

మొదటిపేజీ తరువాయి..

స్థాయిలో వచ్చిన ఒత్తిడులకు లొంగి నిబంధనలకు విరుద్ధంగా నిర్ణయాలు తీసుకొన్నారని, ఆర్థిక అవకతవకలు జరిగాయని... ఇలా పలు అంశాలను కాళేశ్వరం న్యాయ విచారణ కమిషన్ పేర్కొన్నట్లు- సమాచారం. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలకు సంబంధించి డీపీఆర్ తయారీ మొదలుకొని మేడిగడ్డ బ్యారేజీ కుంగడం... అన్నారం, సుందిళ్ల బ్యారేజీలలో సీపేజీల వరకు ఎప్పుడు ఏం జరిగింది... రికార్డుల ఆధారంగా ఎక్కడ ఎవరు బాధ్యులన్నది వివరంగా నివేదికలో తెలియజేసినట్లు- విశ్వసనీయవర్గాల ద్వారా తెలిసింది. ఈ క్రమంలో నివేదికను అధ్యయనం చేసి పూర్తి సారాంశాన్ని తెలిపేందుకు ప్రభుత్వం ఓ కమిటీని నియమించింది. ఈ కమిటీలో నీటిపారుదల శాఖ సెక్రెటరీ, న్యాయ శాఖ సెక్రెటరీ, జీఏడీ సెక్రటరీ సభ్యులుగా ఉంటారు. కమిటీ నివేదికను అధ్యయనం చేసి పూర్తి సారాంశాన్ని ఈ నెల 4న రాష్ట్ర కేబినెట్‌కు సమర్పించనుంది. మరోవైపు మంత్రులు, సీఎస్‌తో సీఎం రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. కాళేశ్వరం కమిషన్ నివేదికపై చర్చించారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలకు సంబంధించి.. డీపీఆర్ మొదలు.. మేడిగడ్డ కుంగడం వరకు ఎప్పుడు ఏం జరిగింది..? ఎవరు బాధ్యులు అనే విషయాలను కమిషన్ నివేదికలో పొందుపరిచినట్లు సమాచారం. ఈ క్రమంలో నివేదికపై ఏ విధంగా ముందుకెళ్లాలన్నదానిపై సీఎం రేవంత్ చర్చించారు.దాదాపు 16 నెలల పాటు కమిషన్ విచారణ జరిపింది. మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు హరీష్ రావు, ఈటల రాజేందర్ సహా మొత్తం 119 మందిని కమిషన్ విచారించింది. బీఆర్ఎస్ హయాంలో జరిగిన కేబినెట్ మీటింగ్ మినిట్స్‌ను ప్రభుత్వం నుంచి తెప్పించుకుని మరీ పరిశీలించింది. ప్రధానంగా మూడు అంశాలను కమిషన్ నివేదికలో ప్రస్తావించింది. డిజైన్‌లో మార్పులు, నిర్మాణ లోపాలు, ఆర్థికపరమైన అంశాలపై నివేదిక సమర్పించింది. హైలెవల్ కమిటీ అనుమతి లేకుండా బడ్జెట్ రిలీజ్ చేసిట్లు నివేదికలో ప్రస్తావించారు. ఐఏఎస్‌లు, ఇంజినీర్ల మధ్య సమన్వయం లోపం.. క్షేత్రస్థాయి సిబ్బందితో నేరుగా నాటి ప్రభుత్వ పెద్దల సంప్రదింపులు జరపడంతో రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులకు సమాచారం లేదని కమిషన్ స్పష్టం చేసింది. అధికారుల తప్పిదాలపై లీగల్ అంశాలతో ప్రభుత్వానికి కమిషన్ సిఫార్సు చేసింది.

## కమ్యూనిస్టులు లేకుంటే రాజకీయాలు లేవు

మొదటిపేజీ తరువాయి..

దశమ వార్షికోత్సవ కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. తప్పు చేసేవాళ్లను గద్దె దించడంలో కమ్యూనిస్టులు ఎప్పుడూ ముందుంటారని అన్నారు. అబద్ధాల ప్రాతిపదికన రాజకీయాలు చేయకూడదని.. రాజకీయాల్లోకి వచ్చినప్పుడే నిర్ణయించుకున్నానని ఈ సందర్భంగా సిఎం అన్నారు. కమ్యూనిస్టులు ఉప్పు లాంటి వారు. ఎన్ని మసాలాలు ఉన్నా.. ఉప్పు లేకపోతే వంటకు రుచి రాదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి కమ్యూనిస్టులు చేసిన ఉద్యమాలు ఉపయోగపడ్డాయి. 2004లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందంటే.. ఆనాడు విద్యుత్ ఉద్యమాలను లోతుగా ప్రజల్లోకి తీసుకెళ్లింది కమ్యూనిస్టు సోదరులని నమ్ముతున్నానని అన్నారు.. 2023లో మేము అధికారంలోకి రావడానికి ప్రత్యక్షంగానో.. పరోక్షంగానో వీరభద్రం చేసిన పాదయాత్రలు, పోరాటాలు కారణం కావొచ్చన్నారు. ప్రజా పాలనను కొనసాగించడానికి కూడా మీ సహకారం కావాలని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఇదిలావుంటే సీసీనియర్ పాత్రికేయులు రాసిన విశ్లేషణలు మాకెంతో ఉపయోగపడతాయని తెలిపారు. వార్తా కథనాలను నిశితంగా గమనిస్తూ ఉంటానని అన్నారు. పరిపాలనపై పట్టు సాధించాలంటే విశ్లేషణలు చదవాలని, అన్ని అంశాలు ఒకే చోట క్రోడీకరించి విశ్లేషణలు రాయడం ఎంతో ఉపయోగకరమని తెలియజేశారు. అయితే జర్నలిజం విలువలు దిగజారుతున్నాయని, ఇప్పుడు ప్రతి ఒక్కరు జర్నలిస్టుగా కనిపిస్తున్నారని అన్నారు. ఇందులో చెప్పుకుంటున్నారు. పెన్ను పేపర్ ఇస్తే ఏబీసీడీలు కూడా రాయలేని వారు కూడా నేను జర్నలిస్ట్‌ని అంటారన్నారు. ఏం జర్నలిస్ట్ అని అడిగితే సోషల్ మీడియా జర్నలిస్ట్ అంటున్నారు. పేరు పక్కనే జర్నలిస్ట్ ఏందంటే అదే మాట్లాడేటోడే జర్నలిజం అనే ముసుగు తొడుక్కొని అందరి పట్ల అసహ్యకరమైన భాషను ఉపయోగించే పరిస్థితులు వచ్చాయని ఆవేదన చెందారు. ఇలా జర్నలిజం ముసుగులో కొందరు ప్రెస్‌మీట్‌లు



ఎవరు ఏమిటో మీరే చెప్పాలన్నారు. జర్నలిజం డెఫినేషన్ మారిందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. జర్నలిజం వృత్తిలో ఉన్నవాళ్లు తమ బాధ్యతను మరవకూడదన్నారు. సోషల్ మీడియా పేరుతో జర్నలిజంలోకి వస్తున్నా వారి విషయంలో జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. సోషల్ మీడియా జర్నలిస్టులను వేరే చేయాలని.. వాళ్లను వేరుగా కూర్చోబెట్టాలని పాత్రికేయులకు సీఎం విజ్ఞప్తి చేశారు. వాళ్లు, మీరు ఒక్కటి కాదన్న భావనను ప్రజలకు కల్పించాల్సిన అవసరం ఉందని సీఎం స్పష్టం చేశారు. ఈ రోజు మీడియా, సోషల్ మీడియా, డిజిటల్ మీడియా ఎవరు పడితే వాడు జర్నలిస్ట్ అని గొప్పలు అని పెట్టుకుంటారు అదేదో వాళ్ల ఇంటిపేరు అయినట్టు- అంటూ వ్యాఖ్యానించారు. వాళ్ల తాతలు, ముత్తాతల నుంచి జర్నలిజంలోనే పుట్టి పెరిగినట్టు. జర్నలిస్ట్ ఎల్లయ్య, జర్నలిస్ట్ పుల్లయ్యా అని పెట్టు-కుంటు-న్నారు. వాడు ఎప్పుడైన జర్నలిజం స్కూల్‌లో చదివిండా? లేకపోతే ఓనమాలు మొత్తం అయినా వస్తాయా అంటే రెండూ రావు. ఒకప్పుడు ఈ రాజకీయ పార్టీలు సిద్ధాంతాన్ని పూర్తిగా నమ్మిన కార్డు హోల్డర్స్ అయిన జర్నలిస్టులు ఉండేవాళ్లు. లేదా జర్నలిజం చదివిన వాళ్లకు ఈ బాధ్యతలు ఇచ్చే వాళ్లు. వాళ్ల పనితనాన్ని బట్టి వాళ్లకు బాధ్యత పెంచేవాళ్లు. కానీ ఈ రోజు అదేమీ లేదు. రోడ్లమీద ఆవారా గా తిరిగేటోడు .. ఎక్కువ తిట్లొచ్చినోడు, పెట్టినప్పుడు ముందు వరుసలో ధిక్కారంగా కూర్చుంటారు. మనమేదో లోకువ అయినట్టు-, వాళ్లేదే పెత్తనాన్ని చెలాయించడానికి వచ్చినట్లు- మన కళ్లలోకి చూస్తుంటారు. ఇంకా నన్ను చూసి నమస్కారం పెడతలేవు. నన్ను చేసి ఇంకా తల వంచుకుంటలేవు అని చూస్తుంటాడు. స్టేజీ దిగిపోయి పల్ల పల్ల చెంపలు పగులగొట్టాలని నాకు అనిపిస్తది. కానీ, పరిస్థితులు, హోదా అడ్డం వస్తుందని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఇకపోతే ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు నరేందర్‌రెడ్డి, సీపీఎం సీనియర్ నేతలు రాఘవులు, తమ్మినేని వీరభద్రం తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సాగునీటి జలాలపై అవగాహన తెచ్చుకోండి




మొదటిపేజీ తరువాయి..

కలుస్తున్నాయి అంటున్నారు కదా.. ఒక వేళ నీళ్లు ఉన్నదే నిజమైతే కేంద్ర ప్రభుత్వ సంస్థలు సెంట్రల్ వాటర్ కమిషన్ మీ డీపీఆర్‌ను ఎందుకు తిప్పి పంపింది. గోదావరి రివర్ మేనేజమెంట్ బోర్డు ఎందుకు తిప్పి పంపింది. కేంద్ర ప్రభుత్వ పర్యావరణ మంత్రిత్వ శాఖ కూడా తిరస్కరించింది. నీళ్లు ఉన్నది నిజమైతే నాలుగు కేంద్ర సంస్థలు బనచర్లకు ఎందుకు తిరస్కరించాయో లోకేశ్ సమాధానం చెప్పాలి. గోదావరిలో తెలంగాణ వాటా ఎంత..? ఏపీ వాటా ఎంతో సమాధానం చెప్పాలని నారా లోకేశ్‌ను హరీశ్‌రావు డిమాండ్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు పొక్క కొట్టి తీసుకుపోతున్నామా..? పొక్క కొట్టేందుకు ఇది ఏమైనా శ్రీశైలం ప్రాజెక్టా..? పోతిరెడ్డిపాడు ప్రాజెక్టా..? ఇది ఏమైనా ఉమ్మడి ఆంధ్రప్రదేశా..? కాళేశ్వరం ఒక లిఫ్ట్ ఇరిగేష్ ప్రాజెక్టు.. దీనికి పొక్క కొట్టుడు, చిల్లు కొట్టు-డు ఉండదు. ఆనాడు ఉమ్మడి ఏపీలో ఈనాటి కాంగ్రెస్ నేతలు పదవుల కోసం పెదవులు మూసుకోవడం వల్ల మీరు ఆడిందే ఆట పాడిందే పాట.. పోతిరెడ్డి పాడుకు పొక్క కొట్టి నీళ్లు తీసుకుపోయారు.. ఈనాటి కాంగ్రెస్ నాయకుల మౌనం వల్ల తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగింది. కానీ ఇక్కడున్నది బీఆర్ఎస్ పార్టీ. తెలంగాణ రాష్ట్రంగా ఉంది. ఇష్టమొచ్చినట్టు- పొక్క కొడుతాం అంటే చూసుకుంటూ ఊరుకోం అని నారా లోకేశ్‌ను హరీశ్‌రావు హెచ్చరించారు.

నారా లోకేశ్ అన్ని అబద్ధాలు మాట్లాడుతున్నాడు.కాళేశ్వరం ప్రాజెక్టుకు అనుమతి లేదని మాట్లాడుతున్నాడు. ఒకటి కాదు రెండు కాదు 11 అనుమతులు ఉన్నాయి. అన్ని రకాల అనుమతులు సాధించి కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించింది బీఆర్ఎస్ ప్రభుత్వం. మీకు అనుమానం ఉంటే ఈ అనుమతుల లేఖలు పంపిస్తాను వెరిఫై చేసుకోండి అని హరీశ్‌రావు సూచించారు. కాళేశ్వరం ప్రాజెక్టును ఎప్పుడైనా అడ్డుకున్నామా..? టీడీపీ అడ్డుకొలేదు. తెలుగు ప్రజలంతా ఒక్కటే అని సన్నాయి నొక్కులు నొక్కతున్నాడు. మీకు తెల్వకపోతే మీ నాన్నను అడగండి.. కాళేశ్వరం ప్రాజెక్టును అడ్డుకున్నామా..? లేకపోతే ఎన్నిసార్లు అడ్డుకున్నాం అని మీ నాన్నను అడగండి. అన్ని అనుమతులు వచ్చిన తర్వాత 2018లో రద్దు చేయండి, పనులు నిలిపివేయండి అని కేంద్రానికి సీఎం చంద్రబాబు లేఖ రాశారు. కాళేశ్వరం ప్రాజెక్టును వ్యతిరేకిస్తూ బాబు ఏడు లేఖలు రాశారు. నిన్ననేమో మేం కాళేశ్వరం వ్యతిరేకించామా..? అని లోకేశ్ సన్నాయి నొక్కులు నొక్కుతున్నాడని హరీశ్‌రావు తీవ్రస్థాయిలో మండిపడ్డారు.మాజీ మంత్రి హరీష్ రావు సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్ర విమర్శలు గుప్పించారు. హరీష్ రావు మాట్లాడుతూ.. 'బనకచర్ల కట్టి తీరుతాం అని లోకేష్ మాట్లాడుతున్నారు.. కేంద్రం బలం, రేవంత్ రెడ్డి బలం చూసుకొని లోకేష్ మాట్లాడుతున్నారు.. లోకేష్ అలా మాట్లాడినా రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు స్పందించ లేదు.. సీఎం, మంత్రులు ఎవరూ కూడా ఖండించలేదు..

ఎందుకు రాష్ట్ర ప్రభుత్వం నోరు మూసుకొని ఉంది.. మేము కడితే ఎవరు ఆపుతారో చూస్తాం అని లోకేష్ అంటుంటే ..బనకచర్ల కట్టట్లేదు అని రేవంత్ రెడ్డి అంటున్నాడు.. బనకచర్ల పై లోకేష్ బరితెగింపు మాటలు మాట్లాడుతున్నారు...సాగునీటి ప్రాజెక్టుల పై లోకేష్ అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని మండి పడ్డారు. కృష్ణా నీళ్లను తరలించి నట్టుగా గోదావరి నీళ్లను తరలించుకు పోవాలని చూస్తున్నారు.. బనకచర్ల ప్రాజెక్టు ఎలా అడ్డుకోవాలో మాకు తెలుసు.. మా హక్కులకోసం మేము మాట్లాడుతున్నాం.. మాకు హక్కులకు ఇబ్బంది కలగకుండా చేసుకుంటే మేము మాట్లాడము.. ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొడు తున్నాం అని మాట్లాడుతున్నారు.. తెలంగాణ ప్రజలకు కడుపు లేదా.. మా నీళ్లు మాకు రావొద్దా.. బతుకు దెరువు కోసం అడిగితే ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టడమా.. బాబ్లీ గురించి కొట్లాడిన మీ నాన్న కూడా ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టినట్టేనా.. అవసరం అయితే బీఆర్ఎస్ పార్టీ సుప్రీం కోర్టు కు వెళుతుంది.. బనకచర్ల ప్రాజెక్టు ఆపే వరకు పోరాడతాము.. మీరు కట్టి తీరుతాం అంటే మేము అడ్డుకొని తీరుతాం.. తెలంగాణ ను అడ్డుకుంటే ఎలా తెచ్చుకున్నామో తెలుసు కదా.. కేంద్రం నీ చేతిలో ఉంది కాబట్టి సీడబ్ల్యూసీ ని ఒప్పిస్తాం అంటున్నావు.. లీగల్ గా కొట్లాడి బనకచర్ల ఆపుతామని హరీష్ రావు స్పష్టం చేశారు.

అసలు నారా లోకేశ్ వ్యాఖ్యలపై సీఎం రేవంత్ ఎందుకు నోరు మెదపడం లేదని హరీశ్‌రావు సూటిగా ప్రశ్నించారు.లోకేశ్ బనకచర్ల ప్రాజెక్టు కట్టి తీరుతాం అనుమతులు తెచ్చి తీరుతాం అని మాట్లాడితే కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదు. సీఎం రేవంత్ రెడ్డి, ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎవరూ మాట్లాడరు ఖండించరు. దీన్ని బట్టి కాంగ్రెస్, టీడీపీ, బీజేపీ లోపాయికారి ఒప్పందం చేసుకున్నారని అర్థమవుతుంది. చంద్రబాబు బుల్డోజింగ్ విధానాలకు కాంగ్రెస్ బీజేపీ వంత పాడుతున్నాయి. మీరు సహకరించడం వల్లే లోకేశ్ ధైర్యంగా మాట్లాడుతున్నారు అని హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. సీఎం రేవంత్ తన పదవిని కాపాడుకోవడం కోసం.. బీజేపీ తమ పీఠాన్ని ఢిల్లీలో కాపాడుకునేందుకు టీడీపీకి సహకరిస్తున్నారని హరీశ్‌రావు పేర్కొన్నారు.

## గొర్రెల పథకంలో భారీ అవకతవకలు!?


మొదటిపేజీ తరువాయి..

అవినీతి నిరోధక శాఖ నమోదు చేసిన రెండు ఎఫ్ఐఆర్‌ల ఆధారంగా ఈడీ అధికారులు రంగంలోకి దిగారు. ఈ మేరకు అవినీతిపై దృష్టి సారించారు. డబ్బు భారీగా చేతులు మారిన కారణంగా ఇడిరంగంలోకి దిగింది. గత ప్రభుత్వంలోని పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ ఓఎస్డీగా ఉన్న జి. కల్యాణ్ కుమార్, ఇతర లబ్ధిదారులు, మధ్యవర్తుల నివాసాల్లో సోదాలు నిర్వహించారు. ఈ సోదాల్లో అనేక ఆధారాలు సేకరించినట్లు- ఈడీ అధికారులు ప్రకటించారు.

# ఫ్యూచర్ సిటీకి కొత్త వెబ్‌సైట్

మొదటిపేజీ తరువాయి..

ఈ సైట్ ఉపయోగపడుతుంది. ఫ్యూచర్ సిటీకీ సంబంధించిన పూర్తి సమాచారం ప్రజలు, ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు, పరిశ్రమల ప్రతినిధుల వివరాలు అందులో ఉంటాయి. భావి నగరంలో ప్రాజెక్టుల సమగ్ర వివరాలను పొందుపరచనున్నారు. దీంతోపాటు ఫ్యూచర్ సిటీ పరిధిలో ఐటీ భవనాలు ఇళ్లు, బహుళ అంతస్తుల భవనాలు,



పరిశ్రమలు, ప్రైవేటు విద్యా సంస్థలు ఏర్పాటు చేసుకునేందుకు అవసరమైన అనుమతులకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసే అవకాశముందని అధికారులు చెబుతున్నారు.భావినగర అభివృద్ధి సంస్థ కమిషనర్‌గా ప్రభుత్వం ఐఏఎస్ అధికారిని నియమించింది. కార్యకలాపాల నిర్వహణకు 36మంది అధికారులను నియమించారు. వీరు విధుల్లో చేరిన తర్వాత క్షేత్రస్థాయిలో భూసేకరణ అంశాలను అప్పగించనున్నారు. వారి నియామకం తర్వాత పనులు శరవేగంగా సాగుతాయని అధికారులు భావిస్తున్నారు. అనుకున్న సమయంలో సీటీ నిర్మాణం పూర్తవుతుందని అనుకుంటున్నారు. మరోవైపు మీర్‌ఖాన్‌పేటలో నిర్మిస్తున్న స్కిల్స్ వర్సిటీ సమీపంలోనే ఫ్యూచర్ సిటీ తాత్కాలిక కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని అధికారులు యోచిస్తున్నారు.మరోవైపు 15వేల ఎకరాల్లో నిర్మించాలి అనుకున్న ఫ్యూచర్ సిటీ మీదుగా గ్రీన్‌ఫీల్డ్ రేడియల్ రహదారి నిర్మాణానికి ఎట్టకేలకు అడ్డంకులు అన్నీ తొలగాయి. ఓఆర్ఆర్ సమీపం రావిర్యాల నుంచి ఆర్ఆర్ఆర్ సౌత్ భాగంలోని ఆమనగల్లు వరకు మొత్తం 41.5 కిలోమీటర్ల నిర్మాణానికి టెండర్లు ఖరారయ్యాయి. దీనికి రతన్‌టాటా రోడ్డుగా పేరు నిర్ణయించారు.

రేడియల్ రహదారిని రెండు దశల్లో నిర్మించనున్నారు. తొలి దశలో రావిర్యాల (టాటా ఇంటర్‌ఛేంజ్) నుంచి మీర్‌ఖాన్‌పేట 19.20 కిలోమీటర్లు మేర రోడ్డు, రెండో దశలో మీర్‌ఖాన్‌పేట నుంచి ఆర్ఆర్ఆర్ సౌత్ భాగం పరిధిలోని ఆమనగల్లు వరకు 22.30 కిలోమీటర్లు రోడ్లు నిర్మించనున్నారు. హెచ్ఎండీఏ టెండర్లు ఖరారు చేయడంతో త్వరలోనే పనులు ప్రారంభంకానున్నాయి. రెండు దశలకు కలిపి రహదారి నిర్మాణానికి రూ.4,030 కోట్లు, 1,003 ఎకరల భూసేకరణ రూ.591 కోట్లను ప్రభుత్వం ఖర్చు చేయనుంది.

## జాతీయ ఉత్తమ చలనచిత్ర అవార్డుల ప్రకటన

మొదటిపేజీ తరువాయి..

జ్యూరీ కమిటీ- శుక్రవారం కేంద్ర సమాచారం, ప్రసార శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు నివేదికను అందజేసింది. మొత్తం 15 విభాగాల్లో అవార్డులను జ్యూరీ ఈ సందర్భంగా ప్రకటించింది. ఇక జాతీయ ఉత్తమ చిత్రంగా '12 త్ ఫెయిల్'కు అవార్డు దక్కింది. జాతీయ ఉత్తమ నటుడి అవార్డును ఇద్దరు నటులు పంచుకోవడం విశేషం. షారుక్ ఖాన్ (జవాన్), విక్రాంత్ మస్సే (12క్లాస్ ఫెయిల్)లు ఉత్తమ నటుడి అవార్డుకు ఎంపికయ్యారు. ఉత్తమ నటిగా రాణీ ముఖర్జీ (మిస్సెస్ ఛటర్జీ వర్సెస్ నార్వే - హిందీ) అవార్డుకు ఎంపికైంది. ఉత్తమ దర్శకుడి అవార్డు 'ది కేరళ స్టోరీ' డైరెక్టర్ సుదీప్తో సేన్‌ను వరించింది. జాతీయ అవార్డుల్లో తెలుగు సినిమా సత్తా చాటింది. ఉత్తమ తెలుగు చిత్రంగా ప్రముఖ దర్శకుడు అనిల్ రావిపూడి దర్శకత్వంలో నందమూరి బాలకృష్ణ నటించిన 'భగవంత్ కేసరీ'కి అవార్డు దక్కడం విశేషం. ఉత్తమ యాక్షన్ (స్టంట్ కొరియోగ్రఫీ)లో హన్-మాన్ చిత్రం అవార్డు అందుకోగా.. ఉత్తమ గేయ రచయితగా కాసర్ల శ్యామ్ (బలగం) అవార్డు దక్కించుకున్నాడు. ఇక హన్-మాన్ చిత్రానికి యాక్షన్ డైరెక్టర్స్‌గా నందు, పృథ్వీ పని చేశారు. బలగం సినిమాలోని ఊరు పల్లెటూరు సాంగ్‌కు జాతీయ అవార్డు దక్కింది. ఇక ఉత్తమ స్క్రీన్ ప్లే అవార్డును సాయి రాజేశ్ , నీలమ్ (బేబీ తెలుగు), రామ్ కుమార్, బాలకృష్ణన్ (పార్కింగ్ - తమిళం) అందుకున్నారు. ఉత్తమ నేపథ్య గాయకుడు పీవీయన్‌యస్ రోహిత్ (బేబీ), ఉత్తమ బాలనటు-డు/నటి అవార్డును సుకృతి వేణి (సుకుమార్ కుమార్తె - గాంధీ తాత చెట్టు- - తెలుగు), కబీర్ కందరే (జిప్సీ మరాఠీ), త్రిష, శ్రీనివాస్, భార్గవ్ (నాల్ 2- మరాఠీ) అందుకోవడం విశేషం. భగవంత్ కేసరి' అవార్డు దక్కించుకుంది. ఆ చిత్రంలో హీరోగా నటించిన నందమూరి బాలకృష్ణ ఈ పురస్కారంపై స్పందించారు. భగవంత్ కేసరి' 71వ జాతీయ చలన చిత్ర పురస్కారాల్లో ఉత్తమ తెలుగు చిత్రంగా ఎంపికవడం ఎంతో గర్వకారణం. ఈ గౌరవం మా చిత్ర బృందానికే చెందుతుంది. నిర్మాతలు సాహు గారపాటి, హరీశ్ పెద్ది, ఈ కథను అద్భుతంగా ఆవిష్కరించిన దర్శకుడు అనిల్ రావిపూడి, నటులు, సాంకేతిక నిపుణులు.. ఇలా అందరి కృషి వల్లే ఈ విజయం సాధ్యమైంది. జాతీయ అవార్డుల జ్యూరీకి నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నా, ఇతర విజేతలకు అభినందనలు. వారి ప్రతిభ భారతీయ సినీ రంగాన్ని మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్తుంది. ఈ గుర్తింపు మాకు మరింత స్ఫూర్తినిస్తూ.. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రేక్షకుల హృదయాలను తాకే శక్తిమంతమైన కథలను అందించాలన్న మా తపనను రెట్టింపు చేస్తోందని పేర్కొన్నారు. మా సినిమా 'హను-మాన్' రెండు కేటగిరీల్లో (యానిమేషన్- వీఎఫ్ఎక్స్, యాక్షన్ కొరియోగ్రఫీ) అవార్డులు దక్కించుకోవడం ఆనందంగా ఉంది. వీఎఫ్ఎక్స్ సూపర్‌వైజర్ వెంకట్‌కుమార్, స్టంట్ మాస్టర్స్ నందు, పృథ్వీలకు శుభాకాంక్షలు అంటూ దర్శకుడు ప్రశాంత్ వర్మ తెలిపారు. ముఖ్యమైన విభాగాల్లో (బెస్ట్ స్క్రీన్‌ప్లే, బెస్ట్ మేల్ సింగ్) 'బేబీ' సినిమా అవార్డులు దక్కించుకోవడం చాలా ఆనందంగా ఉంది. ఇది నా కెరీర్‌కు కీలకం. ఎందుకంటే స్క్రీన్‌ప్లేకు పురస్కారం దక్కడం మామూలు విషయం కాదు. నిర్మాత ఎస్కేఎన్ నన్ను నమ్మకపోతే ఈ సినిమా సాధ్యమై ఉండేది కాదని దర్శకుడు సాయి రాజేశ్ అన్నారు.

## ఆగస్టు 5న విచారణకు రండి

మొదటిపేజీ తరువాయి..

కింద అనిల్ అంబానీ స్టేట్‌మెంట్లను రికార్డు చేయనున్నారు. ఈ కేసుకు సంబంధించి గత వారంలోనే అనిల్ అంబానీకి సంబంధించిన పలు కార్యాలయాలు ఈడి సోదాలు నిర్వహించిన సంగతి తెలిసిందే. 25 వ్యక్తులతో పాటు 35 ప్రాంగణాల్లో మొత్తంగా 50 కంపెనీలో ఈ తనిఖీలు జరిగాయి. ఆ తనిఖీల్లో కీలక ఆధారాలు స్వాధీనం చేసుకున్న ఈడీ తాజాగా అనిల్ అంబానికి నోటీసులు జారీ చేసింది. ప్రధానంగా జూలై 24వ తేదీన జరిగిన దాడులు కొన్ని కంపెనీలు కోట్లాది రూపాయలు అవకతవకలకు పాల్పడ్డాయనే ఆరోపణల వల్ల జరిగాయి. ఇక సిబిఐ దీనికి సంబంధించి రెండు ఎఫ్ఐఆర్లు నమోదు చేసింది. 2017 నుంచి 2019 వరకు అనిల్ అంబానీ కంపెనీలు ఎస్ బ్యాంక్ ఇచ్చిన రుణాన్ని అక్రమంగా మళ్లింపుల ఆరోపణలకు సంబంధించి దర్యాప్తు చేపట్టింది. అనిల్ అంబానీ కంపెనీలకు రుణం ఇవ్వడానికి ఎస్ బ్యాంక్ ప్రమోటర్లకు డబ్బు ఇచ్చిందనే ఆరోపణలపై కూడా ఏజెన్సీ దర్యాప్తు చేస్తోంది. ప్రధానంగా కంపెనీకి చెందిన ఒక డైరెక్టర్ అడ్రస్, అవసరమైన ధ్రువపత్రాలు సరిగ్గా లేకపోవటం, షెల్ కంపెనీల పేరుతో రుణాలు మంజూరు చేయడం జరిగింది. అంతేకాదు ఎస్ బ్యాంక్ అందించిన రూ. 3000 కోట్ల రుణాలు చట్ట వ్యతిరేక పద్ధతుల్లో దారిమళ్లాయి అనే ఆరోపణలు కూడా ఉన్నాయి. ఇక రిలయన్స్ ఇన్‌ఫ్రస్ట్రక్చర్ తీసుకున్న రూ. 10000 కోట్ల రుణాలను దారి మళ్లించారని ఆరోపణలు ఉన్నాయి.

# యాదాద్రి థర్మల్ కేంద్రం జాతికి అంకితం

మొదటిపేజీ తరువాయి..

2015లో 800 మెగావాట్ల సామర్థం గల 5 కేంద్రాల నిర్మాణం చేపట్టింది. 2017లో పనులు ప్రారంభించారు. సుమారు రూ.30వేల కోట్ల అంచనా వ్యయం కాగా మరో రూ.5వేల కోట్లు అదనంగా ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. రెండో యూనిట్‌ను గతేడాది డిసెంబరు 7న సీఎం ప్రారంభించారు. ఇప్పుడు ఒకటో యూనిట్‌ను జాతికి అంకితం చేసి పవర్‌గ్రిడ్‌కు అనుసంధానం చేశారు. 3, 4వ యూనిట్ నిర్మాణ పనులు దాదాపు పూర్తి కావొచ్చాయి. ఈ ఏడాది చివరి నాటికి అందుబాటులోకి రానున్నాయి. 5వ యూనిట్ 2026 మార్చిలోగా పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టారు. ప్లాంటుకు మూడు కిలోమీటర్ల సమీపంలో దుబ్బతండా వద్ద ఉద్యోగుల నివాస సముదాయాల కోసం సుమారు 60 ఎకరాల్లో మెగా టౌన్‌షిప్ నిర్మించనున్నారు.



## సెప్టెంబర్ 9న ఉపరాష్ట్రపతి ఎన్నిక పోలింగ్

మొదటిపేజీ తరువాయి..

ఆగస్టు 21 లోపు నామినేషన్ల సమర్పించవచ్చని ఈసీ ప్రకటించింది. మరోవైపు ఉపరాష్ట్రపతి ఎన్నికకు సంబంధించి ఎలక్టోరల్ కాలేజీ జాబితా ఖరారైనట్టు గురువారం ఈసీ ప్రకటించింది. అలాగే నోటిఫికేషన్ వెలువడిన తేదీ నుంచి ఈసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కౌంటర్‌లో ఎలక్టోరల్ కాలేజీ జాబితా కొనుగోలుకు అందుబాటులో ఉంటుందని పేర్కొంది. త్వరలోనే ఎలక్టోరల్ కాలేజీ జాబితా ప్రకటిస్తామని తెలిపింది.ఇక ఉపరాష్ట్రపతి ఎన్నిక నిర్వహణకుగాను రిటర్నింగ్ అధికారిగా రాజ్యసభ సెక్రటరీ జనరల్ పీసీ మోదీ ఇటీవల నియమితులయ్యారు. న్యాయ మంత్రిత్వశాఖను సంప్రదించడంతో పాటు రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్ సమ్మతి మేరకు ఈసీ నిర్ణయం తీసుకుంది. రాజ్యసభ సెక్రటేరియట్ జాయింట్ సెక్రటరీ గరిమా జైన్, సెక్రటేరియట్ డైరెక్టర్ విజయ్ కుమార్ సహాయ రిటర్నింగ్ అధికారులుగా వ్యవహరిస్తారు.ఇదిలా ఉండగా, ఉపరాష్ట్రపతి పదవికి ఎన్‌డీఏ కూటమి ఎవరిని ఎంపిక చేస్తుందన్న దానిపై ఆసక్తి నెలకొంది. ఇప్పటికే రేసులో పలువురి పేర్లు తెర పైకి వస్తున్నాయి. జేడీయూ నేత, కేంద్రమంత్రి రామ్‌నాథ్ ఠాకూర్‌ను ఎంపిక చేసే అవకాశాలున్నట్లు ప్రచారం మొదలైంది. అయితే, దీన్ని బీజేపీ విశ్వసనీయ వర్గాలు తోసిపుచ్చాయి. తదుపరి ఉప రాష్ట్రపతిగా బీజేపీ చెందిన నేతనే ఎన్నుకోనున్నట్లు వెల్లడించాయి. విపక్షాలు కూడా ఉమ్మడి అభ్యర్థిని నిలబెట్టనున్నాయని ప్రచారం జరుగుతోంది.

# 41 శాతం వరకు సుంకాలు విధింపు



మొదటిపేజీ తరువాయి..

కెనడా నుంచి వచ్చే దిగుమతులపై సుంకాన్ని 25 శాతం నుంచి 35 శాతానికి పెంచారు. బ్రెజిల్‌పై ఇప్పటికే ఉన్న 10 శాతం సుంకాలకు అదనంగా 40శాతం జత చేశారు. ఇక జాబితాలో లేని దేశాల నుంచి దిగుమతయ్యే వస్తువులపై 10 శాతం సుంకం ఉంటుందని ట్రంప్ ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. ఇందులో భాగంగానే భారత్‌పై విధించిన 25శాతం సుంకాలు మాత్రం ఆగస్టు 1 నుంచే అమల్లోకి రానున్నాయి. ట్రంప్ విధించిన ఆగస్టు 1 గడువుకు ముందే వివిధ దేశాలు, కూటములు అమెరికాతో ఒప్పందాలు ఖరారు చేసుకున్నాయి. ఆయా దేశాలపై కొత్త టారిఫ్‌లు అమలు కానున్నాయి. ఈ ఉత్తర్వు ట్రంప్ వాణిజ్య అజెండాలో కీలక దశగా భావిస్తున్నారు. ఇది ప్రపంచ ఆర్థిక వ్యవస్థ, అంతర్జాతీయ సంబంధాలను పరీక్షిస్తుందని నిపుణులు చెబుతున్నారు.అమెరికా టారిఫ్‌ల మోతకు భారత్ ప్రతీకారం తీర్చుకుంటుందనే ఊహాగానాలను అధికార వర్గాలు కొట్టిపడేశాయి. ఇరుదేశాల ప్రయోజనాలకు అనుగుణంగా జరిగే చర్చల్లో నిర్ణయాలు తీసుకుంటామని తెలిపాయి. ట్రంప్ సుంకాలపై భారత్ ఎలాంటి ప్రతీకార చర్యలు తీసుకోదని అధికార వర్గాలు వెల్లడించాయి. మౌనమే సరైన సమాధానమని, ఏదైనా చర్చల ద్వారానే పరిష్కరిస్తామని చెప్పాయి. అయితే, ట్రంప్ టారిఫ్‌లు భారత ఆర్థిక వ్యవస్థలోని కీలక రంగాలపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతాయని పలువురు నిపుణులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు.మరోవైపు ట్రంప్‌నకు నోబెల్ శాంతి బహుమతి ఇవ్వాలనే డిమాండ్‌ను వైట్‌హౌస్ పునరుద్ఘాటించింది. ట్రంప్ నెలకు సగటున ఒకటి చొప్పున శాంతి ఒప్పందాలు కుదుర్చుతున్నారని చెప్పింది. దీంతోపాటు భారత్ – పాక్ కాల్పుల విరమణపై మరోసారి వైట్‌హౌస్ మాట్లాడింది. "ట్రంప్ అనేక ప్రాంతాల్లో కాల్పుల విరమణలకు మధ్యవర్తిత్వం వహించారు. ఇటీవల థాయిలాండ్, కంబోడియా మధ్య కాల్పుల విరమణకు సాయం చేశారు. ఘర్షణలు ఆపకపోతే వాణిజ్య చర్చలు ఉండవని ట్రంప్ చెప్పారు. భారత్ – పాక్ మధ్య యుద్ధాన్ని ట్రంప్ ఆపారు. ఇజ్రాయెల్– ఇరాన్, రువాండా – కాంగో యుద్ధాన్ని ట్రంప్ ఆపారు. సెర్బియా–కొసావో, ఈజిప్ట్ – ఇథియోపియా మధ్య విభేదాలను ట్రంప్ ముగించారు. ఇప్పటికే ట్రంప్‌నకు నోబెల్ శాంతి బహుమతి రావాల్సింది." అని వైట్‌హౌజ్ పేర్కొంది.

## ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో అవకతవకలు!

మొదటిపేజీ తరువాయి..



ఒకేసారి భారీ స్థాయిలో గృహప్రవేశం కార్యక్రమాన్ని నిర్వహించేందుకు అధికారులు సన్నద్ధతలో ఉన్నారు. అయితే తాజాగా ఇందిరమ్మ ఇళ్ల పథకానికి సంబంధించి ఒక కీలక అప్‌డేట్ వెలుగులోకి వచ్చింది. హౌసింగ్ వెరిఫికేషన్ అధికారులు చేపట్టిన తనిఖీల్లో 1,950 మంది అనర్హులు ఈ పథకం ద్వారా ఇళ్లు పొందినట్లు గుర్తించారు. దీంతో అధికారుల నిర్ణయంపై చర్యలు తీసుకుంటూ, వారి ఇళ్లను రద్దు చేశారు. మరోవైపు శాఖపరమైన చర్యలకు సిద్ధమవుతున్నారు అధికారులు. ప్రభుత్వం అర్హులకే ఇళ్లు అందించాలనే ఉద్దేశంతో పక్కగా చర్యలు తీసుకుంటున్నా.. కొన్ని గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శుల నిర్లక్ష్యంతో అనర్హులకూ ఈ పథకం కింద ఇళ్లు మంజూరయ్యాయి. వారు అప్‌లోడ్ చేసిన ఫొటోల ఆధారంగా, ముందుగానే బేస్‌మెంట్ వరకు నిర్మాణం చేసిన వారికి కూడా అప్రూవల్స్ లభించాయి. ఈ విషయంపై హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ గౌతమ్ సీరియస్‌గా తీసుకున్నారు. బేస్‌మెంట్ పూర్తయిన తరువాత తొలి విడతలో రూ. లక్ష చెల్లించే సమయంలో ఈ అనర్హులను గుర్తించినట్లు ఎండీ గౌతమ్ తెలిపారు. వెంటనే వీరికి మంజూరు చేసిన ఇళ్లను రద్దు చేసి, వారి స్థానంలో కొత్త లబ్ధిదారులను ఎంపిక చేయాలని జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశామని ఆయన చెప్పారు. అంతేకాక, దీనికి బాధ్యులైన పంచాయతీ సెక్రటరీలను సస్పెండ్ చేసినట్లు వెల్లడించారు. మొదటి విడతలో సొంత భూమి ఉండి, ఇల్లు లేని వారికి మాత్రమే ఇందిరమ్మ ఇళ్లను కేటాయిస్తున్నామని గౌతమ్ స్పష్టం చేశారు. కానీ తనిఖీల్లో బయటపడిన 1,950 మంది గతంలోనే ఇంటి నిర్మాణం ప్రారంభించి బేస్‌మెంట్ వరకూ నిర్మించారని పేర్కొన్నారు. అధికారుల తనిఖీల ప్రకారం, పథకం కింద దశల వారీగా అనేక స్థాయిల్లో పరిశీలన, అనంతరం కలెక్టర్ ఆమోదం ద్వారా లబ్ధిదారులకు బిల్లులు చెల్లించడం జరుగుతుందని హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ గౌతమ్ తెలిపారు. అయినప్పటికీ కొన్ని చోట్ల గల అలసత్వం వల్ల అనర్హులకు కూడా ఇళ్లు మంజూరయ్యాయని వివరించారు. ఈ అంశంపై అధికారులు తగిన చర్యలు తీసుకుంటూ, పథకం నిజమైన అర్హుల చేతికి చేరేలా చర్యలు ముమ్మరం చేశారు.

## ప్రజాస్వామ్యంపై దాడి జరుగుతోంది

మొదటిపేజీ తరువాయి..

విపక్షాల అనుమానాలు మరింత బలపడ్డాయని, ఈ ఎన్నికలలో కూడా సమానమైన అక్రమాలు జరిగాయని ఆరోపించారు. మహారాష్ట్ర ఎన్నికలలో %జుజ×% చర్యలు సరైనవి కావని గుర్తించిన తర్వాత, కాంగ్రెస్ ఆరు నెలల స్వతంత్ర దర్యాప్తును చేపట్టిందని, ఈ దర్యాప్తు ఫలితాలు ఆశ్చర్యకరమైనవని రాహుల్ గాంధీ తెలిపారు. ఈ " ఓట్ల దొంగతనం"లో పాల్గొన్న %జుజ×% అధికారులను, ఎంత ఉన్నత స్థానంలో ఉన్నా లేదా రిటైర్ అయినా, వదిలిపెట్టమని రాహుల్ గాంధీ హెచ్చరించారు. ఈ చర్యలు "దేశద్రోహం"కు సమానమని .. బాధ్యులైన వారిని కనుగొని శిక్షిస్తామని హెచ్చరించారు. ఈసీ రాహుల్ గాంధీ ఆరోపణలను "ఆధారరహితం" , "బాధ్యతారహితం" అని తీవ్రంగా ఖండించింది. "రోజువారీ ఆధార రహిత ఆరోపణలను" ఈసీ పట్టించుకోదన్నారు. ఎన్నికల అధికారులు ఇటువంటి బాధ్యతారహిత ప్రకటనలను పట్టించుకోకుండా నిష్పాక్షికంగా, పారదర్శకంగా పనిచేయాలని విజ్ఞప్తి చేసింది. బీహార్‌లో %వా×=% ప్రక్రియ చట్టపరమైన మార్గదర్శకాల ప్రకారం జరుగుతోందని ఈసీ తెలిపింది. ఈ ప్రక్రియపై విపక్షాల నుంచి అధికారిక ఫిర్యాదులు లేవని, రాహుల్ గాంధీ లేదా కాంగ్రెస్ నుంచి ఎటువంటి అధికారిక లేఖ లేదా సమావేశం కోసం అభ్యర్థన రాలేదని ఈసీ వర్గాలు స్పష్టం చేశాయి. రాహుల్ గాంధీ ఆరోపణలు 10.5 లక్షల బూత్ లెవెల్ అధికారులు, 50 లక్షల పోలింగ్ అధికారులు, 1 లక్ష కౌంటింగ్ సూపర్‌వైజర్ల విశ్వసనీయతను ప్రశ్నించినట్లయిందని ఈసీ స్పష్టంచేశింది. రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలను భారత ఎన్నికల సంఘం శుక్రవారం నాడు తోసిపుచ్చింది. ఈ ఆరోపణలు పూర్తిగా నిరాధారమని, బాధ్యతా రహితమని పేర్కొంది. ప్రతిరోజూ వచ్చే ఇలాంటి బెదిరింపులను తాము పట్టించుకోమని తెలిపింది. పారదర్శకంగా పని చేస్తూ రాహుల్ వంటి వారు చేస్తున్న బాధ్యతారహిత వ్యాఖ్యలను పట్టించుకోనవసరం లేదని తమ అధికారులకు కూడా చెప్పామని ఈసీ స్పష్టం చేసింది. బిహార్‌లో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణను రాహుల్ మొదటు–÷–నంచీ వ్యతిరేకిస్తున్నారు.

# అలా ఎన్‌కౌంటర్ నుంచి బయటపడ్డా

### ఆనాటి ఘటనపై రాజాసింగ్ సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్,ఆగస్ట్1(సాక్ష్యం): తనను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్‌కౌంటర్ చేయాలని ప్లాన్ చేసినట్లు– ఎమ్మెల్యే రాజాసింగ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఓ టీ–వీ ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ.. నాడు జరిగిన సంచలన విషయాలను వివరించారు. తాను హిందువాహినిలో చేరి యువతను ధర్మం వైపు ఆకర్శితులయ్యేలా కార్యక్రమాలు చేపట్టానని గుర్తు చేశారు. కాంగ్రెస్ హయాంలో తమ కార్యక్రమాలకు ఎప్పుడూ ఏదో ఒక గొడవ సృష్టించేవారని, తాము ఎక్కడికి వెళితే అక్కడ 144 సెక్షన్ అమలు చేసేవారని రాజాసింగ్ తెలిపారు. ఎవరైనా హిందువులను మతం మార్చాలని ప్రయత్నిస్తే తాము అడ్డుకునే వాళ్లమన్నారు. మా వల్ల ఏదో ఒక గొడవ జరుగుతోందని అప్పటి కాంగ్రెస్ గవర్నమెంట్ కుట్రలు చేసింది. లేనిపోని కేసులు పెట్టి జైలుకు పంపారు. అప్పుడు కూడా ఆగలేదు. జైలుకు వెళ్లాం బయటకు వచ్చాం. మళ్లీ ధర్మం కోసం కార్యక్రమాలు చేశామని తెలిపారు. ఇలా ఎన్‌కౌంటర్ మిస్టరీని కూడా బయటపెట్టారు.కాంగ్రెస్ హయాంలో మమ్మల్ని ఎన్‌కౌంటర్ చేయాలని ప్లాన్ చేశారని రాజాసింగ్ తెలిపారు. నన్ను, నాతో పాటు– ఓ హిందూవాహిని కార్యకర్తను అడివిలోకి తీసుకెళ్లారు. ఎన్‌కౌంటర్ చేయడానికి ప్లాన్ చేశారు. నన్ను ఎన్‌కౌంటర్ చేయబోయే పోలీస్ కట్టర్ హిందు. నా గురించి ఆయనకు తెలియదు. ఉన్నతాధికారులు నన్ను ఎన్‌కౌంటర్ మాత్రమే చేయాలని ఆయనకు చెప్పారు. ఆ పోలీసు నన్ను అడవిలోకి తీసుకెళ్లి జీపు నుంచి కిందికి దింపారు. పరిగెత్తమని చెప్పాడు. ఆయన తన గన్ లోడ్ చేసుకుంటున్నాడు. అప్పుడే నాకు అర్థం అయ్యింది నన్ను ఎన్‌కౌంటర్ చేస్తారని.. 'ఉరకడం ఎందుకు సార్.. ఇక్కడే కాల్చేయండి.' అని నేను ఆ పోలీసు అధికారికి చెప్పాను. ధర్మం కోసం చావాలనే మా కల ఇక్కడే చంపేయండి అని చెప్పాను. దీంతో ఆ పోలీసు అధికారి ఆలోచనలో పడ్డారు. వీళ్లు ధర్మం గురించి మాట్లాడుతున్నారేంటి? అని ఆలోచించారు. ఇంతకు మీరు ఎవరు? అని ఆ ఆఫీసర్ అప్పుడు మమ్మల్ని అడిగారు. దాదాపు రెండు గంటల పాటు– మా చరిత్ర ఆయనకు చెప్పాం. మిమ్మల్ని చంపి ఉంటే పెద్ద పాపం అయి ఉండేది అని ఆ పోలీస్ ఫీల్ అయ్యారు. దీంతో కొన్ని ఛానెల్స్‌కి ఆ పోలీసే స్వయంగా 'రాజాసింగ్‌ను ఎన్‌కౌంటర్ చేయబోతున్నారు.' అని మీడియాకు లీక్ చేశారు. దీంతో టీవీల్లో ఈ వార్త వచ్చింది. దీంతో నన్ను ఎవరైతే ఎన్‌కౌంటర్ చేయాలని పోలీసులకు ఆదేశాలు ఇచ్చారో వాళ్లే ఆపేయాలని ఈ అధికారికి ఫోన్ చేశారు.

## కెటిఆర్, జగదీశ్ రెడ్డిలపై కేసు కొట్టివేత

హైదరాబాద్,ఆగస్ట్1(సాక్ష్యం): బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి జగదీష్ రెడ్డికి తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. ఇరువురిపై మేడిపల్లి పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసును న్యాయస్థానం కొట్టేసింది. ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా తనపై సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారం చేశారని తీన్మార్ మల్లన్న ఫిర్యాదు మేరకు కేటీ–ఆర్, జగదీష్ రెడ్డిపై కేసు నమోదు చేశారు పోలీసులు. అయితే తమపై నమోదైన కేసును కొట్టేయాలని కేటీఆర్, జగదీష్ రెడ్డిహైకోర్టును ఆశ్రయించారు. గత కొన్ని నెలలుగా న్యాయస్థానంలో వాదనలు వినిపించారు ఇరువైపు న్యాయవాదులు. ఇరువైపులా వాదనలు ముగియడంతో గత నెల 11న తీర్పు రిజర్వ్ చేసింది హైకోర్టు. ఫేక్ వీడియోలపై ఎలాంటి ఆధారాలు లేవని తీన్మార్ మల్లన్న దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టివేసింది. ఈ మేరకు ఇవా(శుక్రవారం) కేసును కొట్టివేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.


**CHANGE OF NAME**

I, MOHAMMED IMTIYAZ, S/o. Late MOHAMMED JAFER, R/o. H.No. 14-1-89/1/37, Plot No. 37, Friends Colony, Allapur, Kukatpally, Medchal, Malkajgiri District-500 018, Telangana. As per Aadhar card presently my daughter Name is NABIDA, I Want to change my daughter Name as MEHBOOB BEE in her School records and Birth Certificate records. Have changed my Daughter name to MEHBOOB BEE for all purposes.


# కేసీఆర్, హరీష్‌రావు తాకట్టు రాజకీయాలు

మొదటిపేజీ తరువాయి..

ముమ్మాటికీ తప్పని విమర్శించారు. బీఆర్‌ఎస్ నేతలు కేసీఆర్, హరీష్‌రావు తాకట్టు– రాజకీయాలు చేసి ఆంధ్రా పాలకులకు మేలు చేశారని ధ్వజమెత్తారు. బీఆర్‌ఎస్ నేతల తప్పిదాలను సరిదిద్దేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్దంగా ఉందని ఆ దిశగా అడుగులు వేస్తోందని ఉద్ఘాటించారు. తాకట్టు– పెట్టిన కుమార్ గౌడ్ పరిగి నియోజకవర్గంలో పాదయాత్ర నిర్వహించారు. ఈ యాత్రలో ముఖ్య ఉద్దేశం ప్రజలతో ప్రత్యక్షంగా మమేకం కావడం, వారి సమస్యలు తెలుసుకోవడం అని ఆయన స్పష్టంగా తెలిపారు. మేము అధికారంలో ఉన్నా లేకపోయినా ప్రజల మధ్యలో ఉండాలన్న ఉద్దేశంతోనే ఈ పాదయాత్రను ప్రారంభించాం. ఇది కేవలం ఒక రాజకీయ కార్యక్రమం కాదు. ప్రజల జీవితాల్లో ఎదుర వుతున్న వాస్తవాలను నేరుగా తెలుసుకోవడానికి, వారి సలహాలు, సూచనలు స్వీకరించడానికి ఇదొక సాధనంలా వుంది,' అని మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. గాంధీ యాత్రల నుండి రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర వరకు పాదయాత్రలు దేశ ప్రజలను చైతన్యపరిచిన ఉదాహరణలుగా నిలిచాయని గౌడ్ గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చేసిన పాదయాత్రలు కూడా ప్రజల్లో కొత్త ఆశలు నింపాయన్నారు. అదే దారిలో టీ–పీసీసీ ఈ పాదయాత్రకు శ్రీకారం చుట్టిందని చెప్పారు. ఈ యాత్రలో ఏఐసీసీ నాయకురాలు మీనాక్షి నటరాజన్‌తో పాటు– రాష్ట్ర మంత్రులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. తదుపరి పాదయాత్రలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా పాల్గొననున్నట్లు మహేష్ గౌడ్ తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఏడున్నర లక్షల కోట్ల అప్పులతో తాము అధికారం చేపట్టామని, అయినప్పటికీ ప్రతి నెలా 6 వేల కోట్ల అప్పు చెల్లిస్తూ, సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని గౌడ్ వివరించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల నిబంధనపై కాంగ్రెస్ ప్రభుత్వం కట్టు–బడి ఉందని స్పష్టం చేశారు. ప్రజల ఆకాంక్షలకే స్పందనగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది. వారికి న్యాయం చేయడమే మా లక్ష్యం, అంటూ ఆయన తన ప్రసంగాన్ని ముగించారు.



వాటాను వెనక్కు తేవడానికి ప్రయత్నిస్తుంటే బీఆర్‌ఎస్ నాయకులు తమ ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు మహేష్ కుమార్ గౌడ్.ఇవా(శుక్రవారం) వికారాబాద్ జిల్లా పరిగిలో మహేష్ కుమార్ గౌడ్ పర్యటించారు. ఈ సందర్భంగా పరిగిలో జనహిత పాదయాత్ర ముగింపు అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడారు.
ఉత్తమ్ కుమార్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌లో 2014 నుంచి మొన్నటి వరకు గత బీఆర్‌ఎస్ పాలకులు చేసిన తప్పిదాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని తెలిపారు. అప్పటి ఆంధ్రా పాలకులకు కేసీఆర్, హరీష్‌రావు తలొగ్గి కాంప్రమైజ్ అయ్యారని ఫైర్ అయ్యారు మహేష్ కుమార్ గౌడ్.
బనకచర్ల ప్రాజెక్టు సంపూర్ణంగా పూర్తయితే తెలంగాణకు తీవ్ర అన్యాయం జరుగుతుందని మహేష్ కుమార్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేసి ప్రాజెక్టు నిర్మాణానికి అడ్డుకట్ట వేశామని గుర్తుచేశారు. బీఆర్‌ఎస్ నాయకుల తప్పిదాలు బయటకు వస్తాయని పసిగట్టి తమ ప్రభుత్వంపై ముందే ఆరోపణలు చేస్తున్నారని దుయ్యబట్టారు. బనకచర్ల విషయంలో గత కేసీఆర్ ప్రభుత్వం తప్పు చేసింది... దాన్ని సరిదిద్దే క్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. మహేష్

## రాహులు వ్యాఖ్యలపై సొంతపార్టీలో వ్యతిరేకత

### ఈ వ్యాఖ్యలను తప్పు పట్టిన శశి థరూర్

న్యూఢిల్లీ,ఆగస్ట్1(సాక్ష్యం): భారత్, రష్యా సంబంధాలపై అక్కసు వెళ్లగక్కుతూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సమర్థించడాన్ని సొంత పార్టీ ఎంపీ శశిథరూర్ తప్పుబట్టారు. రాహుల్ వ్యాఖ్యలతో విభేదిస్తున్నానని చెప్పారు. భారత్, రష్యా ఆర్థిక వ్యవస్థలు ఇప్పటికే పతనమయ్యాయని, వాటిని మరింత దిగజార్చుకోనీయండంటూ ట్రంప్ వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. ట్రంప్ విమర్శలను శశిథరూర్ కొట్టిపారేశారు. భారత ఆర్థిక స్థితి ఎలా ఉందో అందరికీ తెలుసన్నారు. ట్రంప్‌ను రాహుల్ సమర్థించడంపై పార్లమెంట్ వెలుపల మీడియా ప్రశ్నించగా ఈ మేరకు స్పందించారు. రష్యాతో భారత్ ఏం చేస్తుందన్న విషయాన్ని అసలు పట్టించుకోబోమని, వారిద్దరూ మునిగిపోతుంటే మాకెందుకని, మిగిలిన అందరి గురించి పట్టించుకుంటామని ట్రంప్ పోస్టు చేసిన విషయం తెలిసిందే. భారత ఆర్థిక వ్యవస్థ పతనమైందంటూ ట్రంప్ నిజం మాట్లాడారని రాహుల్ అన్నారు. దీనిపై అధికార పక్షం నుంచి తీవ్ర విమర్శలు వచ్చాయి. కాంగ్రెస్‌కు చెందిన మరో ఎంపీ కార్తి చిదంబరం కూడా రాహుల్ వ్యాఖ్యలను సమర్థించలేదు. కానీ, ట్రంప్ ఓ సంప్రదాయేతర రాజకీయ నాయకుడంటూ చురకలు అంటించారు.


**నివారా హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్**

నమోదిత కార్యాలయం: నం. 22, 23, 24, 251101/3, 3వ అంతస్తు BNR కాంప్లెక్స్, శ్రీ రామ లేఅవుట్, RBI లేఅవుట్ ఎదురుగా, రామయ్య గార్డెన్, JP నగర్ 7వ ఫేజ్, బెంగళూరు, కర్ణాటక - 560078

nivara

**అనుబంధం IV, (రూల్ 8(1) చూడండి), స్వాధీన నోటీసు , (స్థిరాస్తి కోసం)**

**(సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8(1) కింద జారీ చేయబడింది) మరియు ఆ రూల్స్ యొక్క అనుబంధం IVలో జారీ చేయబడింది.**

దిగువ సంతకందారు నివారా హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి, సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 కింద మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని సెక్షన్ 13(12)తో కలిపి 8 మరియు 9 కింద ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకుంటూ, కింద ఇవ్వబడిన వివరాలు ఉన్న నివారా హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క రుణగ్రహీతలు / హామీదారులు నోటీసు అందిన తేదీ నుండి 60 రోజుల్లోపు నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించాలని డిమాండ్ నోటీసు జారీ చేశారు. రుణగ్రహీతలు చెల్లించాల్సిన మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, క్రింద పేర్కొన్న తేదీన, పైన పేర్కొన్న చట్టంలోని సెక్షన్ 13(4) కింద అతనికి/ఆమెకు ఇవ్వబడిన అధికారాలను ఉపయోగించి, క్రింద వివరించిన ఆస్తులను స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీతకు మరియు ప్రజలకు నోటీసు ఇవ్వబడుతోంది. పైన పేర్కొన్న తేదీలో, పేర్కొన్న నియమాలలోని నియమం 8 మరియు 9 తో చదవబడిన ఈ చట్టంలోని సెక్షన్ 13(4) కింద అతనికి/ఆమెకు ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకుని, ఈ క్రింది వాటిని స్వాధీనం చేసుకున్నారని తెలియజేస్తున్నాము.

| క్ర. సం. | రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు & హామీదారుల పేరు మరియు చిరునామా | బకాయి అమౌంట్ | స్థిరాస్తుల వివరాలు |
|---|---|---|---|
| 1. | 1. **బత్తుల ధనలక్ష్మి,** ఇం.నం. 16-1-1138, ఎస్ ఆర్ ఆర్ తోట, కరీమాబాద్, వరంగల్ -506002, **ఇక్కడ కూడా: బత్తుల ధనలక్ష్మి,** GWMC H No 16-1-1138 (పార్ట్) ఎస్ ఆర్ ఆర్ తోట, కరీమాబాద్, వరంగల్ TS - 506002 2. **బత్తుల రమేష్ బాబు, 3. బత్తుల కుమార స్వామి,** నం.2 & 3 ఇద్దరి నివాసం: ఇం.నం. 16-1-1138, ఎస్ ఆర్ ఆర్ తోట, కరీమాబాద్, వరంగల్-506002 | రూ. 770861/- (రూపాయలు ఏడు లక్షల డెబ్బై వేల ఎనిమిది వందల అరవై ఒకటి మాత్రమే) మరియు దానిపై వడ్డీ & ఛార్జీలు | షెడ్యూల్ "ఎ" ఆస్తి మొదటి పార్టీ బత్తుల రమేష్ బాబుకు కేటాయించబడింది - వరంగల్ నగరం & జిల్లాలోని కరీమాబాద్‌లోని ఎస్ ఆర్ ఆర్. తోట వద్ద ఉన్న GWMC H.No.16- 1-1138" (పార్ట్) ఇప్పటికే ఉన్న ఓపెన్ ప్లేస్ ఎం.టి.ఆస్తి కలిగిన రూఫ్ హౌస్, ప్లింత్ ఏరియా 807.00 చదరపు అడుగులతో సహా 146.66 చదరపు గజాలు (లేదా) 122.62 చదరపు మీటర్ల విస్తీర్ణంలో మరియు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్, వరంగల్ నగరం & జిల్లా మరియు రిజిస్ట్రేషన్ జిల్లా వరంగల్ పరిధిలో మరియు ఉమ్మడి S.R.O. వరంగల్ (ఫోర్ట్) పరిధిలో మరియు కింది సరిహద్దులలో ఉంది. తూర్పు: మిగిలిన భాగం ఇల్లు 2వ పార్టీకి కేటాయించబడింది ఇం.నం..16-1-1138 (భాగం), పశ్చిమం: రోడ్డు, ఉత్తరం: ఇం.నం..16-1-1138ఐ%/1, దక్షిణం: ఇం.నం.16-1-1138/A. |
| | డిమాండ్ నోటీసు తేది: 09.05.2025 | | స్వాధీనం నోటీసు తేది: 29.07.2025 |
| 2. | 1. **శ్రీమతి నూకపంగు సుజాత,** ఇం.నం. 6 238, మట్టంపల్లి, సూర్యాపేట, తెలంగాణా, మట్టంపల్లి నల్గొండ, ఆంధ్రప్రదేశ్-508204, **ఇక్కడ కూడా:** శ్రీమతి నూకపంగు సుజాత, హౌస్ ఆన్ డోర్ నెం 429, Asst No 533, హుజూర్‌నగర్ మండలం, సూర్యాపేట జిల్లా, మట్టంపల్లి, నల్గొండ, ఆంధ్ర ప్రదేశ్ - 508204, 2. **శ్రీ నూకపంగు పెద లక్ష్మయ్య 3. శ్రీ నూకపంగు సాత్విక్,** నం.2 & 3 ఇద్దరి నివాసం: హెచ్ నెం 6 238, మట్టంపల్లి, సూర్యాపేట, తెలంగాణ, మట్టంపల్లి, నల్గొండ, ఆంధ్రప్రదేశ్-508204, 4. **సురేష్ బాబు,** ఇల్లు 8-51, శ్రీరామ్ నగర్ కాలనీ, మట్టంపల్లి, సూర్యాపేట -508204 | రూ.6,18,235/- (రూపాయలు ఆరు లక్షల పద్దెనిమిది వేల రెండు వందల ముప్పై ఐదు మాత్రమే) మరియు దానిపై వడ్డీ & ఛార్జీలు | హుజూర్‌నగర్ SRO, సూర్యాపేట జిల్లా, రిజిస్ట్రేషన్ జిల్లా మరియు రిజిస్ట్రేషన్ ఉప జిల్లా నల్గొండ, హుజూర్‌నగర్ మండలం, లింగగిరి గ్రామపంచాయత్ మరియు రెవెన్యూ గ్రామంలో, H.No.4-29, అసెస్‌మెంట్ నెం.533తో, 121 చదరపు గజాలు లేదా 102.00 చదరపు మీటర్ల విస్తీర్ణంలో R.C.C. ప్లింత్ ఏరియా 588 చదరపు అడుగులు, భవనం వయస్సు 1 సంవత్సరం, ఓపెన్ ప్లేస్ ప్రాపర్టీతో కూడిన R.C.C. రూఫ్ హౌస్, సరిహద్దులు: ఉత్తరం: గ్రామపంచాయత్ సిసి రోడ్డు, దక్షిణం: బలిడొంక, తూర్పు: నూకపంగు సతీష్ ఇల్లు, పశ్చిమం: మేడి మహాలక్ష్మి ఇల్లు, భర్త శంభయ్య. |
| | డిమాండ్ నోటీసు తేది: 09.05.2025 | | స్వాధీనం నోటీసు తేది: 29.07.2025 |
| 3. | 1. **శ్రీమతి చిన్నపంగు కరుణ,** ఇం.నం. 2-18/1, వెంకటరామ్ పురం, మేళ్లచెరువు, సూర్యాపేట, తెలంగాణ, మేళ్లచెరువు (MD), నల్గొండ, ఆంధ్ర ప్రదేశ్-508246, **ఇక్కడ కూడా: శ్రీమతి చిన్నపంగు కరుణ,** D No 2181 A No 32815670217, బ్లాక్ 2, మేళ్లచెరువు, వెంకటరామ్ పురం, సూర్యాపేట, టీఎస్, మేళ్లచెరువు (MD), నల్గొండ, ఆంధ్రప్రదేశ్ - 508246, 2. **శ్రీ చిన్నపంగు నాగరాజు,** హెచ్ నెం 2-18/1, వెంకటరామ్ పురం, మేళ్లచెర్వు, సూర్యాపేట, తెలంగాణ, మేళ్లచెరువు (MD), నల్గొండ, ఆంధ్రప్రదేశ్-508246, 3. **శ్రీ చిన్నపంగు శరత్ బాబు,** H No C 12/3/2 హరిజనవాడ, వెంకట్రామ్ పురం మేళ్లచెర్వు మేళ్లచెర్వు నల్గొండ, మేళ్లచెరువు (ఎండీ), నల్గొండ, ఆంధ్రప్రదేశ్ -508246 | రూ.5,68,582/- (రూపాయలు ఐదు లక్షల అరవై ఎనిమిది వేల ఐదు వందల ఎనభై రెండు మాత్రమే) మరియు దానిపై వడ్డీ & ఛార్జీలు | తెలంగాణ సూర్యాపేట జిల్లా, మేళ్లచెరువు మండలం, మేళ్లచెరువు రెవెన్యూ పరిమితిలోని వెంకట్రాం పురం గ్రామ పంచాయతీ మరియు గ్రామంలో ఉన్న H.No.2-18/1, బ్లాక్ నెం.2లోని 99 చదరపు గజాల విస్తీర్ణంలో, ప్లింత్ ఏరియా ఆర్.సి.సి. 340 చదరపు అడుగులు కలిగిన భవనం యొక్క యావత్తు సరిహద్దు: ఉత్తరం: దాసు పద్మ ఇల్లు, దక్షిణం: గూడెంపంగు సైదులు ఇల్లు, తూర్పు: గ్రామపంచాయతీ రోడ్డు, పశ్చిమం: బేతా చంద్రశేఖర్ రెడ్డి స్థలం. పైన పేర్కొన్న ఆస్తి నల్గొండ రిజిస్ట్రేషన్ జిల్లాలో మరియు కోదాడ రిజిస్ట్రేషన్ ఉప జిల్లాలో ఉంది. |
| | డిమాండ్ నోటీసు తేది: 09.05.2025 | | స్వాధీనం నోటీసు తేది: 29.07.2025 |
| 4. | 1. **నునావత్ పద్మ,** ఇం.నం. 1-35, కొమ్ము బండ తండా (గ్రా.), చిలుకూరు (మం), సూర్యాపేట్ జిల్లా, తెలంగాణ -508204, **ఇక్కడ కూడా: నునావత్ పద్మ** 4-37, కె బి తండా, చిలుకూరు (మం), జెర్రిపోతులగూడెం, బేతవోలు, నల్గొండ, సూర్యాపేట, తెలంగాణ -508204, 2. **నునావత్ వెంకన్న,** హెచ్ నెం 1- 35, కొమ్ము బండ తాండ (గ్రా.), చిలుకూరు (మం), సూర్యాపేట జిల్లా, తెలంగాణ - 508204, **ఇక్కడ కూడా: నునావత్ వెంకన్న,** 4-37, కె బి తండా, చిలుకూరు (మం), జెర్రిపోతులగూడెం, బేతవోలు, నల్గొండ, సూర్యాపేట, తెలంగాణ - 508204, **ఇక్కడ కూడా:** నునావత్ వెంకన్న, H No 1-35, A No 281, కొమ్ము బండ తాండ(గ్రా.), చిలుకూరు (మం), సూర్యాపేట జిల్లా, తెలంగాణ-508204 3. నునావత్ విజయ్ కుమార్, 1/23, కెబి తండా, చిల్కూరు మండలం, జెర్రిపోతులగూడెం, బేతవోలు, నల్గొండ, తెలంగాణ- 508204 | రూ.4,90,083/- (రూపాయలు నాలుగు లక్షల తొంభై వేల ఎనభై మూడు మాత్రమే) మరియు దానిపై వడ్డీ & ఛార్జీలు | సూర్యాపేట జిల్లా, చిలుకూరు మండలం, కొమ్ముబండ తాండా జి.పి & బేతవోలు రెవెన్యూ పరిమితుల్లో ఉన్న బ్లాక్ నెం.1, 254 చదరపు గజాల స్థలంలో నిర్మించిన ఇంటి నం.1-35 కలిగిన నివాస గృహం: సరిహద్దు: ఉత్తరం: భుక్య రాముడి ఇల్లు, దక్షిణం: మాలోతు హేమ్లా ఇల్లు, తూర్పు: జి.పి.సి.సి. రోడ్డు, పశ్చిమం: నునావత్ కృష్ణ ఇల్లు. |
| | డిమాండ్ నోటీసు తేది: 09.05.2025 | | స్వాధీనం నోటీసు తేది: 29.07.2025 |
| 5. | 1. **శ్రీమతి కత్తరపాక రాధ,** హెచ్ నెం.7-88, కొదురుపాక, కరీంనగర్, కొదురుపాక, కొదురుపాక, కరీంనగర్, ఆంధ్రప్రదేశ్ - 505402, **ఇక్కడ కూడా: శ్రీమతి కతరపాక రాధ,** హెచ్ నెం 7-88, ప్లాట్ నెం 688లో, సర్వే నం. 321, కొదురుపాక ఆర్ అండ్ ఆర్ కాలనీ, కొదురుపాక, రెవెన్యూ గ్రామం, కరీంనగర్, ఆంధ్రప్రదేశ్-505402, 2. **శ్రీ కత్తరపాక ఆనంద్, 3. శ్రీ కత్తరపాక దినేష్,** 2 & 3 ఇద్దరి నివాసం: ఇం.నం. 7-88, కొదురుపాక, కరీంనగర్, కొదురుపాక, కొదురుపాక, కరీంనగర్, ఆంధ్రప్రదేశ్-505402 4. **శ్రీ కత్తరపాక అభిలాష్ కుమార్,** ఇం.నం. 7/40 అంబేద్కర్ కాలనీ, రేకుర్తి, కొత్తపల్లి కరీంనగర్, కొత్తపల్లి, కరీంనగర్, ఆంధ్రప్రదేశ్-505451 | రూ.7,57,275/- (రూపాయలు ఏడు లక్షల యాభై ఏడు వేల రెండు వందల డెబ్బై ఐదు మాత్రమే) మరియు దానిపై వడ్డీ & ఛార్జీలు | రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయిన్‌పల్లి మండలం, కొదురుపాక రెవెన్యూ గ్రామంలోని కొదురుపాక ఆర్ & ఆర్ కాలనీలో ఉన్న, సర్వే నెం.321లో, ప్లాట్ నెం.688లో, 242.00 చదరపు గజాలు లేదా 202.34 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉన్న ఇంటి నెం.7-88 కలిగిన ఆర్.సి.సి. ఇల్లు, కింది సరిహద్దులతో: తూర్పు: లింగంపెల్లి తిరుపతి ప్లాట్ నెం.695, పశ్చిమం: రోడ్డు, ఉత్తరం: లక్క శ్రీను యొక్క ప్లాట్ నెం.687, దక్షిణం: కత్తరపాక మల్లేశం ప్లాట్ నెం.689 |
| | డిమాండ్ నోటీసు తేది: 09.05.2025 | | స్వాధీనం నోటీసు తేది: 29.07.2025 |
| 6. | 1. **షేక్ పర్వీన్,** ఇం.నం. 4 44 రంగయ్య గూడెం పలారం అనంత, గిరి సూర్యాపేట్ కోదాడ్ తెలంగాణ, అనంతగిరి, నల్గొండ, ఆంధ్రప్రదేశ్ 508206, **ఇక్కడ కూడా:** షేక్ పర్వీన్, హౌస్ ఆన్ డోర్ నెం: 4-44, అసిస్ట్ నెం: 591, రంగయ్యగూడెం, గ్రామకంఠం అనంతగిరి మండలం, కోదాడ్, నల్గొండ జిల్లా, ఆంధ్రప్రదేశ్-508206, 2. **షేక్ సైదులు,** ఇం.నం. 4 44 రంగయ్య గూడెం పలారం అనంత, గిరి సూర్యాపేట్ కోదాడ్ తెలంగాణ, అనంతగిరి, నల్గొండ, ఆంధ్రప్రదేశ్ - 508206 3. **బానోతు బాలాజీ,** ఇం.నం. 1 17 బాలవి నగర్ చిలుకూరు, సూర్యాపేట్ చిల్కూర్ నల్గొండ, కోదాడ్, నల్గొండ జిల్లా, ఆంధ్రప్రదేశ్, ఇండియా - 508206 | రూ.6,62,219/- (రూపాయలు ఆరు లక్షల అరవై రెండు వేల రెండు వందల పంతొమ్మిది మాత్రమే) మరియు దానిపై వడ్డీ & ఛార్జీలు | సూర్యాపేట జిల్లా, అనంతగిరి మండలం, పాలవరం గ్రామం మరియు రెవెన్యూ పరిమితుల పరిధిలో ఉన్న 277 చదరపు గజాల విస్తీర్ణంలో నిర్మించిన నివాస ఇల్లు నెం.4-44. సరిహద్దులు: ఉత్తరం: సయ్యద్ సైదులు ఇల్లు, దక్షిణం: సయ్యద్ ఇమామ్ సాహెబ్ ఇల్లు, తూర్పు: షేక్ ఖాసిం స్థలం, పశ్చిమం: కుల్సన్ బీ ఇల్లు & వే. |
| | డిమాండ్ నోటీసు తేది: 09.05.2025 | | స్వాధీనం నోటీసు తేది: 29.07.2025 |

ముఖ్యంగా రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలు ఆస్తులతో వ్యవహరించవద్దని ఇందుమూలంగా హెచ్చరిస్తున్నాము మరియు ఆస్తులతో జరిగే ఏవైనా లావాదేవీలు పైన పేర్కొన్న తేదీల నుండి పేర్కొన్న మొత్తం మరియు వడ్డీ ఖర్చులు మరియు ఇతర వ్యయాలు బకాయిలకు నివారా హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ ఛార్జీకి లోబడి ఉంటాయి. SARFAESI చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలు మరియు సెక్యూరిటీలపై మీ విముక్తి హక్కులతో వ్యవహరించే నియమాలపై రుణగ్రహీత దృష్టి సారించాల్సిందిగా కోరుతున్నాము.

ప్రదేశం: తెలంగాణ, తేదీ: 29.07.2025 సం/- అధీకృత అధికారి, నివారా హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

## ఎర్రవరం దేవాలయానికి పోపూరి జాహ్నవి లక్ష రూపాయల విరాళం

కోదాడ ఆగస్టు1 (సాక్ష్యం )
కోదాడ మండలంలోని ఎర్రవరం గ్రామంలో బాలఉగ్రనరసింహ స్వామి దేవాలయ అభివృద్ధికి ఎర్రవరం గ్రామం పి ఏ సి ఎస్ చైర్మన్ నలజాల





శ్రీనివాసరావు రాణి దంపతుల కుమార్తె పోపూరి జాహ్నవి ఆమె భర్త హేమంత్ పేరు మీదుగా వారి అత్త మామ పోపూరి సుబ్బారావు మణి చేతుల మీదుగా ఒక లక్ష రూపాయలను దేవాలయ కమిటీ చైర్మన్ జగన్నాథంకు శుక్రవారం విరాళంగా ఇచ్చారు. అమెరికాలో చదువుకున్న తన కుమార్తెకు బాల ఉగ్ర నరసింహ స్వామి ఆశీస్సులతో ఉద్యోగం లభించిన సందర్భంగా గుడి నిర్మాణానికి ఈ విరాళం అందించడం జరిగినది. ఈ సందర్భంగా పి ఎ సి ఎస్ చైర్మన్ నలజాల శ్రీనివాసరావు మాట్లాడుతూ మా గ్రామంలోని బాలవగ్ర నరసింహ స్వామి ఆలయ అభివృద్ధికి నిర్మాణానికి ఎల్లప్పుడూ కృషి చేస్తానని చెప్పారు. ఇట్టి కార్యక్రమంలో నలజాల గోవర్ధన్ జనార్దన్ రావు పాల్గొన్నారు.

## ఈనెల 3న కోదాడలో బోనాలు..

కోదాడ ఆగస్టు 1(సాక్ష్యం ):
కోదాడ పట్టణం లో ఆగస్ట్ 3వ తేదీన గ్రామ దేవత ముత్యాలమ్మ (బోనాల) పండగ సందర్భంగా శుక్రవారం సల్లగుడు కార్యక్రమం



నిర్వహించారు. శ్రావణ మాసం శుక్రవారం ఊరి పెద్ద కాపు వట్టివేళ్ళ రవీందర్ రెడ్డి ఇంటి వద్ద నుండీ కుమ్మరి, చాకలి, మాదిగ ల ఆధ్వర్యంలో సల్లగుడు ఎత్తడం జరిగింది. సల్లగుడు మూడు రోజుల పాటు పట్టణం లో తిరిగి భక్తిశ్రద్ధలతో భక్తులు ఇచ్చే నైవేద్యాన్ని అమ్మవారికి సమర్పించడం జరుగుతుంది. దీంతో పట్టణంలో పండుగ వాతావరణం సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో చలిగంటి రమణయ్య, చలిగంటి రాజయ్య, చలిగంటి రామారావు,చలిగంటి మురళి,ప్రసాద్, దామోదర్, రంగా, రమేష్, ఉపేందర్, ఎల్లయ్య, నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టు రఘు కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన మందక్రిష్ణ మాదిగ

కోదాడ ఆగస్టు 1 (సాక్ష్యం)
కోదాడ నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా మాజీ అధ్యక్షుడు, మాదిగ జర్నలిస్టుల యూనియన్ రాష్ట్ర నాయకులు పడిశాల రఘు ఇటీవలి





కాలంలో మృతి చెందగా, సూర్యాపేట జిల్లా మాదిగ జర్నలిస్టులు 50వేల రూపాయలను ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ చేతుల మీదుగా రఘు భార్య పడిశాల మౌనికాకు 50వేల రూపాయల ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఎంజెఎఫ్ కోదాడ నియోజకవర్గ అధ్యక్షులు చెరుకుపల్లి శ్రీకాంత్ సారధ్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మంద క్రిష్ణ మాదిగ మాట్లాడుతూ.. ఏ బి సి డి వర్గీకరణ కోసం పోరాడిన పడిశాల రఘును ఎమ్మార్పీఎస్ ఎప్పుడు గుర్తుపెట్టుకుంటుందని రఘు కుటుంబానికి ఎమ్మార్పీఎస్ అండదండలు ఉంటాయని ఈ సందర్భంగా తెలిపారు. రఘు భార్య మౌనికను ఆదుకునేందుకు ప్రభుత్వంతో మాట్లాడతా అంటూ హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో.. ఎం జె ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు రమేష్ ఎం జె ఎఫ్ రాష్ట్ర నాయకులు బంక వెంకటరత్నం జిల్లా నాయకులు తోటపల్లి నాగరాజు, హుజూర్నగర్ నియోజకవర్గం ఇంచార్జ్ కోదాడ నియోజకవర్గ ఎం జె ఎఫ్ ఉపాధ్యక్షులు చీమ చంద్రశేఖర్, ఏపూరి సునీల్, బయ్యారపు రవీంద్ర, రాకేష్ ,ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# రిజిస్ట్రేషన్ సేవలు మరింత పారదర్శకం

### ఆటో మ్యుటేషన్ పక్రియకు శ్రీకారం: ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్

విజయవాడ,ఆగస్ట్1(సాక్ష్యం):
ఆటో మ్యుటేషన్ పక్రియకు శ్రీకారంచుట్టడం ద్వారా రిజిస్ట్రేషన్ సేవలు మరింత పారదర్శకమయ్యాయని.. ఇదో విప్లవాత్మకమైన మార్పు అని, కొత్త విధానంలో ఒకేరోజు ఒకే చోట చాలా తక్కువ సమయంలో రిజిస్ట్రేషన్‌తో పాటే తక్షణ మ్యుటేషన్ జరుగుతుందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. రాష్ట్రంలోని 17 మునిసిపల్ కార్పొరేషన్ల పరిధిలో శుక్రవారం ఆటో మ్యుటేషన్ సేవలు ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో కలెక్టర్ డా. జి.లక్ష్మిశ, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్‌ఎంతో కలిసి నగరంలోని గాంధీనగర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ సమయంలోనే మ్యుటేషన్ అవుతున్న పక్రియను పరిశీలించారు. నగరంలోని చిట్టినగర్‌కు చెందిన నంబూరు సామ్రాజ్యలక్ష్మి కొనుగోలు చేసిన రెసిడెన్షియల్ ఆస్తి రిజిస్ట్రేషన్, ఆటో మ్యుటేషన్ పక్రియను స్టెప్ 1 మొదలు స్టెప్ 7 వరకు చివరగా మ్యుటేషన్ సర్టిఫికేట్ జనరేట్ అయినంత వరకు పక్రియను పరిశీలించారు. ఇదంతా అరగంటలోనే పూర్తికావడంతో ఇరు పార్టీలు ప్రభుత్వ సేవల్లో వేగంపై ఆనందం వ్యక్తం చేశాయి. కలెక్టర్ లక్ష్మిశ, కమిషనర్ ధ్యానచంద్రలు లబ్ధిదారుకు మ్యుటేషన్ సర్టిఫికేట్ అందజేశారు. అనంతరం కలెక్టర్ లక్ష్మిశ మీడియాతో మాట్లాడుతూ ఆస్తి రిజిస్ట్రేషన్ తర్వాత మునిసిపల్ రికార్డుల్లో యజమాని పేరు మారాలంటే రిజిస్ట్రేషన్ పూర్తయిన తర్వాత డాక్యుమెంట్లతో మునిసిపల్ కార్యాలయానికి వెళ్లి దరఖాస్తు చేసుకోవడం, అక్కడ ఆ పక్రియ పూర్తికి కూడా కొంత సమయం పట్టడం జరుగుతుండేదని.. ఇప్పుడు ప్రభుత్వం తెచ్చిన ఆటో మ్యుటేషన్ వల్ల ఆస్తి రిజిస్ట్రేషన్ సమయంలోనే మ్యుటేషన్ కూడా పూర్తవుతుందని.. మునిసిపల్ డేటా బేస్‌లో ఆటోమేటిక్‌గా యజమాని పేరు మారిపోతుందని వివరించారు. ఆటో మ్యుటేషన్ వల్ల ప్రజలకు సమయం, డబ్బు ఆదా అవుతుందని, రిజిస్ట్రేషన్ కార్యాలయంలోనే మ్యుటేషన్ జరిగిపోతుందన్నారు. డాక్యుమెంటేషన్ వర్క్ తగ్గడమే కాకుండా అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో సేవలందుతాయన్నారు. రిజిస్ట్రేషన్, మునిసిపల్ డిపార్టుమెంట్ల డేటాబేస్ అనుసంధానంతో సరళీకృత సేవలు లభిస్తాయన్నారు. సేవలపై ప్రజలకు విశ్వాసాన్ని, సంతృప్తి స్థాయిని పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషికి ఆటోమ్యుటేషన్ మంచి ఉదాహరణ అని.. ఈ విధానాన్ని అందుబాటు-లో ఉంచిన గౌరవ ముఖ్యమంత్రికి ప్రజల తరఫున ధన్యవాదాలు తెలియజేస్తున్నానని, రిజిస్ట్రార్ కార్యాలయాల అధికారులు, సిబ్బందికి అభినందనలు తెలియజేస్తున్నట్లు- కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. ఆటో మ్యుటేషన్ అనేది పట్టణ డిజిటల్ పాలనలో కీలక మైలురాయి అని.. మ్యుటేషన్ కోసం మునిసిపల్ కార్యాలయానికిగానీ వార్డు సచివాలయానికిగానీ వెళ్లాల్సిన అవసరం లేకుండానే రిజిస్ట్రార్ కార్యాలయంలోనే మ్యుటేషన్ పూర్తవుతుందని మునిసిపల్ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. దీనివల్ల రిజిస్ట్రార్ కార్యాలయంలోనే మునిసిపల్ డేటా బేస్‌లో పేరు నమోద వుతుందని పేర్కొన్నారు. విజయవాడ అర్బన్ పరిధిలోని నాలుగు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లోనూ ఈ పక్రియ ప్రారంభమైందని తెలిపారు. 64 డివిజన్ల ప్రజలు అవగాహన పెంచుకొని, సద్వినియోగం చేసుకోవాలని ధ్యానచంద్ర కోరారు. కార్యక్రమంలో రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ డిప్యూటీ- ఇన్‌స్పెక్టర్ జనరల్ ఎ.రవీంద్రనాథ్, జిల్లా రిజిస్ట్రార్ పీవీవీ దుర్గాప్రసాద్, సబ్ రిజిస్ట్రార్లు ఎండీ ఆరిఫ్, కె.వెంకటేశ్వరరావు, కార్యాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# తెలంగాణలో రేషన్ కార్డుల పండుగ

### ఒక్కో నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మల ఇళ్లు
### వీటిపై బిఆర్‌ఎస్ నేతలో చర్చకు సిద్ధం
### మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి

హైదరాబాద్,ఆగస్ట్1(సాక్ష్యం):
తెలంగాణలో ఇప్పుడు రేషన్ కార్డుల పండుగ జరుగుతోందని మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఒక్కొక్క కార్డులు ఉంటే 2లక్షల మందికి సన్నబియ్యం అందజేస్తున్నామని ప్రకటించారు. అభివృద్ధి పనుల్లో తమ ప్రభుత్వం రాజకీయం చేయదని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. శుక్రవారం




నియోజకవర్గానికి 3,500 డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు, ఉచిత బస్సులు, సన్న బియ్యం, 200 యూనిట్ల ఉచిత కరెంట్, 60 వేల ఉద్యోగాలు ఇచ్చామని సంతోషం వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోనూ 3,500 ఇళ్లు ఇస్తామని హామీ ఇచ్చారు. అలాగే కొత్తగా 5500 రేషన్ కార్డులు ఇస్తున్నామని నొక్కిచెప్పారు. ఈ విషయంపై బీఆర్‌ఎస్ నేతలు చర్చకు సిద్ధమా అని మంత్రి పొన్నం ప్రభాకర్ సవాల్ విసిరారు. రేషన్ కార్డుల్లో అర్హులు ఉంటే లబ్ధిదారులందరికీ అందజేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారు. రేషన్ కార్డుల్లో 2,30,000 మంది నూతన పేర్లు చేర్చామని చెప్పుకొచ్చారు. రేషన్ కార్డులు రాని పేదలు దరఖాస్తు చేసుకుంటే పార్టీలకు అతీతంగా అందజేస్తామని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో రోడ్లు, విద్యుత్, ఇతర సమస్యలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరిష్కరిస్తున్నామని వెల్లడించారు. 56941 రేషన్ జూబ్లీహిల్స్ నియోజకవర్గం రేషన్ కార్డుల పంపిణీని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. స్థానిక ఫంక్షన్ హాల్లో ఏర్పాటు-చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హరిచందన, కార్పొరేటర్లు సీఎన్ రెడ్డి, దేదీప్య, రాజ్‌కుమార్ పటేల్ తదితరులతో కలిసి లబ్ధిదారులకు రేషన్ కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. 11 ఏళ్ల తర్వాత తొలిసారిగా ప్రజాపాలన అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ కార్డులను అందజేసిందని ప్రకటించారు గత కేసీఆర్ ప్రభుత్వం పేదలకు ఎలాంటి సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించలేదని.. తమ ప్రభుత్వంలో రేషన్ కార్డుల కోసం ప్రజల ఎదురుచూపులకు తెరపడిందని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ఈ సభలో వెంగళరావు నగర్ డివిజన్ కార్పొరేటర్ దేదీప్య మాట్లాడుతూ.. గత కేసీఆర్ ప్రభుత్వాన్ని విమర్శించడం సరికాదని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృతంలోని తెలంగాణ ప్రభుత్వం సుమారు 6 లక్షల పై చిలుకు కార్డులను అందజేశామని తెలిపారు. దేదీప్య మాట్లాడుతుండగా మంత్రి పొన్నం ప్రభాకర్ అడ్డు తగిలారు. అప్పుడు మీ ప్రభుత్వం చేసిన ప్రతి విషయం ప్రజలు గమనించారని అన్నారు. అనంతరం దేదీప్య మాట్లాడిన తర్వాత ఆక్వా చైర్మన్ రాఘవరెడ్డి గత కేసీఆర్ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. ఆ సమయంలో దేదీప్య మాట్లాడేందుకు ప్రయత్నించగా చాల్లే అమ్మ కూర్చో అంటూ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు. పేదలకు నిజమైన సేవ చేసే పార్టీ కాంగ్రెస్ అని ఉద్ఘాటించారు.
గతంలో ఎన్నడూ లేనివిధంగా తెలంగాణలో భారీ సంఖ్యలో రేషన్ కార్డులను తమ ప్రభుత్వం అందజేస్తోందని ఆక్వా చైర్మన్ రాఘవరెడ్డి పేర్కొన్నారు. ఈ సమావేశం అనంతరం వెంగళరావు నగర్ డివిజన్ కార్పొరేటర్ దేదీప్య మీడియాతో మాట్లాడారు. రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని రాజకీయ సభగా నిర్వహించారని ఆవేదన వ్యక్తం చేశారు. నియోజకవర్గానికి సంబంధం లేని వ్యక్తులను సభపై కూర్చోబెట్టారని మండిపడ్డారు. గత కేసీఆర్ ప్రభుత్వాన్ని విమర్శించడం తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు చేసిందేమీ లేదని విమర్శించారు. ఆరు గ్యారెంటీ-లు ఇస్తామని గద్దెనెక్కిన రేవంత్ ప్రభుత్వం ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడంలో విఫలమైందని ధ్వజమెత్తారు కార్పొరేటర్ దేదీప్య. ఉచిత కరెంటు-, గ్యాస్ పథకం సరిగా అమలు కావడం లేదని కార్పొరేటర్ దేదీప్య విమర్శించారు. ఇప్పటికైనా గత ప్రభుత్వాలను విమర్శించడం మాని ప్రజలకు ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలని సూచించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికలో దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ కుటుంబంలో కేసీఆర్ ఎవరికీ సీటు-కేటాయించిన బీఆర్‌ఎస్ శ్రేణులంతా కలిసి పనిచేస్తామని ఉద్ఘాటించారు. ఉప ఎన్నికలో సీటు-ఆశిస్తున్నారా అని మీడియా ప్రతినిధులు అడిగిన సమాధానానికి బదులుగా పార్టీ సీటు- కేటాయిస్తే బరిలో ఉండేందుకు తాను సిద్ధమని ప్రకటించారు. అదే సమయంలో పార్టీ తరఫున ఎవరికీ సీటు-కేటాయించిన పార్టీ గెలుపు కోసం కృషి చేస్తానని దేదీప్య పేర్కొన్నారు.

## నేను ఏ తప్పు చేయలేదు

### పోలీసుల విచారణలో నమ్రత
### సృష్టి కేసులో కస్టడీ, విచారణ

హైదరాబాద్,ఆగస్ట్1(సాక్ష్యం):
తెలుగు రాష్ట్రాల్లోసంచలనం సృష్టించిన సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. శుక్రవారం డాక్టర్ నమ్రతను పోలీసులు కస్టడీకి తీసుకున్నారు. సృష్టి కేసు వ్యవహారంలో తొలిరోజు కస్టడీలో భాగంగా డాక్టర్ నమ్రతను పోలీసులు విచారించారు. సుమారు ఐదు గంటలుగా నమ్రతకు గోపాలపురం పోలీసులు ప్రశ్నలు సంధించారు. నార్త్ జోన్ డీసీపీ కార్యాలయంలో విచారణ కొనసాగుతోంది. అయితే.. చైల్డ్ ట్రాఫికింగ్‌పై అడిగిన ప్రశ్నలకు నమ్రత నోరు మెదపడం లేదని సమాచారం. ఎటువంటి తప్పు చేయలేదంటూ సమాధానం చెబుతున్నట్లు తెలుస్తోంది. తాను ఎవరినీ బెదిరించలేదని, మోసం చేయలేదని పేర్కొంది. నిజనిజాలు త్వరలోనే బయటపడుతాయని పోలీసులతో నమ్రత చెప్పినట్లు- తెలుస్తోంది. నమ్రత ఏజెంట్లు, ఆశా వర్కర్ల పాత్రపైనా పోలీసులు ఆరా తీస్తున్నారు. ఒక్కొక్క దంపతుల వద్ద ఎంత పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేశారని ప్రశ్నిస్తున్నారు. విజయవాడ, వైజాగ్, హైదరాబాద్ సృష్టి ఫెర్టిలిటీ-బ్రాంచీలపై వివరాలు సేకరిస్తున్నారు. ఇప్పటివరకూ ఎంతమంది తల్లిదండ్రులకు పిల్లలను సరోగసి పేరుతో విక్రయాలు జరిపారు..? న్యాయవాది వృత్తి పేరుతో కొడుకు జయంత్ కృష్ణ బాధితులను బెదిరించడంపై పోలీసులు ప్రశ్నిస్తున్నారు. ఫెర్టిలిటీ సెంటర్లో నమోదు చేసుకున్న తల్లిదండ్రుల వివరాలపైనా ఆరా తీస్తున్నారు. ఎలాంటి పశ్చాతాపం లేకుండా పిల్లలను దత్తతకు అరేంజ్ చేశామని బహిరంగంగానే నమ్రత చెబుతున్నట్లు-సమాచారం. హైదరాబాద్‌లోని చంచల్‌గూడ జైలో ఖైదీగా ఉన్న డాక్టర్ నమ్రతను శుక్రవారం పోలీసులు కస్టడీకి తీసుకున్నారు. ఐదు రోజులపాటు- నమ్రతను గోపాలపురం పోలీసులు విచారించనున్నారు. నమ్రతపై హ్యూమన్ ట్రాఫికింగ్‌తోపాటు-పలు కేసులు నమోదు అయ్యాయి. పిల్లలు లేని దంపతులను టార్గెట్‌గా చేసుకుని భారీ మొత్తంలో డబ్బులు వసూలు చేసినట్లు గుర్తించారు. సృష్టి ఫెర్టిలిటీ- సెంటర్లో సరోగసి మాటు-న శిశువుల విక్రయాలు, అలాగే ఇతరుల స్పర్మ్ తో పిల్లలు పుట్టేలా చేశారనే ఆరోపణలపై డాక్టర్ నమ్రతను పోలీసులు అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే.

## సిఎం రేవంత్‌పై కేసు కోట్టివేత

హైదరాబాద్,ఆగస్ట్1(సాక్ష్యం): ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది.



భాజపా ఫిర్యాదుతో రేవంత్‌రెడ్డిపై నమోదైన కేసును ఉన్నత న్యాయస్థానం కొట్టివేసింది. గతేడాది మే 4న కొత్తగూడెంలో జరిగిన సభలో సీఎం ప్రసంగం వల్ల భాజపా పరువుకు భంగం కలిగిందని ఆ పార్టీ నేత కాసం వెంకటేశ్వర్లు ఫిర్యాదు చేశారు. భాజపా రిజర్వేషన్లు రద్దు చేస్తుందని అన్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ప్రజాప్రతినిధుల కోర్టు విచారిస్తున్న ఈ కేసును కొట్టివేయాలని రేవంత్‌రెడ్డి పిటిషన్ దాఖలు చేయగా.. విచారణ జరిపిన హైకోర్టు ఇవాళ ఆదేశాలు జారీ చేసింది.

## బిహార్ ముసాయిదా ఓటరు జాబితా విడుదల

### సవరణకు సెప్టెంబర్ 1వరకు గడువు విధింపు

న్యూఢిల్లీ,ఆగస్ట్1(సాక్ష్యం):
బిహార్ అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి ముసాయిదా ఓటరు జాబితాను ఎలక్షన్ కమిషన్ (ఈసీ) విడుదల చేసింది. ఈ జాబితాలో సవరణలకు సెప్టెంబర్ 1 వరకు గడువు విధించింది. అర్హులైన వ్యక్తుల పేర్లను జాబితాలో చేర్చడానికి, అనర్హుల పేర్లను తొలగించడానికి పౌరులు, రాజకీయ పార్టీలు ఈలోగా ప్రతిపాదనలు చేయవచ్చని తెలిపింది. ముసాయిదా జాబితాను గుర్తింపు పొందిన పార్టీలకు అందజేయనున్నట్లు అధికారులు తెలిపారు. నెల పాటు సాగిన ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ పూర్తవటంతో ఈసీ ముసాయిదా ఓటరు జాబితాను విడుదల చేసింది. బిహార్‌లో అసెంబ్లీ ఎన్నికలకు సిద్ధమవుతున్న కేంద్ర ఎన్నికల సంఘం, ఆ రాష్ట్రంలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్‌ఐఆర్)ను చేపట్టిన సంగతి తెలిసిందే. ఆ ప్రక్రియ అనంతరం తాజాగా ఓటరు ముసాయిదా జాబితాను విడుదల చేసింది. అయితే ప్రస్తుతానికి ఈ ముసాయిదా జాబితాలో చేర్చిన వివరాలు ఇంకా వెబ్‌సైట్‌లో పూర్తిగా అందుబాటులోకి రాలేదు. కానీ ఈసీ వెబ్‌సైట్‌లో ఓటర్లు తమ పేర్లను చెక్



చేసుకోవచ్చని అధికారులు వెల్లడించారు. మధ్యాహ్నం 3 గంటల నుంచి సాధారణ ఓటర్లు కూడా ఈ జాబితాను చూడవచ్చని ఎలక్షన్ కమిషన్ వెల్లడించింది. ఎస్‌ఐఆర్ మొదలుకాక ముందు బిహార్‌లో 7.93 కోట్ల మంది రిజిస్టర్డ్ ఓటర్లు ఉన్నారు. అయితే ప్రస్తుతం విడుదల చేసిన ముసాయిదా ఓటరు జాబితాలో ఎంత మంది ఓటర్లు ఉన్నారో ఇంకా తెలియరాలేదు. వాస్తవానికి అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఈ సవరణ చేపట్టగా, కీలక విషయాలు బయటపడ్డాయి. బిహార్‌లో 52 లక్షల మంది ఓటర్లు సంబంధిత చిరునామాల్లో లేరని తెలిసింది. రాష్ట్రంలో ఏకంగా 18 లక్షల మంది ఓటర్లు చనిపోగా, 26 లక్షల మంది ఇతర నియోజకవర్గాలకు మారినట్లు ఎలక్షన్ కమిషన్ తెలిపింది. మరో 7 లక్షల మంది ఓటర్లు 2 చోట్ల ఓటు నమోదు చేసుకున్నట్లు అధికారుల పరిశీలనలో తెలిసింది. అయితే, ఈ సమగ్ర సవరణను కాంగ్రెస్ సహా విపక్షాలు అన్నీ తీవ్రంగా ఖండించాయి. ఉద్దేశపూర్వకంగానే ఓటర్లను తొలగిస్తున్నారని ఆరోపిస్తున్నాయి. అంతేకాదు దీనిపై సుప్రీంకోర్టును కూడా ఆశ్రయించాయి. ప్రస్తుతం ఈ వ్యవహారం దేశ అత్యున్నత న్యాయస్థానం వద్ద పెండింగ్‌లో ఉన్న విషయం తెలిసిందే.

# ప్రజ్వల్ రేవణ్ణ రేపిస్టే

### బెంగళూరు ప్రజాప్రతినిధుల న్యాయస్థానం తీర్పు
### నేడు శిక్షను ఖరారు చేయనున్న ప్రత్యేక కోర్టు

బెంగళూరు,ఆగస్ట్1(సాక్ష్యం):
అత్యాచారం కేసులో జేడీఎస్ అధినేత దేవెగౌడ మనవడు, హసన్ మాజీ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణను న్యాయస్థానం దోషిగా తేల్చింది. పనిమనిషిపై లైంగిక దాడి చేసిన కేసులో రేవణ్ణను దోషిగా నిర్ధారిస్తూ శుక్రవారం బెంగళూరు ప్రజాప్రతినిధుల న్యాయస్థానం తీర్పు వెల్లడించింది. దీనిపై ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి జస్టిస్ సంతోష్ గజానన్ భట్ శనివారం శిక్షను ఖరారు చేయనున్నారు. అయితే, ఈ తీర్పు వినగానే ప్రజ్వల్ కోర్టు గదిలోనే కంటతడి పెట్టుకున్నాడు. 2021లో ఆయన ఫామ్‌హౌజ్‌లో ప్రజ్వల్, తనపై రెండు సార్లు అత్యాచారం చేసినట్లు బాధితురాలు పోలీసులు ఆశ్రయించారు. ఆ ఘటనను ప్రజ్వల్ తన మొబైల్‌లో వీడియో తీసినట్లు ఆమె ఆరోపించింది. ప్రజ్వల్ తల్లిదండ్రులు తనను అపహరించి బెదిరించారని కూడా ఆమె ఆరోపించింది. తాము ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేయగానే తన తండ్రిని ఉద్యోగం నుంచి తొలగించారని వాపోయింది. తన నివాసంలో పనిచేసే మహిళలను ప్రజ్వల్ వేధింపులకు గురిచేశాడని తెలిపింది. ప్రజ్వల్ బాధితుల్లో ఎంతో మంది మహిళలు ఉన్నారని ఆమె ఆవేదన వ్యక్తం



చేసింది. ప్రజ్వల్ బాధితుల్లో ఎంతో మంది మహిళలు ఉన్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది. దీనిపై ప్రత్యేక బృందం దర్యాప్తు చేసి 2వేల పేజీల ఛార్జిషీట్‌తో పాటు విచారణలో భాగంగా 123 ఆధారాలను సేకరించింది. ఈ కేసులో 14 నెలలుగా జ్యూడీషియల్ కస్టడీలో ఉన్న ప్రజ్వల్‌ను తాజాగా న్యాయస్థానం దోషిగా తేల్చింది.అంతకుముందు 2024 లోక్‌సభ ఎన్నికల సమయంలో జేడీఎస్ పార్టీ అప్పటి ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణకు చెందినవిగా భావిస్తున్న అశ్లీల వీడియోలు వైరల్‌గా మారాయి. ఈ కేసులో ఎంపీ ప్రజ్వల్‌తో పాటు ఆయన తండ్రి రేవణ్ణపై కూడా లైంగిక వేధింపులు, దాడులకు సంబంధించిన అనేక ఆరోపణలు వచ్చాయి. ఈ క్రమంలోనే ప్రజ్వల్‌ను అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ ఓ మహిళ హొళెనరసిపుర్ ఠాణాలో ఫిర్యాదు చేసింది. దీంతో పోలీసులు ఎఫ్‌ఐఆర్ నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టగా, అనంతరం కర్ణాటక ప్రభుత్వం కూడా ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేసింది. ఈలోగా ప్రజ్వల్ రేవణ్ణ దేశం వదిలి జర్మనీకి పారిపోయారు. తరువాత జరిగిన పరిణామాలతో చివరికి ఆయన బెంగళూరుకు రాగానే పోలీసులు ఆయనను అరెస్ట్ చేశారు.

## కోదాడలో ముత్యాలమ్మ పండుగకు మాజీ సర్పంచ్ ఎర్నేని ఆధ్వర్యంలో ఘనంగా ఏర్పాట్లు

కోదాడ ఆగస్టు 1 (సాక్ష్యం)

కోదాడ పట్టణంలో ఆగస్టు మూడో తేదీ ఆదివారం సాంప్రదాయపరంగా జరగనున్న ముత్యాలమ్మ పండుగకు మాజీ సర్పంచ్ ఆధ్వర్యంలో ముమ్మరంగా ఏర్పాట్లు నిర్వహిస్తున్నారు.





అమ్మవారికి పూజలు చేసేందుకు ఎడ్లబండ్లను ముస్తాబు చేసి సిద్ధం చేస్తున్నారు ముత్యాలమ్మ పండుగకు ముఖ్యఅతిథిగా హాజరుకావాలని ఎమ్మెల్యే పద్మావతినీ ఎర్నేని శుక్రవారం కోదాడ పట్టణంలో ఆహ్వానించారు ముత్యాలమ్మ పండుగ తెలంగాణ ప్రజల సంస్కృతిలో భాగమన్నారు గ్రామ ప్రజలు మహమ్మారుల నుండి సుభిక్షంగా ఉండేందుకు పాడి పంటలు కలిగి ప్రజలు సుఖసంతోషాలతో ఉండేందుకు అనాదిగా నిర్వహిస్తున్న ముత్యాలమ్మ పండుగలో కోదాడ పట్టణ ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు ముందస్తుగా పట్టణ ప్రజలకు ముత్యాలమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## కనకదుర్గ అమ్మవారికి పుష్పాభిషేకం

చిట్యాల ఆగస్ట్ 02బీ(సాక్ష్యం):

చిట్యాల పట్టణంలోని శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవస్థానంలో శ్రావణమాసం రెండవ శుక్రవారం పురస్కరించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ మారగోని ఆంజనేయులు గౌడ్ ఆధ్వర్యంలో విశేషంగా వివిధ



రకాల పూలతో అమ్మవారికి పుష్పాభిషేకం ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు గంజి వెంకటేశం,బుద్ధ విమల కృష్ణమూర్తి,రుద్రారపు లింగయ్య, జిట్టా సాయిలు, వేలుపల్లి వెంకటేశ్వర్లు,బొబ్బల పాండు రెడ్డి,శివకోటి యాదగిరి, బొబ్బల రామ్ రెడ్డి,బుస్సా శ్రీను, బాదం బిక్షపతి,బోడ స్వామి,జిట్ట మల్లేష్, మూడ వేణు,వెంకటాద్రి, వేణుమాధవ్ మహిళా భక్తులు పందిరి గీత,వేలుపల్లి సంధ్యారాణి, వాస రాధ, దోర్నాల మంజుల, మండడి హేమలత, సిహెచ్ సుజాత,మండడి మంజుల,ఎం కవిత,వేలుపల్లి నాగమ్మ,ఎం సుజాత,కుమ్మర దేవి,ఎం అరుణ, ఎం పుష్పలత,జి రజిత,శివకోటి లక్ష్మీ, బోనాల పద్మ,బసు లక్ష్మి, శివకోటి లలిత తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వరలక్ష్మి వ్రతాలు

కోదాడ ఆగస్టు1( సాక్ష్యం):

కోదాడ మండల పరిధిలోని నల్లబండగూడెం సాయిబాబా మందిరం ఆవరణలో శుక్రవారం ఘనంగా వరలక్ష్మి వ్రతాలు నిర్వహించారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు



జరిగిన సామూహిక వరలక్ష్మి వ్రతాల్లో మహిళలు అధిక సంఖ్యలో హాజరయ్యారు. వ్రతాల అనంతరం భక్తులకు అన్నదానం ఏర్పాటుచేశారు. ఆలయ చైర్మన్ నల్లపాటి నరసింహారావు, అర్చకుడు సాయి శర్మ, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా పులిమామిడి నవీన్ గుప్తా జన్మదిన వేడుకలు.!!

సాక్ష్యం న్యూస్ ,శివంపేట:

శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్త జన్మదిన సందర్భంగా పిఎన్జి యువసేన ఆధ్వర్యంలో గజమాలతో స్వాగతం పలుకుతూ పులిమామిడి నవీన్ గుప్తకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయకులు , కార్యకర్తలు భారీ ఎత్తున జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు.



## మాజీ ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలను ఖండించిన మాజీ సర్పంచ్ దేశబోయిన మల్లమ్మ

చిట్యాలఆగస్ట్ 01(సాక్ష్యం):

నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య గతంలో అదికారంలో ఉన్నప్పడు చేసిన అరచకాలు,అక్రమాలు ప్రజలందరికీ తెలుసనీ మాజీ సర్పంచ్ దేశబోయిన మల్లమ్మ,గ్రామ శాఖ అధ్యక్షుడు సుర్కంటి సత్తిరెడ్డి లు అన్నారు.చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ ఆద్వర్యంలో శుక్రవారం నాడు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ యూరియా అక్రమ దందా వ్యవహారంలో తల దూర్చిన మాజీ ఎమ్మెల్యే వెలిమినేడు పిఎసిఎస్ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి ని ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలు చేయడం సరైనా పద్దతి కాదు మాజీ ఎమ్మెల్యే దిగజారి పోయి మాట్లాడుతున్నాడు అవాస్తవలు ప్రచారం చేస్తున్నాడు.ఈ కేసులో ముఠా ను పోలీసులు పట్టుకున్నారని రైతుల పేరుమీద యూరియా తీసుకెళ్లి దందా చేస్తున్నట్టు విచారణ లో తేలింది.కానీ ఈ విషయం లో చైర్మన్ రఘుమారెడ్డి ఎలాంటి సంబంధం లేదన్నారు. పోయిన ఎన్నికల్లో



మాజీ ఎమ్మెల్యే ను ప్రజలు ఛీ కొడితే వెలిమినేడు లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్ధి వేముల వీరేశం కి వచ్చిన మెజారిటీ కంటే కూడా నీకు తక్కువ ఓట్లు పడ్డాయని ఎద్దేవా చేసారు,ఇకనైనా నిజాలు తెలుసుకుని మాట్లాడాలని లేకపోతే ప్రజలు మరో మారు బుద్ధి చెబుతారని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి చిర్రగోని శ్రీశైలం యాదవ్,మాజీ వార్డు సభ్యులు కాటం సత్తయ్య యాదవ్,అంతటి రాజు గౌడ్,కూరాకుల సురేష్,అంశాల శ్రవణ్,వట్టిపల్లి మల్లేష్,దొండ యాదయ్య,గోలి బిక్షమయ్య,ముదుపు యాదిరెడ్డి,తాటికొండ బిక్షమయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ ఆటో డ్రైవర్స్ దినోత్సవ వేడుకలు

ఖానాపురం ఆగస్టు1 (సాక్ష్యం న్యూస్ ) :

ప్రపంచ ఆటో డ్రైవర్స్ దినోత్సవం



సందర్భంగా ఖానాపురం మండల కేంద్రంలోని రెండవ బస్టాండ్ సమీపంలోని గణేష్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శాఖమూరి హరిబాబు, నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల జగన్మోహన్ రెడ్డి ఆటో యూనియన్ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి ప్రపంచ ఆటో డ్రైవర్స్ దినోత్సవం వేడుకలు నిర్వహించారు. గణేష్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో రెండవ బస్టాండ్ నుంచి హనుమాన్ బస్టాండ్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా గణేష్ ఆటో యూనియన్ అధ్యక్షుడు ఏకాంబరం మాట్లాడుతూ ఆటో డ్రైవర్లకు మొదటి ప్రాధాన్యతగా ఇందిరమ్మ ఇండ్ల పథకం వర్తింప జేయాలన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో ఆటో డ్రైవర్ల కు ఉపాధి దెబ్బతిందన్నారు. ఆటో డ్రైవర్లకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, నెల నెల కు ఆసరా ఫించన్ లా డ్రైవర్లకు నగదు ప్రభుత్వం చెల్లించాలని కోరారు.




ఈకార్యక్రమంలో ఆటో యూనియన్ అధ్యక్షుడు మాయల ఏకాంబరం, గౌరవ అధ్యక్షుడు రంగు కుమార్, ఉపాధ్యక్షుడు గాలిప్ పాషా, ప్రధాన కార్యదర్శి దేవులపల్లి నరసింహారావు, కమిటీ సభ్యులు మడత బిక్షపతి, పెరమండ్ల కార్తీక్, ఎస్ కే మున్నీర్ పాషా, కందిక రాంబాబు, మర్రి సురేష్ , నాగరాజు, సురేష్, వెంకన్న, శ్రీను , తదితరులు పాల్గొన్నారు.

## దైవ, ప్రజాసేవకులు పత్తి సమ్మయ్య కు ఘనంగా సన్మానం

సాక్ష్యం న్యూస్, ఆగస్టు 01,
తొర్రూరు ప్రతినిధి:

మహబూబాబాద్ జిల్లా డోర్నకల్




నియోజకవర్గం దంతాలపల్లి మండలం దాట్ల మారుమూల గ్రామానికి చెందిన పత్తి పుల్లయ్య - ఎంకమ్మ ల ప్రథమ పుత్రుడిగా జన్మించి అంచలంచెలుగా ఎదుగుతూ.. దైవ, సమాజ సేవకై కంకణం కట్టుకున్నారు పత్తి సమ్మయ్య. ఎన్నో సేవా కార్యక్రమాలలో పాలుపంచుకుంటూ గ్రామ అభివృద్ధికై తనవంతుగా సహాయసహకారాలు అందిస్తూ ముందడుగువేస్తున్నారు. అదేవిధంగా ఇటీవల కాలంలో తాను తొర్రూరు పట్టణంలోని (పాటిమీద శివాలయం) తన సొంత ఖర్చులతో పార్వతి సమేత రామలింగేశ్వర స్వామి శివాలయాన్ని పున:నిర్మాణం చేసి, తానే వేధ పండితులతో హోమ , యాగాలతో అతిరథ మహానుబావులను,శివభక్తుల, పెద్దల సమక్షంలో ఆలయాన్ని ప్రారంభించడం జరిగింది.కావున తన సేవను గుర్తించి జంగమేశ్వర శివస్వామి కమిటీ వారు ముందుకువచ్చి పత్తి సమ్మయ్య - చిలకమ్మ ఆదర్శ దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో టేకు సమ్మయ్య, అల్లం వెంకన్న, పస్తం సాంబ, నర్కుటి జంప, నర్కుటి అనిల్, భూతం మద్దయ్య, నర్కుటి బద్రి, అల్లం దుర్గా, భూతం భరత్, భూతం లింగయ్య పస్తం ఉప్పలయ్య, టేకు రమేష్ , పస్తం ప్రసాద్, తూర్పాటి శివ గోపాల్, కడ వంచి భాష, అల్లం రాకేష్, గంధం సంతోష్, మరియు కుల పెద్దలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చేనేత మరమగ్గాలకు ఉచిత విద్యుత్

### ఇచ్చిన హామీ మేరకు చంద్రబాబు ఆమోదం

కడప,ఆగస్ట్1(సాక్ష్యం):

చేనేతలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శుభవార్త తెలిపింది. శుక్రవారం ఆగస్టు1 నుంచే ఉచిత విద్యుత్ అమలుకు ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశం ఇచ్చారు. మగ్గాలకు 200 యూనిట్లు-, మర మగ్గాలకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నట్లు ప్రకటించారు. నేతన్నల ఉచిత విద్యుత్‌కు రూ.125 కోట్ల వ్యయాన్ని ఏపీ ప్రభుత్వం ఖర్చు చేయనుంది. అయితే, 50 వేల మగ్గాలు, 15 వేల మర మగ్గాలు కలిగిన కుటుంబాలకు ఉచిత విద్యుత్ ద్వారా లబ్ధి చేకూరనుంది. చేనేతలకు ఇచ్చిన ఎన్నికల హామీని సీఎం చంద్రబాబు దృష్టికిమంత్రి సవిత తీసుకెళ్లారు. జాతీయ చేనేత దినోత్సవానికి వారం ముందుగానే ఉచిత విద్యుత్ పథకం అమలుకు సీఎం చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు. చేనేతలకు ఇచ్చిన ఎన్నికల హామీని నెరవేర్చడంపై సీఎం చంద్రబాబుకు మంత్రి సవిత ధన్యవాదాలు తెలిపారు. కడప జిల్లాలోని జమ్మలమడుగులో శుక్రవారం సీఎం చంద్రబాబు పర్యటించారు. ఈ సందర్భంగా చేనేతల ఉచిత విద్యుత్ అమలుపై సీఎం చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు. మరోవైపు,



వైసీపీ ప్రభుత్వం నిలిపివేసిన రాజధాని రైతు కూలీ పెన్షన్లను కూటమి ప్రభుత్వం తిరిగి మంజూరు చేసింది. ఈ సందర్భంగా కృష్ణయపాలెం గ్రామంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్ చిత్రపటాలకు రాజధాని రైతులు పాలాభిషేకం చేశారు. గత వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాజధాని రైతు కూలీ పెన్షన్లను నిలిపివేసింది. రాజధాని ప్రాంత రైతు కూలీలకు పెన్షన్లు మంజూరైన నేపథ్యంలో హర్షం వ్యక్తం చేశారు కూలీలు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పెన్షన్లను యథావిధిగా కొనసాగిస్తామని ఎన్నికల ప్రచారంలో చంద్రబాబు హామీ ఇచ్చారు. ఇచ్చిన మాటకు చంద్రబాబు కట్టుబడి పెన్షన్లను మంజూరు చేయటం పట్ల రాజధాని రైతులు హర్షం వ్యక్తం చేశారు.

## తారా కళాశాలలో డిగ్రీ స్థాయి దోస్త్ అడ్మిషన్లకు నేడే చివరి తేదీ

సాక్ష్యం న్యూస్, సదాశివపేట:

సంగారెడ్డి జిల్లాతారా ప్రభుత్వ కళాశాల, సంగారెడ్డిలో డిగ్రీ మొదటి సంవత్సరంలో దోస్తు ద్వారా అడ్మిషన్లు పొందడానికి ఆగస్టు రెండవ తేదీ చివరి తేదీ అని' అదేవిధంగా డిగ్రీ మొదటి సంవత్సరంలో దోస్తు ద్వారా అడ్మిషన్ పొందడానికి ఇదే చివరి అవకాశమని తారా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి రమేష్ తెలిపినారు. తారా ప్రభుత్వ కళాశాలలో డిగ్రీ మొదటి సంవత్సరంలో బీకాం కంప్యూటర్ అప్లికేషన్స్ ,బీకాం హెచ్ .ఆర్. మేనేజ్మెంట్ బీకాం (బి. ఎస్. ఎఫ్. ఐ. బి. బి. ఏ. రిటైలింగ్ బీ.ఎస్సీ లైఫ్ సైన్సెస్, బి.ఎస్సి ఫిజికల్ సైన్సెస్ బి. సి. ఏ., బీ.ఎస్సీ ఫార్మసీ, బి. ఏ తెలుగు మరియు ఇంగ్లీష్ మీడియంలో 630 కి పైగా సీట్లు ఖాళీగా ఉన్నాయని, దోస్తు ద్వారా చివరి దశ అడ్మిషన్లలో తారా కళాశాలకు మొదటి ప్రాధాన్యతను ఇచ్చి అడ్మిషన్లు పొందవచ్చునని తెలిపినారు.

తార కళాశాలలో పీహెచ్డీ వంటి ఉన్నత విద్యార్హతలతో పాటు, అత్యంత అనుభవం ఉన్నటువంటి అధ్యాపక బృందం చే బోధన జరుగుతుందని, దానితోపాటు విద్యార్థుల మానసిక, శారీరిక అభివృద్ధికి తోడ్పడే ఎన్సిసి, ఎన్ఎస్ఎస్ విభాగాలతో పాటు ప్రత్యేకంగా క్రీడా నైపుణ్యాలను పెంపొందించుటకు ఫిజికల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ ఉందని తెలిపినారు .కామర్స్ మరియు ఇతర విభాగాల విద్యార్థులకు ప్రత్యేకంగా కంప్యూటర్ ల్యాబ్ సదుపాయం ఉందని, ఎన్.ఎస్.ఎస్ ఎన్సిసి ల ద్వారా రాష్ట్ర, జాతీయ స్థాయి కార్యక్రమాలలో పాల్గొనుటకు విద్యార్థులకు అవకాశాలు ఉన్నాయని తెలిపినారు. కావున దోస్తు ద్వారా జరిగే ఈ చివరి దశ అడ్మిషన్లలో విద్యార్థులు తారా కళాశాలకు మొదటి ప్రాధాన్యతను ఇచ్చి కళాశాలలో అడ్మిషన్ పొందవచ్చని కోరినారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్స్, అధ్యాపక బృందము తదితరులు పాల్గొన్నారు.

## తార అధ్యాపకుడికి డాక్టరేట్

సాక్ష్యం న్యూస్ సదాశివపేట

సంగారెడ్డి జిల్లాతారా ప్రభుత్వ కళాశాల సంగారెడ్డి కి చెందిన జీవశాస్త్ర విభాగ అధిపతి రమేష్ కు మద్రాస్ విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ పట్టా లభించిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి. రమేష్ తెలిపినారు. తారా ప్రభుత్వ కళాశాలలో కళాశాల ఎగ్జామినేషన్



బ్రాంచ్ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామ్స్ గా పని చేస్తున్న మరియు జీవశాస్త్ర విభాగ అధిపతి అయిన రమేష్ కు మద్రాస్ లోని ప్రెసిడెంట్ కళాశాల, మద్రాస్ విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ పట్టా లభించడం చాలా సంతోషకరమని, అదే విధంగా డాక్టర్ రమేష్ కళాశాల ప్రిన్సిపల్ గా త్వరలో ప్రమోషన్ పొందాలని అధ్యాపకులు పేర్కొంటూ డాక్టర్ రమేష్ ను కళాశాల స్టాఫ్ క్లబ్ ఆధ్వర్యంలో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమములో కళాశాల వైస్ ప్రిన్సిపల్స్, ఐ. క్యూ. ఏ .సి .కోఆర్డినేటర్ డాక్టర్ మల్లిక స్టాఫ్ క్లబ్ సెక్రటరీ డాక్టర్. శ్రీనివాస్ ఇతర అధ్యాపక బృందము తదితరులు పాల్గొన్నారు.

## నూనె వెంకటయ్య కు ఘనంగా పదవీ విరమణ సన్మానం

వరంగల్ ఆగష్టు 1 ( సాక్ష్యం న్యూస్ ) :

వరంగల్ జిల్లా పరిషత్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా పని చేసిన నూనె వెంకటయ్య-సమ్మక్క దంపతులకు పదవీ విరమణ సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. వరంగల్ జెడ్పి హాల్ లో జూనియర్ అసిస్టెంట్ నూనె వెంకటయ్య కు గురువారం ఘనంగా పదవీ విరమణ సన్మానం జరిగింది. ఖానాపురం మండలం రాగంపేటకు చెందిన నూనె వెంకటయ్య రెవిన్యూ ఉద్యోగిగా వీఆర్





ఏగా 22సంవత్సరాలు ,వీఆర్ వో గా తదుపరి గత మూడెళ్ళుగా పంచాయతీరాజ్ శాఖ జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహించారు. 35ఏండ్లుగా ప్రభుత్వ ఉద్యోగిగా విధులు నిర్వహించిన నూనె వెంకటయ్య అధికారులలో ,ప్రజలలో తలలో నాలుకగా మెలిగారు. ప్రభుత్వ ఉద్యోగిగా అధికారులకు ప్రజలకు విశేష సేవలు అందించిన నూనె వెంకటయ్య శేష జీవితం ఆయురారోగ్యాలతో గడపాలని పలువురు ఆకాంక్షించారు. జెడ్పీ అధికారులు ,తోటి సిబ్బంది సన్మాన పత్రం, జ్ఞాపికలు బహుమతులు అందజేస్తారు. ఈకార్యక్రమంలో వరంగల్ డీపీఓ కల్పన ,డీఎల్ పీవో ,ఏవో విజయనిర్మల ,రిటైర్డ్ ఏంఈఓ పూర్ణచందర్ , రిటైర్డ్ ఆర్ టీసి ఉద్యోగి అన్నం ప్రసాద్ , ఇంఛార్జ్ ఎంపీడివో సునిల్ కుమార్ ,జెడ్పి కార్యాలయ సిబ్బంది , నర్సంపేట మార్కెట్ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు ,నెక్కొండ బ్లాక్ అద్యక్షులు ఎడ్ల జగన్ మెహన్ రెడ్డి ,ఎలగందుల రాజు , తదితరులు పాల్గోన్నారు.

## గుంటూరు జిల్లా అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

### కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్

గుంటూరు,ఆగస్ట్1(సాక్ష్యం): గుంటూరు జిల్లా అభివృద్ధిపై కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ప్రత్యేక దృష్టి సారించారు. శుక్రవారం పొన్నూరు మండలం మామిళ్ళపల్లిలో రూ.40 లక్షల నిధులతో నూతనంగా నిర్మించనున్న బీసీ కమ్యూనిటీ భవనానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ధూలిపాళ్ల నరేంద్ర కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెమ్మసాని మీడియాతో మాట్లాడారు. రాఘవేందప్రసాద్, కల్యాణి దంపతులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి కోసం రూ.4 కోట్లు– విరాళం ఇవ్వడం అభినందనీయమని ప్రశంసించారు. దాతల విరాళంలోని రూ.40 లక్షలతో బీసీల కమ్యూనిటీ– భవన నిర్మానానికి శంకుస్థాపన చేశామని తెలిపారు. బీసీల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ఈ భవన నిర్మాణ శంకుస్థాపన చేపట్టిందని కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ పేర్కొన్నారు. అంతకు ముందు.. గుంటూరు నగరాభివృద్ధిపై నగర కార్పొరేషన్‌లో ఇవా(శుక్రవారం) సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, గుంటూరు మేయర్ కోవెలమూడి రవీంద్ర, ఎమ్మెల్యేలు, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడారు. గుంటూరు నగరంలోని సమస్యలపై ప్రతి మూడు నాలుగు వారాలకు సమీక్ష నిర్వహిస్తున్నామని తెలిపారు. శంకర్ విలాస్ బ్రిడ్జి పనులు జరుగుతున్నాయని చెప్పుకొచ్చారు. శంకర్ విలాస్ బ్రిడ్జి పనుల్లో నష్టపోయిన 74 మందికి నష్టపరిహారం అందించామని గుర్తుచేశారు. ఎనిమిది నెలల్లో నంది వెలుగు బ్రిడ్జి పూర్తి చేస్తామని సంబంధిత పనుల కాంట్రాక్టర్ చెప్పారని కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ వెల్లడించారు. సెప్టెంబర్‌లో ఇన్నర్ రింగ్ రోడ్డు థర్డ్ ఫేజ్ పనులు ప్రారంభిస్తామని తెలిపారు. పీవీకే నాయుడు మార్కెట్ స్థానంలో రూపొందించిన డిజైన్ నచ్చలేదని చెప్పారు. ఆ డిజైన్ మార్చాలని నిర్ణయం తీసుకున్నామని అన్నారు. గుంటూరు నగరంలో శానిటేషన్ బాగా ఇంప్రూవ్ అయిందని తెలిపారు. నగర సుందరీకరణపై ప్రత్యేక దృష్టి పెట్టామని ఉద్ఘాటించారు. మూడు వంతెనల వద్ద నీరు నిల్వకుండా చేయాలంటే 200 ఆక్రమణలను తొలగించాల్సి ఉంటు–ందని చెప్పారు. దీర్ఘకాలిక పక్రియలో భాగంగా ఆక్రమణలను తొలగిస్తామని కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ పేర్కొన్నారు. ఏపీ అభివృద్ధికి విరాళం ప్రకటించిన దాతల సహకారం అభినందనీయమని తెలుగుదేశం ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ పేర్కొన్నారు. బీసీల ఆత్మగౌరవం నిలబెట్టడానికే తమ ప్రభుత్వం పనిచేస్తోందని ఉద్ఘాటించారు. ఈ ప్రాంతంలో ఎన్నో ఏళ్లుగా ఉన్న సమస్యను కేంద్ర మంత్రి పెమ్మసాని ద్వారా పరిష్కరించడం అభినందనీయమని ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ ప్రశంసించారు.

## భగవంత్ కేసరికి జాతీయ అవార్డు

### బాలయ్యకు, అనిల్రావిపూడికి అభివనందనల వెల్లువ

అమరావతి,ఆగస్ట్1(సాక్ష్యం) :అనిల్ రావిపూడి దర్శకత్వంలో నట సింహం నందమూరి బాలకృష్ణ నటించిన భగవంత్ కేసరి జాతీయ ఉత్తమ తెలుగు చిత్రంగా ఎంపిక కావడంతో, ఈ చిత్ర హీరో నందమూరి బాలకృష్ణకు పలువురి ప్రముఖుల నుంచి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. ఈ చిత్రం 2023, అక్టోబర్ 19వ తేదీన ప్రపంచవ్యాప్తంగా విడుదలైంది. హీరో బాలకృష్ణ, కాజల్ అగర్వాల్, అర్జున్ రాంపాల్, శ్రీలీల ప్రధాన తారాగణంగా నటించారు. ఈ చిత్రానికి తెలుగు ప్రేక్షకులు బ్రహ్మరథం పట్టారు. 71వ జాతీయ చలనచిత్ర అవార్డుల్లో బాలా మామయ్య హీరోగా నటించిన భగవంత్ కేసరి జాతీయ ఉత్తమ తెలుగు చిత్రంగా ఎంపిక కావడం చాలా సంతోషం. బాలా మామయ్య నటన, సందేశాత్మక చిత్రంగా ప్రేక్షకుల మన్ననలు అందుకున్న భగవంత్ కేసరికి నేషనల్ అవార్డు వచ్చిన సందర్భంగా బాలా మామయ్యకు, డైరెక్టర్ అనిల్ రావిపూడి గారికి, చిత్ర బృందానికి అభినందనలు తెలిపారు. భగవంత్ కేసరి చిత్రం ఉత్తమ చిత్రంగా ఎంపిక కావడంపై ఆ చిత్ర దర్శకుడు అనిల్ రావిపూడి, నిర్మాత సాహు గారపాటి మాట్లాడుతూ.. భగవంత్ కేసరి చిత్రం అటు– ప్రేక్షకాదరణ.. ఇటు– అవార్డులు రెండు అందుకుందని తెలిపారు. హీరో బాలయ్య బాబు మమల్ని ఎంతో సపోర్ట్ చేశారని గుర్తు చేసుకున్నారు. కథను నమ్మి మేము చేసిన ఈ ప్రయత్నానికి గుర్తింపు లభించటం చాలా ఆనందంగా ఉందన్నారు. ప్రతి సినిమాను బాధ్యతగా చేస్తామని.. కానీ ఇప్పుడు అది మరింత పెరిగిందన్నారు. ఈ అవార్డు మా ఉత్సాహాన్ని పెంచిందని పేర్కొన్నారు. ఈ ఏడాది ప్రారంభంలో ఓ బ్లాక్ బస్టర్ హిట్.. ఇప్పుడు ఈ అవార్డ్ రావడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. వచ్చే సంక్రాంతికి మెగా స్టార్ చిరంజీవి హీరోగా చిత్రం విడుదల కానుందన్నారు. ఈ చిత్రం సైతం అందరిని అలరిస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ చిత్ర నిర్మాత సాహు గారపాటి మాట్లాడుతూ.. మరిన్ని మంచి సినిమాలు చేయాలనే ఉత్సాహాన్ని ఈ నేషనల్ అవార్డ్ మాకు ఇచ్చిందన్నారు. మా సినిమాను గుర్తించిన నేషనల్ అవార్డ్ జ్యూరీ సభ్యులకు ధన్యవాదాలు ఈ సందర్భంగా ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## జగన్ లిక్కర్ డెన్‌ల డాన్: ఆదినారాయణ

కడప,ఆగస్ట్1(సాక్ష్యం): రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పీ4 (పబ్లిక్, ప్రైవేట్, పీపుల్, పార్టనర్‌షిప్) కార్యక్రమాన్ని పీ5గా భాజపా ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి అభివర్ణించారు. ఐదో 'పి'ని 'పవర్‌ఫుల్' అని ఆయన పేర్కొన్నారు. వైఎస్సార్ కడప జిల్లా జమ్మలమడుగు నియోజకవర్గం గూడెం చెరువులో సీఎం చంద్రబాబు పింఛన్లు పంపిణీ చేశారు. అనంతరం నిర్వహించిన ప్రజావేదికలో సీఎం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి మాట్లాడుతూ.. మంత్రి లోకేశ్‌ను తండ్రికి మించిన తనయుడంటూ సీఎం చంద్రబాబు ఎదుటే ప్రశంసించారు. ఈ క్రమంలో జగన్‌పై ఆయన విమర్శలు గుప్పించారు. జగన్ లిక్కర్ డెన్‌ల డాన్. సూపర్ సిక్స్ పథకాలతో కడప జిల్లాలో జగన్‌కు సూపర్ చెక్ పెడతాంఅని ఆదినారాయణరెడ్డి అన్నారు. అబద్ధాలు, అసత్య ప్రచారాలకు జగన్ బ్రాండ్ అంబాసిడర్ అన్నారు.

## కానిస్టేబుళ్ల ఫలితాలు విడుదల

అమరావతి,ఆగస్ట్1(సాక్ష్యం): ఏపీలో 6,100 పోలీసు కానిస్టేబుళ్ల పోస్టుల భర్తీకి సంబంధించి తుది ఫలితాలు శుక్రవారం విడుదలయ్యాయి. మంగళగిరిలోని డీజీపీ కార్యాలయంలో హోంమంత్రి అనిత వీటిని విడుదల చేశారు. డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు ఛైర్మన్ ఆర్.కె.మీనా పలువురు ఉన్నతాధికారులు కార్యక్రమంలో పాల్గొన్నారు. గండి నానాజి 168 మార్కులతో ప్రథమ స్థానంలో, జి.రమ్య మాధురి (159) రెండో స్థానంలో, మెరుగు అచ్యుతారావు(144.5) మూడో స్థానంలో నిలిచారు.

## గౌహతిలో శ్రీవారి ఆలయ నిర్మాణం

### సిఎం శర్మతో టిటిడి ఛైర్మన్ భేటీ

తిరుమల,ఆగస్ట్1(సాక్ష్యం):
అస్సాం రాజధాని గౌహతిలో శ్రీవారి ఆలయం నిర్మించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానంచర్యలు చేపట్టింది. ఈ మేరకు అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మతో తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు శుక్రవారం భేటీ–అయ్యారు. గువాహటిలో శ్రీవారి ఆలయ నిర్మాణానికి సంబంధించి పలు కీలక అంశాలపై సీఎంతో తితిదే ఛైర్మన్ చర్చించారు. ఆలయ నిర్మాణానికి ఐదు ఎకరాల స్థలాన్ని కేటాయించాలని ముఖ్యమంత్రిని ఆయన కోరారు. దీనికి స్పందించిన సీఎం హిమంత.. ఐదు ఎకరాల స్థలంతోపాటు– ప్రభుత్వం నుంచి అన్నిరకాల సహాయ సహకారాలు అందిస్తామని వెల్లడించారు. తమ రాష్ట్ర రాజధానిలో తిరుమల శ్రీవారి అద్భుతమైన ఆలయం నిర్మించాలని తితిదే నిర్ణయం తీసుకోవడం ఎంతో గొప్పగా భావిస్తున్నట్లు సీఎం అన్నారు. తితిదే ఆధ్వర్యంలో నిర్మించబోయే శ్రీవారి ఆలయం ద్వారా హిందూధర్మ పరిరక్షణ, సంప్రదాయాలు, హిందుత్వ భావజాలాన్ని విస్తృతంగా ప్రచారం చేసేందుకు దోహదపడుతుందని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు.

# హంద్రీనీవా లైనింగ్ పనులు, చెరువుల మరమ్మతులు

- రూ.3,800 కోట్లతో హంద్రీవా పనులు చేపట్టాం
- త్వరలోనే కడప స్టీల్ ప్లాంట్ నిర్మాణ పనులు
- 2028 డిసెంబర్ నాటికి స్టీల్ ప్లాంట్ తొలిదశ పూర్తి
- దేశంలో అత్యధికంగా పెన్షన్లు ఇస్తున్నది మన రాష్ట్రమే
- గూడెం చెరువులో పెన్షన్లు అందచేసిన సిఎం చంద్రబాబు

కడప,ఆగస్ట్1(సాక్ష్యం):
హంద్రీనీవా లైనింగ్ పనులు, చెరువుల మరమ్మతులు చేపట్టామని ఏపి సిఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ ఆలోచన నుంచే రాయలసీమకు సాగునీటి ప్రాజెక్టులు నిర్మించబడ్డాయని అన్నారు. వైఎస్సార్ కడప జిల్లా జమ్మలమడుగు నియోజకవర్గం లోని గూడెం చెరువులో చేనేత కార్మికురాలు అలివేలమ్మ ఇంటికి వెళ్లి ఆమెకు సీఎం పింఛను అందజేశారు. కుటుంబసభ్యులతో మాట్లాడి వారి బాగోగులు తెలుసుకున్నారు. అనంతరం ప్రజావేదిక వరకు సీఎం ఆటోలో వెళ్లారు. అక్కడ నిర్వహించిన సభలో చంద్రబాబు మాట్లాడారు. రూ.3,800 కోట్లతో హంద్రీవా పనులు చేపట్టామని, త్వరలోనే హంద్రీనీవా పనులు పూర్తి చేసి చెరువులన్నీ నింపుతాం అని తెలియజేశారు. సముద్రంలోకి వెళ్లే నీటిని వాడుకుంటే కరువు అనేదే ఉండదని, రాయలసీమకు పరిశ్రమలు రావాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఉపాధి కోసం యువత వేరే ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం రాకూడదని, త్వరలోనే కడప స్టీల్ ప్లాంట్



నిర్మాణ పనులు జరుగుతాయని హామీ ఇచ్చారు. 2028 డిసెంబర్ నాటికి స్టీల్ ప్లాంట్ తొలిదశ పనులు పూర్తి చేస్తామని, రేపు అన్నదాత సుఖీభవ పథకం ప్రారంభిస్తున్నామని అన్నారు. ఏపి రూ. 14 వేలు, కేంద్రం రూ. 6 వేలు మొత్తంగా రైతులకు రూ. 20 వేలు ఇవ్వబోతున్నాం అని చంద్రబాబు పేర్కొన్నారు. దేశంలోనే ఎక్కువ పింఛను ఇచ్చే రాష్ట్రం ఏపీ అని సీఎం చంద్రబాబు అన్నారు. అర్హులైన వితంతువులకు సాయం చేస్తున్నామని చెప్పారు. పింఛన్ల విషయంలో మన తర్వాత తెలంగాణ, కేరళ ఉన్నాయన్నారు. పేదలకు సాయం చేస్తే కలిగే తృప్తి మరిదేంట్లోనూ రాదని చెప్పారు. ఈ సందర్భంగా జగన్, వైకాపా నేతల తీరుపై సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ మంత్రి వివేకానందరెడ్డి హత్య జరిగితే మాపై విషం చిమ్మారు. అనేక మాటలు మారుస్తూ నాపై అభాండాలు వేసి అసత్యాలు రాశారు. మహిళా ఎమ్మెల్యేపైనా దూషణలకు దిగుతున్నారు. కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి గురించి ఇష్టానుసారంగా నోరుపారేసుకున్న వ్యక్తిని మందలించాల్సింది పోయి ఇంకా రెచ్చగొట్టేలా వ్యవహరించిన వ్యక్తి జగన్. పార్టీలో ఎవరైనా తప్పు చేస్తే కట్టడి చేయాలి.. ఖండించాలి. నాయకుడే రెచ్చగొడితే ఇక కిందిస్థాయి నేతలు ఇష్టారాజ్యంగా మాట్లాడతారు. ప్రతిచోటా డ్రోన్లు పర్యవేక్షిస్తున్నాయి.. జాగ్రత్తగా ఉండాలి. మభ్యపెట్టి, మోసం చేసి ప్రజలకు అసౌకర్యం కలిగిస్తే చర్యలు తప్పవు. సాక్షి పత్రికలో వచ్చిందని నమ్మితే కుక్కతోక పట్టుకుని గోదారి ఈదినట్లేనని అన్నారు. కడప స్టీల్‌ప్లాంట్ పనులు ప్రారంభమయ్యాయి. 2028 డిసెంబర్ నాటికి తొలి దశ పనులను పూర్తిచేయాలని స్పష్టంగా ఆదేశాలిచ్చా. స్టీల్‌ప్లాంట్‌తో జమ్మలమడుగు ప్రాంతం అభివృద్ధి చెందుతుంది. మంచి కార్యక్రమాన్ని చెడగొట్టడం.. పడగొట్టడం ఈజీ.. నిలబెట్టడమే కష్టం. వైకాపా హయాంలో ఐదేళ్ల పాటు– విధ్వంసం చేశారు.. కేంద్ర పథకాలను నిలిపివేశారు. తల్లికి వందనం హామీని నిలబెట్టుకున్నాం.. ఏడుగురు పిల్లలున్నా ఇచ్చాం. అమెరికాకు గ్రాండ్ క్యానియన్‌లా మనకు గండికోట ఉంది. దాన్ని ఆకర్షణీయ ప్రాంతంగా తయారు చేస్తాం. అక్కడ రూ.85కోట్లతో పనులు ప్రారంభిస్తాం. శ్రీకృష్ణదేవరాయల విగ్రహం ఏర్పాటు– చేస్తాం. గతంలో గండికోట ప్రాజెక్టును ఎన్టీఆర్ ప్రారంభిస్తే నేను పూర్తిచేశా. హంద్రీనీవా లైనింగ్ పనులు, చెరువుల మరమ్మతులు చేపట్టాం. 2024 ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలో పదికి ఏడు సీట్లు గెలిచాం. వచ్చే ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలో పదికి పది సీట్లు– గెలిపించేందుకు ఇక్కడి ప్రజలు సిద్ధంగా ఉన్నారని చంద్రబాబు అన్నారు. మంత్రి సవిత, ఎ÷–మెల్యేలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మహిళా ఎమ్మెల్యేను అవమానించిన వ్యక్తికి పరామర్శలా

- తప్పు చేస్తే ఖండించకుండా... వెనకేసుకొస్తారా
- జగన్ అండ్ కో రాష్ట్రానికి అవసరమా
- జమ్మలమడుగు పర్యటనలో చంద్రబాబు

కడప,ఆగస్ట్1(సాక్ష్యం):
వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్ట్రాం÷–రగ్ వార్నింగ్ ఇచ్చారు.కడప జిల్లా జమ్మలమడుగులో సీఎం చంద్రబాబు శుక్రవారం పర్యటించారు. గూడెంచెరువులో పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కోవూరు టీడీపీ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిపై అసభ్యంగా మాట్లాడిన వైసీపీ నేత నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి మాటలని జగన్ సమర్థిస్తున్నారా? అని ప్రశ్నించారు. ప్రసన్నని జగన్ పరామర్శించడం ఏంటనీ ధ్వజమెత్తారు. పార్టీలో ఎవరైనా తప్పు చేస్తే కట్టడి చేయాలి.. ఖండించాలని హితవు



పలికారు. నల్లపురెడ్డిని మందలించాల్సింది పోయి.. జగన్ ప్రోత్సహిస్తు న్నారని దుయ్యబట్టారు. మహిళలపై ఇంకా విరుచుకుపడాలనే ధోరణిలోనే జగన్ వైఖరి ఉందని మండిపడ్డారు. నాయకుడే రెచ్చగొడితే కిందిస్థాయి నేతలు ఇష్టానుసారం మాట్లాడరా? అని చంద్రబాబు నిలదీశారు. జగన్ అండ్ కో లాంటి వ్యక్తులు రాజకీయాలకు అవసరమా? అని సీఎం చంద్రబాబు ప్రశ్నించారు. ఏపీలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే తోక కట్ చేస్తానని హెచ్చరించారు. ఇటీవల బంగారుపాళ్యంలో జగన్ పర్యటన దృశ్యాలను.. నెల్లూరులో ఆయన పర్యటనకు వచ్చినట్లు–గా చూపించారని విమర్శించారు. వితండవాదం చేయడంలో వైసీపీ నేతలు ఎప్పుడూ ముందుంటారని ఆరోపించారు. ప్రతి చోటా డ్రోన్లు పర్యవేక్షిస్తున్నా యని.. తస్మాత్ జాగ్రత్త అంటూ సీఎం చంద్రబాబు హెచ్చరించారు. గూడెంచెరువు గ్రామం నుంచి ప్రజావేదిక వద్దకు ఆటోలో వెళ్లారు సీఎం చంద్రబాబు. ఈ క్రమంలో ఆటో కార్మికుడికి బాడుగ ఇవ్వగా.. చంద్రబాబుకు ఆటోవాలా పాదాభివందనం చేశారు. అనంతరం గూడెంచెరువులో సీఎం చంద్రబాబు పేదల సేవలో ప్రజావేదిక బహిరంగసభలో ప్రసంగించారు. ఎన్టీఆర్ ఆలోచన నుంచే రాయలసీమకు సాగునీటి ప్రాజెక్టుల రూపకల్పన చేసినట్లు– సీఎం చంద్రబాబు గుర్తుచేశారు. రూ.3,800 కోట్లతో హంద్రీనీవా పనులు చేపట్టామని చెప్పుకొచ్చారు. త్వరలోనే హంద్రీనీవా పనులు పూర్తిచేసి చెరువులన్నీ నింపుతామని స్పష్టం చేశారు. సముద్రంలోకి వెళ్లే నీటిని వాడుకుంటే కరవు అనేదే ఉండదని వివరించారు. రాయలసీమకు పరిశ్రమలు రావాల్సిన అవసరం ఉందని ఉద్ఘాటించారు. త్వరలోనే కడప స్టీల్‌ఎ÷–లాంట్ నిర్మాణ పనులు చేపడతామని తెలిపారు. 2028 డిసెంబర్ నాటికి స్టీల్‌ఎ÷–లాంట్ తొలిదశ పనులు పూర్తి చేస్తామని వెల్లడించారు. రేపు అన్నదాత సుఖీభవ పథకం ప్రారంభిస్తున్నామని ప్రకటించారు. ఏపీ ప్రభుత్వం రూ.14 వేలు, కేంద్ర ప్రభుత్వం రూ.6 వేలు ఇవ్వబోతున్నాయని స్పష్టం చేశారు. మొత్తంగా రైతులకు రూ.20 వేలు ఇవ్వబోతున్నామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. ఈ సమావేశానికి కడప జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి సవిత, టీడీపీ ఎమ్మెల్యేలు, 4 బంగారు కుటుంబాల మార్గదర్శకులు, చేనేతలు, ప్రజలు హాజరయ్యారు.

## ఆర్థికస్థితి విషమంగా ఉన్నా సంక్షేమం ఆగడం లేదు

- ఏడాది పాలనలో పెద్ద ఎత్తున అభివృద్ధి సంక్షేమం
- ఓటమి నుంచి పాఠం నేర్చుకోని జగన్
- జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు

కాకినాడ,ఆగస్ట్1(సాక్ష్యం):
రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి విషమంగా ఉన్న పెద్ద ఎత్తున సంక్షేమం అమలు చేస్తున్నామని జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. ఏడాది పాలనలో పెద్ద ఎత్తున అభివృద్ధి సంక్షేమం చేస్తున్నామన్నారు. ఓటమి నుంచి పాటలు నేర్చుకోకుండా జగన్మోహన్ రెడ్డి అదే విధ్వంసం సృష్టిస్తున్నారన్నారు. తూర్పుగోదావరి జిల్లా అనపర్తి పర్యటనలో వైయస్ జగన్మోహన్ రెడ్డి పై మంత్రి నిమ్మల రామానాయుడు సంచలన వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో ఒకటో తారీకు వస్తే పండగ వాతావరణం నెలకొంటుందని.. వైసీపీ పాలనలో వెయ్యి రూపాయలు పెన్షన్ పెంచేందుకు ఐదేళ్లు పట్టిందన్నారు. జగన్ పింఛన్లు పెంచుతామని ప్రజలను మోసం దగా చేశారని..ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రాన్ని గాడిలో పెట్టి 2047 కి రాష్ట్రాన్ని ప్రపంచంలోనే తెలుగుజాతిని అగ్రస్థానంలో ఉంచాలని కృషి చేస్తున్నారన్నారు. కానీ జగన్మోహన్ రెడ్డి ధ్వంసం చేయాలని ఆలోచించడం దురదృష్టకరమన్నారు. గంజాయి బ్యాచ్లకు బ్లేడ్ బ్యాచ్లకు బెట్టింగ్ బ్యాచ్లకు పరామర్శలు చేయడం ఏంటని ప్రశ్నించారు. అవినీతిలో భాగస్వాములై, ప్రజలను లూటీ–చేసి జైల్లో ఉన్న వ్యక్తులను జగన్ పరామర్శిస్తున్నారు.. జగన్మోహన్ రెడ్డి రాజ్యాంగం ప్రజాస్వామ్యం గురించి మాట్లాడుతున్నారని, వాటి గురించి మాట్లాడే అర్హతయే జగన్ కు లేదని విమర్శించారు. జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు బయటకు వచ్చేవారు కాదన్నారు మంత్రి నిమ్మల రామానాయుడు. ఒకవేళ బయటకు వస్తే ప్రతిపక్ష నాయకులను హౌస్ అరెస్టులు చేసేవారు. ఐదేళ్లపాటు– కక్షలు వేధింపులు పాలనను ఎవ్వరూ మర్చిపోలేదు. జగన్ కు



ప్రజాస్వామ్యం గురించి రాజ్యాంగం గురించి మాట్లాడే అర్హత లేదు. ఐదేళ్లపాటు– ఒక హిట్లర్ ముషారఫ్ వంటి వ్యక్తులు కూడా అసూయపడేలా పాలన చేశారు. ఐదేళ్ల జగన్ పాలన నుంచి ప్రజలు విముక్తి పొందారు. 1947లో బ్రిటిష్ పాలన నుంచి స్వతంత్రం లభిస్తే 2024లో రాక్షస పాలన నుంచి విముక్తి పొంది ప్రజలు స్వేచ్ఛగా ఉన్నారు. జగన్ దొంగ ఏడుపులను అబద్దాలను నమ్మే పరిస్థితి రాష్ట్రంలో లేదు. అన్యాయం గా అరెస్టు చేస్తున్నారంటూ జగన్ మాట్లాడటం హాస్యాస్పదం. చట్టం తన పని తాను చేసుకోని వెళ్తుంది. తప్పు చేసిన వారే జైల్లో ఉన్నారని కక్ష సాధింపుగా ఎవరిని జైల్లో పెట్టలేదు. మిథున్ రెడ్డిని కూడా కూటమి అధికారంలోకి వచ్చాక జైల్లో పెట్టలేదని సంవత్సరం పాటు– విచారణ దర్యాప్తు చేసి ఆధారాలు అన్నిటిలతోనే అరెస్టు చేశాం. అరెస్టు అవకుండా మిథున్ రెడ్డి న్యాయస్థానానికి వెళితే అవి కూడా తిరస్కరించాయి. ప్రజల సొమ్ములను లూటీ–చేసారని ఆధారాలు ఉండబట్టే కోర్టులు బెయిల్ ఇవ్వడానికి తిరస్కరించాయి. ప్రైవేట్ చేతిలో ఉండే లెక్కల వ్యాపారాన్ని జగన్ తన చేతిలోకి తీసుకున్నారా లేదా చెప్పాలి. బ్రాందీ అమ్మకం సర్కార్ పేరు మీద జగన్ చేతిలో ఉందో లేదో చెప్పాలి. రోడ్డు పక్కన అమ్మే జామకాయలు బండి దగ్గర కూడా ఫోన్ పే ఉంటు–ందని, సర్కార్ నిర్వహించే బ్రాందీ షాపుల్లో ఎందుకు ఫోన్ పే పెట్టలేదు. ఐదేళ్లపాటు– సర్కార్ పేరు చెప్పి విచ్చలవిడిగా ప్రజల సొమ్ము లూటీ–చేశారు. వైసీపీ పాలనలో జగన్ వెనకేసిన కోట్ల రూపాయలు ప్రజాధనాన్ని వెనక్కి తీసుకురావాలని కూటమి ప్రభుత్వం పని చేస్తుందని మంత్రి నిమ్మల వ్యాఖ్యానించారు.

## బాలకృష్ణకు బాబు, పవన్‌ల అభినందనలు

అమరావతి,ఆగస్ట్1(సాక్ష్యం): బాలకృష్ణ హీరోగా అనిల్ రావిపూడి తెరకెక్కించిన 'భగవంత్ కేసరి' చిత్రానికి జాతీయ ఉత్తమ చిత్రం(తెలుగు) అవార్డు రావడంపై ఏపీ సీఎం చంద్రబాబు ఆనందం వ్యక్తం చేశారు. 'ఎక్స్' వేదికగా చిత్రబృందానికి శుభాకాంక్షలు చెప్పారు. 'ప్రేక్షకాదరణ పొందిన భగవంత్ కేసరి సినిమాకి జాతీయ అవార్డు రావడం సంతోషకరమైన విషయం. హీరో బాలకృష్ణ, చిత్రబృందానికి శుభాకాంక్షలు'అని పేర్కొన్నారు. జాతీయ చలన చిత్ర పురస్కారాల్లో తెలుగు సినిమా రంగానికి పలు పురస్కారాలు దక్కడం సంతోషంగా ఉందని ఏపీ డిప్యూటీ– సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. 'సోదరుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ నటించిన 'భగవంత్ కేసరి' ఉత్తమ తెలుగు చిత్రం పురస్కారానికి ఎంపిక కావడం ఆనందదాయకం' అని పేర్కొన్నారు. ఇతర విజేతలకూ అభినందనలు తెలిపారు. మంత్రి నారా లోకేశ్ ఎక్స్ వేదికగా భగవంత్ కేసరి చిత్ర బృందానికి అభినందనలు తెలిపారు. జాతీయ చలనచిత్ర అవార్డుల్లో బాలా మామయ్య హీరోగా నటించిన భగవంత్ కేసరి జాతీయ ఉత్తమ తెలుగు చిత్రంగా ఎంపిక కావడం చాలా సంతోషం. మామయ్య నటన, సందేశాత్మక చిత్రంగా ప్రేక్షకుల మన్ననలు అందుకున్న ఈ సినిమాకి జాతీయ అవార్డు వచ్చిన సందర్భంగా మామయ్య, డైరెక్టర్ అనిల్ రావిపూడి, చిత్ర బృందానికి అభినందనలు అని పోస్టు పెట్టారు.

## జగన్‌ను ఆపటం మీ తరం కాదు

### హోంమంత్రి శాంతిభద్రతలు చూసుకోవాలి

### విమర్శలుచేస్తూ కూర్చుంటే ఎలా

### మాజీమంత్రి, వైకాపా నేత అంబటి విమర్శలు

అమరావతి,ఆగస్ట్1(సాక్ష్యం):
ఇచ్చిన హామీల పక్రియ సంగతి మర్చిపోయి జగన్ కట్టడి కోసం పనిచేస్తున్నారని, 164 సీట్లు తెచ్చుకుని మంచి పాలన చేయాల్సిన మీరు జగన్ నామ జపం చేస్తున్నారని వైసీపీనేత, మాజీమంత్రి అంబటి రాంబాబు విమర్శించారు.. అమరావతిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. .. చిట్టి నాయుడు దెబ్బకు చంద్రబాబు బుర్ర కూడా పోయిందన్నారు.. జగన్ ను ఆపటం మీ తరం కాదు.. జగన్ వస్తే



విపరీతంగా జనం వస్తున్నారని మీరే ప్రచారం చేస్తున్నారు.. లా అండ్ ఆర్డర్ చూసుకోవాల్సిన హోం మంత్రి ఆ పని చేయటం లేదు.. హోం మంత్రి జగన్ విషయాలు మాట్లాడటం, తిట్టే కార్యక్రమాలు మాత్రమే చేస్తుందని రాంబాబు ఫైర్ అయ్యారు.. తల్లి, చెల్లి వాటాల గురించి చెప్తుంది.. మీ కుటుంబం గురించి మాకు తెలియదా అని రాంబాబు సంచలన వ్యాఖ్యలు చేశారు. మీరు ఇష్టానుసారం పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్నారు.. రాజధాని, పోలవరం నిర్మాణం సంగతి మర్చి పోయారని మండిపడ్డారు.. తమ మంత్రి వర్గంలో ఉన్నవాళ్ళు జైళ్లకు పంపుతున్నారు.. అయితే ఏమవుతుంది.. రేపు మావాళ్ళు అధికారంలోకి వచ్చాక మా వాళ్ళు ఇదే చేయమంటారు కదా..? అన్నారు.. కొంతమంది ఐపీఎస్ అధికారులపై టీ–డీపీ అధికారంలోకి అక్రమ కేసులు పెట్టిందని.. మీరేమీ అతీతులు కాదన్నారు. రాజకీయంగా మమ్మల్ని అణగదొక్కాలని చూస్తే ఊరుకునేది లేదని.. నిబంధనల ప్రకారం పనిచేయాలని సూచించారు.. లోకేష్ ఇప్పుడు హై క్యాష్.. అధికారం మూన్నాళ్ళ ముచ్చట అని తెలుసుకోవాలన్నారు.. ప్రసన్న కుమార్ రెడ్డి ఒక మహిళను ఇష్టానుసారం మాట్లాడారని మీ అభియోగం.. ఆయన మీద కేసులు పెట్టారు కదా.. ఎందుకు దాడి చేశారు.. మా నాయకుడ్ని మేం పరమర్శకు తప్పేంటి. వాళ్ళు నేరారోపణ చేయబడిన వ్యక్తులు తప్ప నేరస్తులు కాదు.. ఆ లెక్కకు వస్తే చంద్రబాబు కూడా జైల్లో ఉన్నారు.. చిట్టినాయుడు పిట్ట కథలు గతంలో పర్యటనల సందర్భంగా చాలా విన్నాం.. ఈశ్వర్ కు వీళ్లకు జరిగిన లావాదేవీలపై సెటిల్మెంట్ కోసం సింగపూర్ వెళ్ళారు.. డౌట్ ఉంటే కనుక్కోవాలి.. డిస్టిలరీ కంపెనీ లు ఏమి కొనుక్కుంటే ఎవరికి సంబంధం.. కట్టు–కదలతో వైసీపీ వాళ్లను వేధిస్తున్నారు.. పిన్నెల్లి రామకృష్ణారెడ్డి జైలులో ఉన్న సమయంలో ప్రజాధారణకు ఇప్పుడు ఉన్న ప్రజాదరణకు చాలా తేడా ఉంది.. జగన్ పర్యటనల సమయంలో జనం వచ్చిన విజువల్స్ చూపించాల్సిన అవసరం లేదు.. విజువల్స్ మార్ఫింగ్ చేయాల్సిన దుస్తితి మాకు లేదు.. జనం రాకపోతే అసలు లాఠీఛార్జ్ ఎందుకు చేశారు.. హోం మంత్రి గారు సమాధానం చెప్పాలి.. వాళ్ళు ఎంత కట్టడి చేస్తే అంత జనం వస్తున్నారు.. చంద్రబాబు మా తోకలు కట్ చేయటం కాదు.. మా తోకలు జనం కట్ చేశారు.. మీ తోకలు కట్ చేయకుండా చూసుకోండి.. మీరు ఎన్ని ప్రయత్నాలు చేసినా జగన్ మీద ఎన్ని మాటలు చెప్పినా నమ్మరు.. గతంలో వైఎస్ మీద ఇప్పుడు జగన్ మీద వ్యక్తిత్వ హననం చేయాలని చూస్తున్నారు.. టీ–డీపీ హయాంలో మామీద పెట్టిన కేసులు ఒక్కటి నిలబడ్డా నన్ను అడగండి.. ఒక్క కేసు కూడా నిలబడదు.. అంబటి రాంబాబు వ్యాఖ్యానించారు.

## సీజనల్ వ్యాధులపై ఉచిత వైద్య శిబిరాలు





**ఖానాపురం ఆగష్టు 1(సాక్ష్యం న్యూస్ ):** ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ జ్యోతి ఆదేశాల మేరకు ఖానాపురం మండలంలోనిమనుబోతుల గడ్డ,ధర్మరావుపేటలో గ్రామంలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించారు. ఈసందర్భంగా డెంగ్యూ , మలేరియా రాపిడ్ కిట్స్ ద్వారా పరీక్షలు నిర్వహించి సాధారణ జలుబు దగ్గు జ్వరం ఇతర ఆరోగ్య సమస్యలకు మందులు అందజేశారు. దోమల నివారణ మందులు సబ్ యూనిట్ ఆఫీసర్ నందా పర్యవేక్షణలో తిమోఫాస్ మురికి నీటి గుంటలు సైడు కాలువలు మీరు నిల్వ ఉన్నచోట స్ప్రే చేశారు. ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా పాటించిలని సూచించారు. ప్రతి మంగళ శుక్రవారాల్లో డ్రైడే పాటించాలన్నారు. నీరు నిలువ ఉండకుండా చూడాలని సాయంత్రం పూట వేపాకు పొగవేసుకోవాలని పాత టైర్లు ,కొబ్బరి చిప్పలు పగిలిన సీసాలు,ప్లాస్టిక్ కప్పులు ,టీ కప్పులు తొలగించాలని వారానికి ఒకసారి నీటి డబ్బాలు డ్రమ్ముడు శుభ్రపరచాలని తెలిపారు. కిటికీలు డోర్లకు దోమతెరలు అమర్చుకోవాలని సూచించారు. ఇంటి పరిసరాల్లో నీటి నిలువలు ఉంటే ఆయిల్ బాల్స్ వేయాలని,దోమలు కుట్టకుండా ఉండాలంటే దోమలు పుట్టకుండా చూడాలని తెలిపార్చు,ఈ కార్యక్రమంలో డాక్టర్ సునీత సబ్ యూనిట్ ఆఫీసర్ నంద హెల్త్ సూపర్వైజర్ దామోదర్ రెడ్డి, ఏఎన్ ఎంలు పరోషిని, సునీత, సుజాత హెల్త్ అసిస్టెంట్ గౌడిశాల భాస్కర్, ఆశాలు దేవేంద్ర, విజయ, పద్మజ పవిత్ర, చిట్టి, సుజాత మరియు కార్యదర్శులు కల్పన, అనిత గ్రామపంచాయతీ సిబ్బంది చంద్రయ్య రాజు, ఉస్మాన్ తదితరులు పాల్గొన్నారు.

## పరిసర ప్రాంతాలు పరిశుభ్రత లేని అంగన్వాడి సెంటర్లు





**సాక్ష్యం న్యూస్ ,శివంపేట. ఆగష్టు 1** శివంపేట మండల కేంద్రంలోని అంగన్వాడి సెంటర్లలో పరిసర ప్రాంతాలలో చెట్లపొదలతో కూడుకొని ఉన్నది. ఇటీవల కొన్ని అంగన్వాడి స్కూళ్లలో పాములు వచ్చిన సంగతి తెలిసిందే. నర్సాపూర్ ప్రాజెక్ట్ సెక్టార్ సమావేశాలలో ఐసిడిఎస్ సిడిపిఓ హేమ భార్గవి ఆదేశాల మేరకు అంగన్వాడీ పాఠశాల పరిసరాల ప్రాంతాలను శుభ్రపరుచుకోవాలని చెప్పడం జరిగింది. కానీ శివంపేట మండల కేంద్రంలోని ఇప్పటివరకు పట్టించుకోని అంగన్వాడీ టీచర్లు సూపర్వైజర్లు. పిల్లలను అంగన్వాడీ సెంటర్లకు పంపించాలంటే పిల్లల తల్లిదండ్రులు భయాందోళనలో గురి అవుతున్నారు. కొన్ని సెంటర్లలో మరుగుదొడ్లు ఉన్న వాడుకోవడం లేదు. ఇప్పటికైనా ఐసిడిఎస్ అధికారులు అంగన్వాడి సెంటర్ పరిసర ప్రాంతాలు శుభ్రపరిచి తగు చర్యలు తీసుకోవాలని పిల్లల తల్లిదండ్రులు విజ్ఞప్తి చేస్తున్నారు.

### జనహిత పాదయాత్రకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో కలిసి
## బయలుదేరిన ఖేడ్ శాసనసభ్యుడు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి



**నారాయణఖేడ్ ఆగష్టు 01( సాక్ష్యం న్యూస్ )** సంగారెడ్డి జిల్లా ఆందోల్ నియోజకవర్గంలో ఏఐసీసీ ఇంఛార్జి మీనాక్షీ నటరాజ్,టీ పి పి సి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గార్ల నేతృత్వంలో ఉమ్మడి మెదక్ ఆందోల్ నియోజకవర్గంలో తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జనహిత పాదయాత్రకు నారాయణఖేడ్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు%ు%కార్యకర్తలతో కలిసి బయలుదేరిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఈ కార్యక్రమంలో వారితోపాటు దిగంబర్ రెడ్డి మాజీ సర్పంచ్, సంగన్న న్యాయవాది, పండరి రెడ్డి మాజీ ఎంపీటీసీ, శంకర్ ముదిరాజ్,నర్సింలు,రాజు, రవి పాటిల్ మాజీ సర్పంచ్లు, సర్దార్ నాయక్, శ్రీనివాస్ నాయక్,అర్జున్ మాజీ ఎంపీటీసీ, విజయ్ కుమార్, విష్ణు వర్ధన్ రెడ్డి, పీర్ రెడ్డి,అశోక్ రావు పాటిల్, ,శివకుమార్, తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ముగిసిన బీజేపీ శిక్షణ శిబిరం



**నర్సంపేట ఆగష్టు 1 (సాక్ష్యం న్యూస్ ) :** భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర మండల, డివిజన్ అధ్యక్షులు శిక్షణ శిబిరంలో భాగంగా రెండురోజుల శిక్షణ శిబిరం వాగ్దేవి ఇంజినీరింగ్ కళాశాలలో బీజేపీ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో హనుమకొండ, వరంగల్, ములుగు, ఖమ్మంతో సహా 10 జిల్లాల మండల,డివిజన్ అధ్యక్షులకు శిక్షణ శిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా మోదీ పాలన, రాబోయే ఎన్నికల వ్యూహాల పార్టీ బలోపేతం కోసం అవసరమైన ప్రణాళికలపై దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గంలోని నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్, నర్సంపేట రూరల్ మండలం అధ్యక్షులు తనుగుల అంబేద్కర్, ఖానాపురం మండలాధ్యక్షులు రాధారపు అశోక్, దుగ్గొండి మండల అధ్యక్షులు నేదురు రాజేందర్, నల్లబెల్లి మండల అధ్యక్షులు తడుక వినయ్ గౌడ్, చెన్నరావుపేట మండల అధ్యక్షులు దామరుప్పల శేఖర్ పాల్గొన్నారు.

### మంగళవారిపేట
## కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా నవీన్ గౌడ్

**ఖానాపురం ఆగష్టు 1 (సాక్ష్యం న్యూస్ ) :** ఖానాపురం మండలం మంగళవారిపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షు లుగా బొమ్మగాని నవీన్ గౌడ్ రెండవ సారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కాంగ్రెస్ గ్రామపార్టీ ఉపాధ్యక్షులుగా ఎర్ర స్వామిదాస్, బైరు సునీల్,



కార్యదర్శిగా పోసాని ఉపేందర్, బొచ్చు రాజన్న, సహాయ కార్యదర్శిగా ఎద్దు చిన్న మల్లేష్, కోశాధి కారిగా వెన్నం జగన్ రెడ్డి , గౌరవ అధ్యక్షులుగా చెన్నబోయిన లింగయ్య, కట్ల లింగయ్య, రాగం కొమురయ్య, అందే పోషాలు కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎడ్ల జగన్మోహన్ రెడ్డి , కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు మూడు పుల్ సింగ్, వర్కింగ్ ప్రెసిడెంట్ వల్లే శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి షేక్ లాల్ సాహెబ్, తదితరులు పాల్గొన్నారు.

### ఆత్మీయ సాంస్కృతిక సంస్థల
## ఆధ్వర్యంలో ఘనంగా వరలక్ష్మీ వ్రత పూజలు



**సికింద్రాబాద్, ఆగస్టు 1(సాక్ష్యం)'** తార్నాక లోని ఆత్మీయ సాంస్కృతిక సంస్థల యజమానులు డాక్టర్ లక్కరాజనిర్మల నివాసంలో ఘనంగా వరలక్ష్మీ పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భీమన్న సతీమణి హైమవతి భీమన్న మహిళా మండలి సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. రెండవ శుక్రవారం కావడంతో అందరూ ఆనందసహాలతో వరలక్ష్మీ పూజలు నిర్వహించి ఆనందంగా తాంబూలాలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో దంపతులతో పాటు వారి అమ్మాయి ప్రియాంక ప్రత్యూష, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

### విశ్వావిద్యాలయ ఉద్యోగుల సమస్యలపై కేంద్ర
## మంత్రిని కలిసిన విశ్వవిద్యాలయాల ఉద్యోగులు





**సికింద్రాబాద్, ఆగస్టు 1(సాక్ష్యం)** అఖిల భారత విశ్వవిద్యాలయ ఉద్యోగుల సమాఖ్య ఆధ్యక్షులు భవాని శంకర్ హెూత, వర్కింగ్ ప్రెసిడెంట్ సజ్జన్ నేతృత్వంలో కోశాధికారి ఖదీర్ ఖాన్ శుక్రవారం కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జరిగిన భేటీ లో విశ్వావిద్యాలయ ఉద్యోగుల ధీర్గకాలికంగా పరిష్కారం కానీ సమస్యలను వారితో చర్చించారు. విశ్వ విద్యాలయ ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలనీ కోరినట్టు నేతలు తెలిపారు. విశ్వ విద్యాలయ పాలక మండలిలో ఉద్యోగుల ప్రతినిధులుగా, పాలక మండలి బోధనేతర ఉద్యగులకు సభ్యత్వాన్ని ఇవ్వాలని, ఉద్యోగుల క్వార్టర్స్ నిర్మాణానికి యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ నుండి నిధులు కేటాయించాలని, తో పాటు ఇతర సమస్యలను మంత్రి దృష్టి కి తీసుకువెళ్లినట్టు ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేశ వ్యాప్తంగా ఉన్న విశ్వవిద్యాలయ ఉద్యోగ సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

### ప్రజా సంక్షేమమే ధ్యేయంగా
## ప్రభుత్వం పని చేస్తుంది: మంత్రి వాకిటి శ్రీహరి

**– రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అందజేసిన మంత్రి**



**హైదరాబాద్ (సాక్ష్యం న్యూస్) ఆగష్టు 01,** నారాయణపేట జిల్లా మఖ్తల్ నియోజకవర్గంలోని ఊట్కూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటుచేసిన రేషన్ కార్డులు,ఇండ్ల ప్రొసీడింగ్స్,కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర పశుసంవర్ధక , మత్స్య పాడి పరిశ్రమ అభివృద్ధి క్రీడలు యువజన సర్వీసుల శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి పాల్గొని లబ్ధిదారులకు రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు,కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల వలన గ్రామీణ పేద ప్రజలకు ఆశావహమైన భవిష్యత్తు నెలకొంటోంది. ముఖ్యంగా గృహ భద్రత, ఆహార భద్రత, మరియు వివాహ సహాయం వంటి పథకాల ద్వారా సామాజిక న్యాయం అమలవుతోంది అని పేర్కొన్నారు. రాష్ట్రంలోని మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. వరి వేస్తే ఉరి అన్న గత ప్రభుత్వానికి వరి వడ్లతో సిరి సంపదన కూడా చేసుకోవచ్చని తెలిపింది ఈ ప్రజా ప్రభుత్వం అని అన్నారు. మఖ్తల్ నియోజకవర్గంలో 39 కోట్ల రూపాయలు బోనస్ ద్వారా ప్రభుత్వం రైతులకు ఇచ్చిందన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలోఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో సన్నబియ్యంను పంపిణీ చేస్తున్నామన్నారు. ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ ద్వారా నిరాశ్రయ కుటుంబాలకు గృహ కల్పన,






రేషన్ కార్డుల ద్వారా ఆహార భద్రత, కళ్యాణ లక్ష్మి ,షాది ముబారక్ పథకాల ద్వారా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు మద్దతు అందించడంలో ప్రభుత్వం కట్టుబాటుతో ఉందని మంత్రి స్పష్టం చేశారు. ,ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాసులు,మండల స్థాయి అధికారులు,స్థానిక ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రాజకీయాల కంటే పిజ్జా గురించే ఎక్కువగా ఆలోచిస్తున్న దేశం సెంటర్ ఫ్రెష్ యూగోవ్ "ఇండియా ఓవర్ థింకింగ్ రిపోర్ట్"

**– 81% మంది ప్రతివాదులు రోజుకు మూడు గంటలు లేదా అంతకంటే ఎక్కువసేపు ఎక్కువగా ఆలోచిస్తున్నట్లు నివేదించారు.**

**– 61% మంది భారతీయులు జాతీయ ఎన్నికల కంటే ఏమి ఆర్డర్ చేయాలో అనే దాని గురించి ఎక్కువగా ఆలోచిస్తారు.**

**– దాదాపు 32% మంది భారతీయులు టెక్స్టింగ్ చేస్తున్నప్పుడు ఎమోజి "చాలా ఎక్కువ" అని ఎక్కువగా ఆలోచిస్తారు.**

**హైదరాబాద్ (సాక్ష్యం న్యూస్) ఆగష్టు 01,** సెంటర్ ఫ్రెష్ మరియు యూ గోవ్ సంయుక్తంగా నిర్వహించిన తాజా జాతీయ స్థాయి అధ్యయనం భారతదేశంలో అతి అలోచనలో రోజువారీ జీవనశైలిలో ఎంత ప్రభావవంతగా ఉందో వెల్లడించింది. ఇది సంక్షోభ సమయంలోనే కాకుండా, అత్యంత సాధారణమైన నిర్ణయాల్లో కూడా అతి అలోచనల కనిపిస్తోందని ఈ నివేదిక చెబుతోంది. ఇటివలి కాలంలోనే తొలి సారిగా వెలువడిన ఈ 'సెంటర్ ఫ్రెష్ ఇండియా ఓవర్థింకింగ్ రిపోర్ట్' ప్రకారం, భారతీయులలో 81 శాతం మందికి రోజుకి మూడు గంటలకు పైగా ఓవర్థింకింగ్ చేస్తూ గడిపే అలవాటు ఉంది. వారిలో ఒక్కో వ్యక్తిలో నలుగురు ఈ అలవాటు తమకు నిరంతరం ఉన్నదిగా అంగీకరించారు. వాట్సాప్ మెసేజ్కి ఎలా స్పందించాలో, భోజనానికి ఏం తినాలో, లేదా ఇన్స్టాగ్రామ్లో ఏ ఫోటో పోస్ట్ చేయాలో వంటి చిన్న చిన్న విషయాల విషయంలో కూడా ప్రజలు ఆలోచనల ఊబిలో మునిగిపోతున్నారని ఈ డేటా స్పష్టం చేస్తోంది. ఈ ప్రవృత్తి వయస్సు, ప్రాంతం అనే భేదాలు లేకుండా దేశమంతా వ్యాపించి ఉంది.ఈ రిపోర్టు భారతదేశంలోని టియర్ 1, 2, 3 నగరాల్లో నివసించే విద్యార్థులు, ఉద్యోగులు మరియు స్వయం ఉపాధి పొందినవారి నుండి నిర్వహించబడింది. ఇది నాలుగు ప్రధాన అంశాలపై లోతుగా పరిశీలన చేసింది. ఆహారం మరియు జీవనశైలి అలవాట్లు, డిజిటల్ మరియు సామాజిక జీవితం, డేటింగ్ మరియు




సంబంధాలు, కెరీర్ మరియు ప్రొఫెషనల్ జీవితం. ఈ విశ్లేషణ ఆధునిక జీవన శైలిలోని చికాకులు, సాంకేతికత, సామాజిక అంచనాలు మరియు ఎప్పటికప్పుడు కనెక్టెడ్ ఉండే పరిస్థితుల వల్ల మనస్సులో ఏర్పడే కలవరాన్ని స్పష్టంగా చూపించింది. ఈ సమూహాత్మక ప్రభావాల వల్ల ఓవర్థింకింగ్ ఒక సామాన్యమైన, అన్ని వర్గాలవారిలో కనిపించే అలవాటుగా మారిందని ఈ అధ్యయనం తేటతెల్లం చేసింది.బాస్ ఒక్క పదంతో మాత్రమే రిప్లై ఇవ్వడమే ఉద్యోగులకు భారీ హెచ్చరికగా మారుతంది! భారతీయుల్లో 42 శాతం మంది బాస్ "ఓకే" అని మాత్రమే సమాధానమిస్తే, వెంటనే దాన్ని చెడుగా అర్థం చేసుకుని అత్యంత చెత్త పరిస్థితిని ఊహించేస్తారు. ఈ స్పందన అన్ని వయస్సులు, వర్గాల్లో సామాన్యంగా కనిపిస్తోంది. అంతేగాక, మహిళలలో 42% మంది, పురుషులలో 41% మంది తాము బాస్ నుంచి ఇటువంటి చిన్న మెసేజ్ వచ్చిన వెంటనే నెగటివ్గా భావించేవారు ఉన్నట్లు రిపోర్ట్ వెల్లడించింది. మెనూ ఒత్తిడి నిజమే: భారతీయులు తాము ఓటు వేయాలనుకునే రాజకీయ నాయకుడి కంటే తమ ఆహార క్రమాన్ని నిర్ణయించుకోవడానికి ఎక్కువ సమయం కేటాయిస్తారు.రెస్టారెంట్లో డిష్ ఎంపిక చేయడం రాజకీయ నాయకుడిని ఎంచుకోవడంకన్నా ఎక్కువ ఒత్తిడిగా అనిపిస్తోందని 63% మంది భారతీయులు తెలిపారు. ఈ సంఖ్య దక్షిణ భారతదేశంలో మరింతగా ఉంది. ఇక్కడ 69% మంది ఈ విషయాన్ని అంగీకరించారు. అంటే, సాధారణమైన రోజువారీ ఎంపికలే మనకు ఎక్కువ గందరగోళాన్ని కలిగిస్తున్నాయని 'ఇండియా ఓవర్థింకింగ్ రిపోర్ట్' స్పష్టం చేస్తోంది.

**సోషల్ మీడియా స్టోరీలు అప్లోడ్ చేయడం వెనుక ఉన్న నిశ్శబ్ద ఒత్తిడి**

జెనరేషన్ జెడ్ మరియు మహిళల కోసం ఇది మరింత కష్టతరమైన అంశంగా మారింది. దేశవ్యాప్తంగా 61% మంది భారతీయులు, సోషల్ మీడియా స్టోరీలు అప్లోడ్ చేయడం వంటి విషయాలపై రోజుకు కనీసం ఐదు గంటల వరకు ఓవర్థింకింగ్ చేస్తామన్నారు. వీరిలో 59% మంది, ఫోటో లేదా వీడియో షేర్ చేయడానికి మంచిదేనా అనే ఆలోచనలోనే ఎక్కువగా తడబడతారని తెలిపారు. అంతేకాక, మ్యూజిక్ సెలెక్షన్, ఫిల్టర్లు, వ్యూస్ లెక్క ఇవన్నీ కూడా వాళ్లను ఒత్తిడిలోకి నెడుతున్నాయి.అలానే, ఫ్రెండ్స్ లేదా సహచరుల స్టోరీలు చూస్తున్నప్పుడు కూడా 60% మందికి పైగా వ్యక్తులు తాము వెంటనే చూసేసేలా కనపడకూడదనిపించి ఆలస్యం చేస్తారని, లేదా ఆతృతగా కనిపించకూడదనుకుంటూ ఆందోళన చెందుతున్నారని చెప్పారు. మిలీనియల్స్లో చాలా మంది, తాము కూల్గా కనిపించాలన్న ఉద్దేశంతో తడబడినట్లు అంగీకరించారని, ఈ అంశం సోషల్ మీడియా మనలో ఎంత లోతుగా స్వీయజాగృతి పెంచిందో ఈ అధ్యయనం బలంగా తెలియజేస్తోంది.

**ప్రతిరోజూ మనసు ధైర్యం చెప్పే 'థెరపిస్టులు'గా గూగుల్, చాట్జీపీటీ!**

అనిశ్చితి ఎదురైనప్పుడు, భారతీయులు స్పష్టత కోసం సాంకేతికత వైపు మొగ్గ చూపుతున్నారు. ప్రతి ముగ్గురిలో ఒకరు అతిగా ఆలోచించడానికి గూగుల్ లేదా చాట్జిపిటిని ఉపయోగించారని అంటున్నారు. సంక్షిప్త సందేశాన్ని డీకోడ్ చేయడం నుండి బహుమతి కొనుగోలు నిర్ణయం తీసుకోవడం వరకు. 13% మంది మాత్రమే తాము ఎప్పుడూ ఇలా చేయలేదని అంటున్నారు."సెంటర్ ఫ్రెష్ ఇండియా ఓవర్థింకింగ్ రిపోర్ట్ ద్వారా, నేటి హైపర్-కనెక్టెడ్ ప్రపంచంలో ఓవర్థింకింగ్ ఎలా వ్యక్తమవుతోందో అర్థం చేసుకోవడం మా ముఖ్య ఉద్దేశం," అని పర్ఫెట్టీ వాన్ మెల్ ఇండియా మార్కెటింగ్ డైరెక్టర్ గుంజన్ ఖేతన్ తెలిపారు. "ఒక చిన్న మెసేజ్కి రెండోసారి ఆలోచించడమో, లేదా డిన్నర్ కోసం ఏం ఆర్డర్ చేయాలో [illegible]గా విచారించడమో ఇవన్నీ ఇప్పుడు సాధారణమైన రోజువారీ అలవాట్లుగా మారిపోయాయి. వయస్సు, ప్రాంతం అనే తేడాలు లేకుండా ఓవర్థింకింగ్ మనందరిలోనూ నెమ్మదిగా స్థిరపడిపోయిన భ్రమలా మారింది. ఈ మానసిక గందరగోళాన్ని ఫోకస్చేసి, రోజూ మనసు ప్రశాంతంగా ఉండాల్సిన అవసరంపై ఈ రిపోర్ట్ ఎంతో అవసరమైన చర్చను ప్రేరేపిస్తోంది. సెంటర్ ఫ్రెష్ దాని శీతల మింటీ జెల్ కోర్తో %-% ఆ ఓవర్థింకింగ్ చక్రాన్ని బ్రేక్ చేయడంలో సహాయపడుతుంది. మనలోని సహజ భావనలను నమ్మమని గుర్తుచేస్తుంది. కాబట్టి, మనసులో ఉన్నది చెప్పండి, నచ్చినదే ధరించండి, విశ్వసించినదే పోస్ట్ చేయండి... సందేహం వచ్చినప్పుడు మాత్రం %-% 'దిమాగ్ పై పెట్టండి లగామ్!'"

## తల్లిపాల ప్రయోజనాలపై విస్తృత అవగాహన కల్పించాలి



హైదరాబాద్ (సాక్ష్యం న్యూస్) ఆగష్టు 01, తల్లిపాల వల్ల కలిగే ప్రయోజనాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. ఆగస్టు 1 నుంచి 7 వరకు నిర్వహిస్తున్న ప్రపంచ తల్లిపాల ఉత్సవాలు కార్యక్రమం సందర్భంగా శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో పెబ్బేరు ప్రాథమిక ఆసుపత్రిలోని వెల్నెస్ సెంటర్ లో ఏర్పాటు చేసిన ప్రపంచ తల్లిపాల ఉత్సవాలు కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. బిడ్డ పుట్టిన తర్వాత 6 నెలల వరకు తల్లిపాలు ఖచ్చితంగా తాపాలని, తల్లిపాలు తాగిన బిడ్డ జీవితాంతం బలంగా ఆరోగ్యంగా ఉంటాడని కలెక్టర్ మహిళలకు విచారించారు. తల్లిపాలు తగిన వ్యక్తికి రోగనిరోధక శక్తి ఎక్కువగా ఉంటుందని, ఎన్నో వ్యాధుల బారిన పడకుండా రక్షణ పొందుతాడని చెప్పారు. అందువల్ల పిల్లలకు డబ్బా పాలు కాకుండా తల్లి పాలను తాపాలని సూచించారు. తల్లిపాల గొప్పతనాన్ని, తల్లిపాలు చేసే మేలును ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. శ్రీనివాసులు మాట్లాడుతూ బిడ్డ పుట్టాక గంట వ్యవధిలో ఖచ్చితంగా తల్లిపాలు తాపాలని, గంట లోపు వచ్చే పాలను ముర్రు పాలు అంటారని ముర్రు పాలు అమృతంతో సమానమని చెప్పారు. పాప పడుకున్నప్పుడు పాలు ఎట్టి పరిస్థితుల్లోనూ తాపవద్దని, బిడ్డకు పాలు ఏ విధంగా పట్టాలనేది డాక్టర్ డెమో చూపించారు. తల్లిపాల వల్ల కలిగే ప్రయోజనాలను మహిళలకు వివరించారు. జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా శ్రీనివాసులు, ప్రోగ్రాం ఆఫీసర్లు డా సాయినాథ్ రెడ్డి, డా. పరిమళ, మెడికల్ ఆఫీసర్, ఇతర సిబ్బంది, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రీయ విద్యాలయం స్థాపన కొరకు స్థల పరిశీలన







హైదరాబాద్ (సాక్ష్యం న్యూస్) ఆగష్టు 01, జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలో కేంద్రీయ విద్యాలయం స్థాపనకు స్థలం పరిశీలన మరియు ప్రస్తుత సంవత్సరంలో తాత్కాలికంగా ప్రారంభించడానికి మల్దకల్ మండల కేంద్రంలో గల హరిత టూరిజం హెూటల్ ఎండోమెంట్ స్థలంలో ఏర్పాటు చేయుటకు కేంద్రీయ బృందం పరిశీలన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ ఘని,పి కృష్ణవేణి అసిస్టెంట్ కమిషనర్ ప్రాంతీయ కార్యాలయం హైదారాబాద్,కేంద్రీయ విద్యాలయ సంఘటన్,పాయల్ ప్రియదర్శిని,కేంద్రీయ విద్యాలయ కర్నూల్ ప్రిన్సిపల్,హరి ప్రసాద్ టీచర్ కర్నూల్,మండల తహశీల్దారు ఝాన్సీ రాణి,మండల విద్యాధికారి జి సురేష్, విద్యాశాఖ సూపరింటెండెంట్ వీర శేఖర్,జిల్లా విద్యాశాఖ సెక్టోరియల్ అధికారి శాంతిరాజు,మండల సర్వేయర్ హరికృష్ణ,రెవెన్యూ ఇన్స్పెక్టర్ మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

## కొప్పునూర్ ఎస్సీ హాస్టల్లో జరిగిన "ఫ్రైడే - డ్రైడే" కార్యక్రమం

- ''ఫ్రైడే - డ్రైడే'సందర్భంగా ఈరోజు ఉదయం
కొప్పునూర్ హాస్టల్ విద్యార్థులు ఉండే గదులన్ని శుభ్రం చేయిస్తున్న వార్డెన్





హైదరాబాద్ (సాక్ష్యం న్యూస్) ఆగష్టు 01, చిన్నంబావి : మండల పరిధిలోని కొప్పునూర్ ఎస్సీ బాలుర హాస్టల్లో శుక్రవారం "ఫ్రైడే - డ్రైడే "కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డెన్ రవీందర్ రెడ్డి దగ్గరుండి వర్కర్స్ చేత విద్యార్థులు నివసిస్తున్న రూమ్స్, మరుగుదొడ్లు, బాత్రూంలు, పరిసరాలలో ఎక్కడ నీళ్లు నిలువకుండ శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా వార్డెన్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ - వనపర్తి కలెక్టర్ గారి ఆదేశాల ప్రకారం కేవలం శుక్రవారమే కాకుండా,మంగళవారం కూడా ఈవిధంగా ప్రతివార%శీ% రెండు రోజులు డ్రై కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది అన్నారు. అనంతరం హాస్టల్ పరిసరాలలో మొక్కలు నాటారు. ఈవారం లోగా విద్యార్థులకు ఉపయోగపడే మరికొన్ని మొక్కలు తెచ్చి నార్తమన్నారు. ప్రతిరోజూ విద్యార్థులతో పాటు పెద్దలు కూడా మన పరిసరాలలో నీళ్లు నిలువఉండకుడకుండ శుభ్రంగా ఉంచుకుంటే దోమలు,ఈగలు దరిచేరవు. ముఖ్యగా ఈ వర్షాకాలంలో వచ్చే మలేరియా, డెంగీ లాంటి వ్యాధులు రావన్నారు. అలాగే,వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం ముఖ్యమన్నారు. ప్రతిరోజూ భోజనానికి ముందు,భోజనం చేసిన తర్వాత చేతులు సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలని అన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యం అన్న నానుడి అందరు వినే ఉంటారు. మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందన్న వాస్తవం పిల్లల నుంచి పెద్దల వరకు ప్రతి ఒక్కరు గుర్తించి ఆచరించి అమలు చేయాలన్నారు. ఈ వారంలో వీపనగ%శీ%డ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర డాక్టర్, వారి సిబ్బంది చేత హాస్టల్ విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి తగు మందులు కూడా ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమ%శీ%లో వార్డెన్ రవీందర్ రెడ్డితో పాటు, విద్యార్థులు, వర్కర్స్ నరేష్, గోవిందు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రులల్లో ప్రసవాల సంఖ్య పెంచే విధంగా చర్యలు

- ప్రతి శుక్రవారం డ్రై డే కార్యక్రమం పకడ్బందీగా నిర్వహించాలి - సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలి - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి





హైదరాబాద్ (సాక్ష్యం న్యూస్) ఆగష్టు 01, పేద గర్భిణులు ప్రైవేట్ ఆసుపత్రుల్లో ప్రసవాలు చేసుకొని అనవసరంగా డబ్బులు వృథా చేసుకోకుండా ప్రభుత్వ ఆసుపత్రిలో సురక్షితమైన ప్రసవాలు జరుగుచున్న విషయాన్ని గ్రామీణ స్థాయిలో అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శుక్రవారం ఉదయం కలెక్టర్ పెబ్బేరు ప్రాథమిక ఆసుపత్రిని సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో గర్భిణుల ఈ.డి.డి. రిజిస్టరు, ప్రసవాల నమోదు రిజిస్టరు, రక్త పరీక్షల రిజిస్టరును పరిశీలించారు. పెబ్బేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సంబంధించిన ఆశా కార్యకర్తతో మాట్లాడి ఆశా ద్వారా పి. హెచ్.సి. కి తీసుకొచ్చిన గర్భిణుల వివరాలు, వారికి చేయించిన ఎ. ఎన్.సి పరీక్షలు, ఎక్కడ ప్రసవాలు జరిగాయి వంటి విషయాల పై వివరాలు అడిగారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో గర్భిణుల ప్రసవాలకు అవసరమైన మౌలిక సదుపాయాలు, వైద్యులు అందుబాటులో ఉన్నారని అలాంటప్పుడు గర్భిణులు ప్రైవేట్ ఆసుపత్రిలో ప్రసవానికి వెళ్లి డబ్బులు ఖర్చించేసుకోవడం అనవసరం అనే విషయాన్ని గర్భిణులకు వారి కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి గర్భిణికింసకాలంలో ఎ. ఎన్.సి చికిత్సలు చేయించడం, రక్త హీనత రాకుండా ఎప్పటికప్పుడు మందులు, పౌష్టికాహారం తీసుకోవడంపై అవగాహన కల్పించి ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవాలు చేసే విధంగా చూడాలని ఆశా కార్యకర్తలను ఆదేశించారు. ప్రతి శుక్రవారం డ్రై డే కార్యక్రమం పకడ్బందీగా నిర్వహించాలని, నిలువ నీరు ఉంచకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఎక్కడైనా డెంగ్యూ కేసులు నమోదు అయితే వెంటనే సోర్స్ గుర్తించి తొలగించాలని సూచించారు. చుట్టుపక్కల ఉన్న ఇళ్లలో రక్త నమూనాలు తీసుకొని పరీక్షలు చేయాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రికి జ్వరము , జలుబు, ఒళ్ళనొప్పుల తో వచ్చే రోగులకు అందరికీ రక్త పరీక్షలు నిర్వహించాలని సూచించారు. ఎవరికైన ర్యాట్ పరీక్షలో పాజిటివ్ వస్తే వెంటనే ఎలిజా పరీక్ష చేసేందుకు టి హబ్ కు పంపించాలని ఆదేశించారు. జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా శ్రీనివాసులు, ప్రోగ్రాం ఆఫీసర్లు డా సాయినాథ్ రెడ్డి, డా. పరిమళ, మెడికల్ ఆఫీసర్, ఇతర సిబ్బంది ఉన్నారు.

## శంకర్ గౌడ్ అంకితభావంతో పనిచేసి వృత్తికే వన్నె తెచ్చారు

- శేష జీవితం కాదు విశేషమైన జీవితాన్ని సమాజసేవకు అంకితం చేయాలి - మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



హైదరాబాద్ (సాక్ష్యం న్యూస్) ఆగష్టు 01, కళా సాహితీ వేదిక అధ్యక్షులు ప్రధానోపాధ్యాయులు పలుస శంకర్ గౌడ్ పదవీ విరమణ వీడ్కోలు సభ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో శుక్రవారం ఉపాధ్యాయులు, అభిమానులు, శ్రేయోభిలాషులు, పత్రికా ప్రతినిధులతో ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, మాజీ ఎం.పి రావుల చంద్రశేఖర్ రెడ్డి ముఖ్య అతిథిలుగా హాజరై పలుస శైలజా శంకర్ గౌడ్ దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శంకర్ గౌడ్ తన అంకితభావంతో పనిచేసి ఉపాధ్యాయ వృత్తికి వన్నె తెచ్చారని రిటైర్మెంట్ తర్వాత తన శేషజీవితాన్ని కాదు తన అనుభవంతో సమాజ సేవకు విశేషమైన జీవితాన్ని ఉపయోగించాలని సూచించారు. శంకర్ గౌడ్ రిటైర్మెంట్ గురువారం జరిగిందనీ నేడు తన పుట్టినరోజు కావడం యాదృచ్ఛికం అయినా సమాజములో శంకర్ గౌడ్ నూతన పాత్ర పోషించటానికి నాంది కావాలని ఆకాంక్షించారు. సాహితీ కళా వేదిక ప్రారంభించి ఎందరో కళాకారులను, సంస్కృతి సాంప్రదాయాలను సమాజానికి తెలియజేశారని వారి ముమ్ముందు చేయబోయే కార్యక్రమాలకు తమ సహకారం ఉంటుందని మరోసారి వారికి పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు. అదే విధంగా మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఏ రంగంలోనైనా ఉన్నత శిఖరాలకు చేరాలంటే గురువుల బోధన, ఆశీర్వాదం ముఖ్యమని అటువంటి ఉపాధ్యాయ వృత్తిని నిర్వర్తించిన శంకర్ గౌడ్ ధన్యజీవి అని కొనియాడారు. శంకర్ గౌడ్ ఉపాధ్యాయుడు అయిన ప్రవృతి రీత్యా ఎన్నో సాంస్కృతిక కార్యక్రమాలు, సమాజ సేవలు చేశారని వారు స్థాపించిన కళా సాహితీ వేదిక భవిష్యత్తు తరాలకు మార్గదర్శనమైందని అన్నారు. వనపర్తి సంస్థానం విద్యకు, సాగునీరు, తాగు నీరుకు పాలకులు పెట్టింది పేరని అటువంటి మన వనపర్తిని పాలకులు ఎవరైనా బ్రాండ్ ఇమేజ్ కాపాడాలని సూచించారు. ఈ కార్యక్రమములో గట్టు యాదవ్, వామన్ గౌడ్, వాకిటి శ్రీధర్, పలుస రమేష్ గౌడ్, నందిమల్ల అశోక్, ఉపాధ్యాయులు రవిప్రసాద్, కంటే ఆంజనేయులు, వరప్రసాద్, జన జ్వాల రాధాకృష్ణ, రాజారాం ప్రకాష్, షేక్ జహంగీర్, బండారు కృష్ణ, ఉంగ్లం తిరుమల్, నాగన్న యాదవ్, ఆవుల రమేష్, యుగంధర్ రెడ్డి, చిట్యాల రాము తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ సీజ్ చేసిన పోలీసులు

హైదరాబాద్ (సాక్ష్యం న్యూస్) ఆగష్టు 01,మండల పరిధిలోని తాటికుంట రిజర్వాయర్ నుండి అక్రమంగా ఇసుక తరలిస్తుండగా



ట్రాక్టర్ను మల్దకల్ పోలీసులు సీజ్ చేశారు. పెంచికలపాడు గ్రామానికి చెందిన ట్రాక్టర్ తాటికుంట డ్యాం నుంచి ఇసుకని అక్రమంగా మద్దెలబండ గ్రామము మీదుగా మల్దకల్ గ్రామానికి తరలిస్తుండగా మల్దకల్ ఎస్సై నందికర్ ఆదేశాలు మేరకు సిబ్బంది తెలుగు లక్ష్మన్న,నవీన్ ట్రాక్టర్ ను తనిఖీ చేసి, మల్దకల్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. ట్రాక్టర్కు ఇసుక అనుమతి పత్రాలు అడుగగా డ్రైవర్ ఎలాంటి పత్రాలు లేవని తెలిపారు. పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## ప్రజలకు ఉత్తమ సేవలు అందించడం ద్వారానే తగిన గుర్తింపు వస్తుంది

- జిల్లా ఎస్పీ టి శ్రీనివాసరావు





హైదరాబాద్ (సాక్ష్యం న్యూస్) ఆగష్టు 01, పదవి విరమణ పొందిన ఏ ఎస్సై అమర్నాథ్ ను జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు ఘనంగా సత్కరించి,వీడ్కోలు పలికారు. ప్రజలకు ఉత్తమ సేవలు అందించడం ద్వారానే పోలీస్ శాఖకు,వ్యక్తులకు తగిన గుర్తింపు వస్తుందని జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస రావు అన్నారు. శుక్రవారం పదవి విరమణ పొందిన గద్వాల్ రూరల్ ఏ ఎస్సై అమర్నాథ్ ను జిల్లా ఎస్పీ తమ ఛాంబర్ లో ఘనంగా సత్కరించి, వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, 1990లో అమర్నాథ్ కానిస్టేబుల్ గా నియామకమై,తర్వాత కాలంలో హెడ్ కాన్స్టేబుల్ గా,ఎ ఎస్సై గా పదోన్నతి పొంది, ప్రస్తుతం గద్వాల్ రూరల్ పోలీస్ స్టేషన్ నందు ఎ ఎస్సై గా ఎంతో బాధ్యతగా విధులు నిర్వహించారని, దాదాపుగా 35 సంవత్సరాలు పోలీసు శాఖలో విశిష్ట సేవలు అందించి నేడు పదవి విరమణ చేయడం తీరని లోటు అన్నారు. వారు పోలీసు శాఖకు అందించిన సేవలు మారువలేనివని వారి సేవలను కొనియాడారు. రిటైర్మెంట్ అనంతరం పోలీసు శాఖ నుండి వారికి రావలసిన అన్నిరకాల రిటైర్మెంట్ బెన్ఫిట్స్ సకాలంలో అందేవిధంగా చూస్తామని,రిటైర్మెంట్ అనంతరం కూడా ఆ భగవంతుడు ఆయనకు ఆయురారోగ్యాలు ఇవ్వాలని, మిగిలిన శేష జీవితం అతని కుటుంబంతో సంతోషంగా, ఆరోగ్యంగా గడపాలని ఆకాంక్షించారు. జిల్లా పోలీస్ శాఖ తరపున వారికి, వారి కుటుంబాలకు ఎల్లవేళలా సహాయ, సహకారం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డి ఎస్పీ మొగులయ్య,ఎఓ సతీష్,గద్వాల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఎస్సై శ్రీకాంత్,రిటైర్డ్ అవుతున్న కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వన మహెూత్సవంలో పాల్గొన్న మంత్రి వాకిటి శ్రీహరి

- సాంఘిక సంక్షేమ గురుకులంలో వన మహెూత్సవంలో సౌకర్యాలేమిపై మంత్రి వాకిటి అసంతృప్తి









హైదరాబాద్ (సాక్ష్యం న్యూస్) ఆగష్టు 01,సంగంబండ గురుకుల బాలికల పాఠశాలలో వన మహెూత్సవంలో నాటిన మొక్కలు పెంపకంలో శ్రద్ధ చూపడంలో రాష్ట్ర వ్యాప్తంగా సంగంబండ గురుకుల బాలికల పాఠశాల విద్యార్థులను రోల్ మోడల్ గా గుర్తించేలా ఉఃడాలని మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. అంతకు ముందు ఈ కార్యక్రమ ఏర్పాట్లు వసతులు సరిగా లేవని విద్యార్థులతో మాట్లాడెందుకు స్టేజి మైక్ ఏర్పాట్ల లేమి పై మంత్రి వాకిటి శ్రీహరి అధికారులపై అసంతృప్తి వ్యక్తం చేశారు. శుక్రవారం నారాయణపేట జిల్లా మఖ్తల్ మండలం సంగంబండ గ్రామ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 75వ వన మహెూత్సవ కార్యక్రమాన్ని పురస్కరించుకొని పాఠశాల ఆవరణలో విద్యార్థినీ విద్యార్థులతో కలిసి రాష్ట్ర పశుసంవర్ధక క్రీడల యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి మొక్కలు నాటి ఆయన మాట్లాడుతూ విద్యార్థిగా ఉన్నప్పుడు తల్లిదండ్రుల పేరునా నాటిన మొక్కను చూస్తూ చదువులో దినదినా అభివృద్ధి చెందుతూ తాను నాటిన మొక్కపెరిగేందుకు శ్రద్ధ తీసుకోవాల్సిన అవసరం ఉందని మంత్రి అన్నారు. సాంఘిక సంక్షేమ బాలికల గురుకులలో 450 మంది విద్యార్థినీలు పని చేసే సిబ్బంది కలిపి 500 మంది ఉంటారని వారందరూ తప్పనిసగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని పెంచితే సాంఘిక సంక్షేమ గురుకులం ఫారెస్ట్ వనంలా కనబడాలన్నారు. నేడు విద్యార్థులు తమ తల్లిదండ్రుల పేరుపై నాటిన మొక్కను 10 సంవత్సరాల తర్వాత వచ్చి చూస్తే ఈ పాఠశాల ప్రాంగణం వనంలా కనిపించాలని అందులో వారు నాటిన మొక్కను చూస్తే ఎంతో సంతోషం కలుగుతుందన్నారు. కాబట్టి ప్రతి ఒక్క విద్యార్థి వారి తల్లిదండ్రుల పేర్లపై ఒక్కొక్క మొక్క నాటి ఆ మొక్క పెరిగేందుకు విద్యార్థిని శ్రద్ధ శ్రద్ధ తీసుకుంటుందని ఇందుకు ఇక్కడ పని చేస్తున్న ఉపాధ్యాయులు శ్రద్ధ తీసుకోవాలన్నారు. మొక్కలు నాటడంలో అధికారులు మొక్కకు మొక్క మధ్య దూరాన్ని చూసి మొక్కలు నాటేందుకు ఏర్పాటు చేయాలన్నారు. అంతేకాకుండా మొక్కలకు నీరు అందే విధంగా పైప్ లైన్ ఏర్పాటు ట్యాప్ కనెక్షన్ ఏర్పాట్లను చేయాలన్నారు. వన మహెూత్సవంలో మొక్కల పెంపకంలో సంగంబండ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలను రాష్ట్రం మొత్తం ఒక రోల్ మాడల్ గా గుర్తించి రాష్ట్రంలోని అన్ని పాఠశాల్లో ఇదె పద్దతి ఆచర్ణలో పెట్టేందుకు కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ శ్రీనివాసులు,డిఎఫ్ ఓ ప్రసాద్ రెడ్డి,డిఆర్ డి ఏ.పిడి మొగలప్ప,ఎంపీడీవో రమేష్,గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ చంద్రకళ, పార్టీ కార్యకర్తలు నాయకులు గ్రామస్తులు విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.



# శుభ్‌మన్ గిల్ ఆల్‌టైమ్ రికార్డ్

లండన్ ఓవల్ టెస్టులో టీమ్‌ఇండియా కెప్టెన్ శుభ్‌మన్ గిల్ చరిత్ర సృష్టించాడు. ఈ సీజన్‌లో తొలి మ్యాచ్ నుంచి ఫుల్ ఫామ్‌లో ఉన్న గిల్ తాజాగా ఐదో టెస్టులో 46ఏళ్ల రికార్డును బ్రేక్ చేశాడు. ఐదో టెస్టు తొలి రోజు మ్యాచ్‌లో గిల్ లంచ్ బ్రేక్ సమయానికి (15) పరుగులు చేశాడు. దీంతో ఓ టెస్టు సిరీస్‌లో అత్యధిక పరుగులు బాదిన భారత కెప్టెన్‌గా గిల్ రికార్డుల్లోకెక్కాడు. ఈ క్రమంలోనే మాజీ కెప్టెన్ సునీల్ గావస్కర్ రికార్డ్ బ్రేక్ చేశాడు. ప్రస్తుతం గిల్ ఈ సిరీస్‌లో 743 పరుగులు చేశాడు. గతంలో ఈ లిస్ట్‌లో సునీల్ గావస్కర్ 732 పరుగులతో టాప్‌లో ఉన్నాడు. 1978–79లో వెస్టిండీస్‌పై గావస్కర్ ఈ స్కోర్ సాధించాడు. దీంతో దాదాపు 46ఏళ్లుగా గావస్కర్ టెస్టు సిరీస్‌లో అత్యధిక పరుగులు బాదిన కెప్టెన్‌గా కొనసాగుతూ వచ్చాడు. తాజా సిరీస్‌లో గిల్ ఈ రికార్డును బ్రేక్ చేశాడు. కాగా, ఈ సిరీస్‌లో గిల్ ఇప్పటికే 743 పరుగులు చేశాడు. 9 ఇన్నింగ్స్‌ల్లో 92.88 సగటుతో గిల్ ఈ గణాంకాలు నమోదు చేశాడు. ఇందులో నాలుగు సెంచరీలు ఉన్నాయి. అలాగే ఈ సిరీస్‌లో టాప్ స్కోరర్‌గానూ గిల్ అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. అయితే ఓ టెస్టు సిరీస్‌లో అత్యధిక పరుగులు బాదిన టీమ్‌ఇండియా ప్లేయర్లలో గావస్కర్ 774 పరుగులతో టాప్‌లో ఉన్నాడు.

ఈ మ్యాచ్‌లోనే గిల్ ఈ రికార్డు కూడా బ్రేక్ చేసే ఛాన్స్ ఉంది. టెస్టు హిస్టరీలో సింగిల్ సిరీస్‌లో ఓ ప్లేయర్ బాదిన అత్యధిక పరుగులు 974. ఆస్ట్రేలియా లెజెండరీ క్రికెటర్ డాన్ బ్రాడ్‌మన్ 1930లో యాషెస్ సిరీస్‌లో ఇంగ్లాండ్‌పై 974 పరుగులు చేశాడు. అలాగే ఈ సిరీస్‌లో బ్రాడ్‌మన్ మొత్తం 4 సెంచరీలు సాధించాడు. గత 95 ఏళ్ల నుంచి టెస్టు సిరీస్‌లో అత్యధిక పరుగులు నమోదు చేసిన రికార్డ్ బ్రాడ్‌మన్ పేరిటే కొనసాగుతూ వస్తోంది. ప్రస్తుత సిరీస్‌లో ఈ రికార్డ్ బ్రేక్ చేసేందుకు గిల్‌కు ఛాన్స్ ఉంది. ఈ సిరీస్‌లో ఇప్పటిదాకా గిల్ 743లి పరుగులు చేశాడు. మరో 231 పరుగులు చేస్తే, గిల్ వరల్డ్ రికార్డ్ బ్రేక్ చేసిన బ్యాటర్ అవుతాడు. ఈ మ్యాచ్‌లో ఇంకో రెండు ఇన్నింగ్స్‌లు ఆడాల్సి ఉంది. రెండో ఇన్నింగ్స్‌ల్లోనూ భారీ ఇన్నింగ్స్ ఆడితేనే గిల్‌కు ఆ ఘనత సాధించే ఛాన్స్ ఉంది. మరి గిల్ ఏం చేస్తాడో చూడాలి!ప్రస్తుత సిరీస్‌లో గిల్ శతకాల మోత మోగిస్తున్నాడు. ఇటీవల మాంచెస్టర్ వేదికగా జరిగిన నాలుగో టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో సెంచరీతో రాణించారు. ఈ సిరీస్‌లో గిల్‌కు అది నాలుగో శతకం. తొలి టెస్టులో శతకం బాదగా, ఎడ్జ్‌బాస్టన్ టెస్టులో (269 పరుగులు, 161 పరుగులు) రెండు సెంచరీలు నమోదు చేశాడు. దీంతో క్రికెట్ ద్వైపాక్షిక టెస్టు సిరీస్‌లో అత్యధిక సెంచరీలు బాదిన కెప్టెన్‌గా దిగ్గజాలు సునీల్ గావస్కర్, డాన్ బ్రాడ్‌మన్ మన్ రికార్డును సమం చేశాడు.

## టెస్టు ఫార్మాట్‌లో రాణించిన

# కరుణ్ నాయర్

భారత క్రికెట్‌లో ఒకప్పుడు తారాజువ్వలా దూసుకొచ్చి అంతలోనే తెరమరుగైన క్రికెటర్ కరుణ్ నాయర్ సుదీర్ఘ విరామం తర్వాత మళ్లీ టెస్టు ఫార్మాట్‌లో సత్తా చాటాడు. ఓవల్ మైదానం వేదికగా ఇంగ్లండ్‌తో జరుగుతున్న టెస్ట్ సిరీస్‌లో భాగంగా చివరి మ్యాచ్‌లో 52 పరుగులతో నాటౌట్‌గా నిలిచిన నాయర్, భారత్‌కు దన్నుగా నిలిచాడు. దాదాపు దశాబ్దం క్రితం ఇంగ్లండ్‌పై చేసిన అజేయ ట్రిపుల్ సెంచరీ తర్వాత, టెస్టుల్లో అతని మొదటి 50ం స్కోరు ఇదే కావడం విశేషం. అంటే సరిగ్గా 3,148 రోజుల నిరీక్షణ తర్వాత కరుణ్ నాయర్ యాభైకి పైగా పరుగులు చేయడం ఇప్పుడే కావడం గమనార్హం. ఈ సిరీస్‌లోని మొదటి మూడు టెస్టుల్లో కరుణ్ ప్రదర్శన అంతంత మాత్రంగానే ఉంది. మొదటి టెస్టులో ఓ ఇన్నింగ్స్‌లో ఏకంగా డకౌట్ అయ్యాడు, మరో ఇన్నింగ్స్‌లో 20 పరుగులు చేశాడు. రెండో టెస్టులో 31, 26 పరుగులు చేశాడు. మూడో టెస్టులో 40 పరుగులు చేసి కొంత ఆశలు రేపినప్పటికీ, తర్వాతి ఇన్నింగ్స్‌లో 14 పరుగులకే పరిమితమయ్యాడు. దీంతో నాలుగో టెస్టుకు అతన్ని జట్టు నుంచి తప్పించారు. అయితే, చివరిదైన ఐదో టెస్టుకు మళ్లీ అతనికి అవకాశం దక్కింది, ఈసారి అతను ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని అద్భుతమైన హాఫ్ సెంచరీతో అదరగొట్టాడు. మామూలు పరిస్థితుల్లో ఆడితే కరుణ్



నాయర్ అర్ధ సెంచరీకి ఇంత ప్రాముఖ్యం లభించేది కాదు. ఓవల్ పిచ్ పచ్చగా, బౌలర్లకు అనుకూలంగా ఉన్న పరిస్థితుల్లో, పైగా మబ్బులు కమ్మేసిన వాతావరణంలో బ్యాటింగ్ చేయడం భారత బ్యాట్స్‌మెన్‌లకు సవాలుగా మారింది. భారత జట్టు 83/3 తో కష్టాల్లో ఉన్నప్పుడు కరుణ్ నాయర్ క్రీజులోకి వచ్చాడు. తన అనుభవాన్ని రంగరించి బ్యాటింగ్ చేస్తూ 98 బంతుల్లో 52 పరుగులు చేశాడు. అతని ఇన్నింగ్స్‌లో 7 బౌండరీలు ఉన్నాయి. జట్టు స్కోరు 200 దాటడంలో, వాషింగ్టన్ సుందర్‌తో కలిసి 51 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పడంలో నాయర్ కీలక పాత్ర పోషించాడు. పిచ్ కఠినంగా ఉండటం, ఒకవైపు వికెట్లు పడిపోతున్న సమయంలో ఇంగ్లాండ్ బౌలర్లకు ఎదొరొడ్డి 52 పరుగులతో అజేయంగా నిలవడంతో మొదటి రోజు ఆటలో కరుణ్ ప్రత్యేకంగా నిలిచాడు. 2016 డిసెంబర్ 19న చెన్నైలో ఇంగ్లండ్‌తో జరిగిన టెస్టులో కరుణ్ నాయర్ అద్భుతమైన అజేయ 303 పరుగులు చేశాడు. అది అతని టెస్టు కెరీర్‌లో కేవలం మూడో టెస్టు మాత్రమే. ఆ ఇన్నింగ్స్‌లో 32 ఫోర్లు, 4 సిక్సర్లు ఉన్నాయి. వీరేంద్ర సెహ్వాగ్ తర్వాత ట్రిపుల్ సెంచరీ సాధించిన రెండో భారత బ్యాట్స్‌మెన్‌గా నాయర్ చరిత్ర సృష్టించాడు. ఆ సమయంలో కరుణ్ నాయర్‌పై టీమిండియా ఎన్నో ఆశలు పెట్టుకున్నా ఆ స్థాయిలో మళ్లీ ప్రదర్శన చేయలేకపోయాడు. తర్వాత అతని ఫామ్ కూడా పడిపోయింది. జట్టులో అతనికి చాలాసార్లు అవకాశం ఇచ్చినా సద్వినియోగం చేసుకోలేకపోయాడు. దీంతో అతను జట్టు నుంచి దూరమయ్యాడు. ఆ తర్వాత సుమారు ఎనిమిది సంవత్సరాల పాటు భారత టెస్టు జట్టుకు దూరమయ్యాడు. జాతీయ జట్టుకు దూరమైనప్పటికీ, కరుణ్ నాయర్ దేశీయ క్రికెట్‌లో నిలకడగా రాణించాడు. 2023–24 దేశీయ సీజన్‌కు ముందు కర్ణాటక నుంచి విదర్భకు మారిన తర్వాత అతని కెరీర్ కాస్త గాడినపడింది. 2023–24 సీజన్‌లో అతను 10 మ్యాచ్‌లలో 690 పరుగులు చేశాడు. ఆ తర్వాత 2024–25 రంజీ ట్రోఫీలో మరింత మెరుగ్గా రాణించి 9 మ్యాచ్‌లలో 863 పరుగులు సాధించాడు. రంజీ ఫైనల్‌లో కేరళపై సెంచరీ చేసి విదర్భకు మూడో రంజీ ట్రోఫీ అందించడంలో కీలకపాత్ర పోషించాడు. దీంతో దాదాపు ఎనిమిది సంవత్సరాల తర్వాత కరుణ్ నాయర్‌కు ప్రస్తు ఇంగ్లాండ్ టూర్‌లో చోటు దక్కింది. 33 ఏళ్ల కరుణ్ నాయర్ ఇప్పటివరకు భారత జట్టు తరపున 9 టెస్ట్ మ్యాచ్‌లు ఆడాడు (ఓవల్ టెస్ట్‌ను మినహాయించి). ఈ 9 టెస్టుల్లో 13 ఇన్నింగ్స్‌లలో అతను 505 పరుగులు చేశాడు, ఇందులో ఒక ట్రిపుల్ సెంచరీ ఉంది. అతని టెస్ట్ కెరీర్ సగటు సుమారు 38.84. టెస్ట్ క్రికెట్‌తో పాటు, కరుణ్ భారత్ తరపున 2 వన్డే ఇంటర్నేషనల్ మ్యాచ్‌లు కూడా ఆడాడు. ఇందులో 46 పరుగులు సాధించాడు. దేశీయ క్రికెట్‌లో కర్ణాటక తరపున అతను అసాధారణ ప్రదర్శన చేశాడు, ముఖ్యంగా రంజీ ట్రోఫీలో స్థిరమైన స్కోరింగ్‌తో తన సత్తా చాటాడు. 8 సంవత్సరాల విరామం తర్వాత, లీడ్స్‌లో జరిగిన టెస్ట్ మ్యాచ్‌తో అతను భారత టెస్ట్ జట్టులోకి తిరిగి ప్రవేశించాడు.



## 224పరుగులకు ఆలౌటైన టీమిండియా

### అర్ధ సెంచరీతో ఆదుకున్న కరుణ్ నాయర్

### 5/33తో రాణించిన గస్ అట్కిన్సన్ ఫైఫర్

ఇంగ్లాండో తో జరుగుతున్న ఆఖరిదైన ఐదో టెస్టులో టీమిండియా ఓ మాదిరి స్కోరుకే పరిమితమైంది. సవాలు విసిరే ఈ పిచ్ పై శుక్రవారం రెండో రోజు ఆట ప్రారంభమైన కాసేపటికే తొలి ఇన్నింగ్స్ లో 69.4 ఓవర్లలో 224పరుగులకు ఆలౌటైంది. వెటరన్ బ్యాటర్ కరుణ్ నాయర్ అర్ధ సెంచరీ (109 బంతుల్లో 57, 8 ఫోర్లు)తో టాప్ స్కోరర్ గా నిలిచాడు. ఇంగ్లీష్ బౌలర్లలో గస్ అట్కిన్సన్ ఫైఫర్ (5/33)తో సత్తా చాటాడు. ఈ మ్యాచ్ లోనే చోటులో దక్కించుకున్న కరుణ్.. జట్టులో ఏకైక ఫిఫ్టీతో తన స్థానానికి న్యాయం చేశాడు. మరోవైపు ఈ మ్యాచ్ కు గాయం కారణంగా క్రిస్ వోక్స్ దూరమయ్యాడు. టెయిలెండర్లు త్వరగా ఔటయ్యే బలహీనతను టీమిండియా మరోసారి ప్రదర్శించింది. శుక్రవారం రెండోరోజు ఉదయం 204/6 తో తొలి ఇన్నింగ్స్ ను కొనసాగించిన భారత్ మరో 20 పరుగులు జోడించి మిగతా నాలుగు వికెట్లను కోల్పోయింది. 218 పరుగుల వద్ద కరుణ్ ను జోష్ టంగ్ ఎల్బీగా ఔట్ చేశాడు. ఆ తర్వాత గస్ అట్కిన్సన్ త్వరగా మూడు వికెట్లను తీసి, ఫైఫర్ ను నమోదు చేశాడు. వరుసగా వాషింగ్టన్ సుందర్ (26), మహ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ లను డకౌట్ చేశాడు. దీంతో ఓ మాదిరి స్కోరుకే టీమిండియా పరిమితమైంది. ఈ వికెట్ పై 280 పరుగుల యావరేజీ స్కోరు కాగా, టీమిండియా ఆ మార్కును దాటలేక పోయింది. ఇక ఈ మ్యాచ్ లో బౌలింగ్ లైనప్ లో ముగ్గురు పేసర్లతోనే బరిలోకి దిగింది. మహ్మద్ సిరాజ్ వరుసగా సిరీస్ లో ఐదో టెస్టు ఆడుతుండగా, ప్రసిధ్, ఆకాశ్ దీప్ రీ ఎంట్రీ ఇచ్చారు. కేవలం ముగ్గురు పేసర్లతోనే బరిలోకి దిగుతుండటంతో వీలైనంత త్వరగా వికెట్లను తీయాలని విశ్లేషకులు సూచిస్తున్నారు. ఇక ఈ మ్యాచ్ లో ఇరుజట్లు నాలుగేసి మార్పులతో బరిలోకి దిగిన సంగతి తెలిసిందే. రిషభ్ పంత్, శార్దూల్ ఠాకూర్, అన్షుల్ కాంబోజ్, జస్ ప్రీత్ బుమ్రా ల స్తానాల్లో ధ్రువ్ జురెల్, కరుణ్ నాయర్, ప్రసిధ్, ఆకాశ్ దీప్ బరిలోకి దిగుతున్నారు. ఇక ఇంగ్లాండ్ జట్టులో కెప్టెన్ బెన్ స్టోక్స్, జోఫ్రా ఆర్చర్, బ్రైడెన్ కార్స్, లియామ్ డాసన్ లు ఈ మ్యాచ్ కు దూరమయ్యారు. వారి స్థానాల్లో జాకబ్ బెతెల్, గస్ అట్కిన్సన్, జోష్ టంగ్, జామీ ఒవర్టన్ లు జట్టులోకి వచ్చారు. ఇక ఐదు టెస్టుల అండర్సన్–టెండూల్కర్ ట్రోఫీలో 2–1తో ఇంగ్లాండ్ ఆధిక్యంలో ఉన్న సంగతి తెలిసిందే.

## అంపైర్ ధర్మసేనపై టీమ్‌ఇండియా ఫ్యాన్స్ ఆగ్రహం

ఓవెల్ వేదికగా ఇంగ్లాండ్, భారత్ ఐదో టెస్టు జరుగుతోంది. టాస్ ఓడి టీమ్‌ఇండియా బ్యాటింగ్‌కు దిగగా.. 23 ఓవర్ల వద్ద వర్షం అంతరాయం కలిగించింది. దీంతో మ్యాచ్‌ను కొద్దిసేపు ఆపేయాల్సిన పరిస్థితి వచ్చింది. ఆ సమయానికి భారత్ స్కోరు 72/2 గా ఉండగా.. క్రీజులో సాయి సుదర్శన్ (25లి), శుభ్‌మన్ గిల్ (15లి) ఉన్నారు. అయితే ఈ మ్యాచ్‌లో జరిగిన ఓ సంఘటన ఇప్పుడు సోషల్ మీడియాలో తీవ్రంగా విమర్శలు గుప్పిస్తుంది. ఆన్‌ఫీల్డ్ అంపైర్లలో ఒకరైన కుమార్ ధర్మసేనపై టీమ్‌ఇండియా ఫ్యాన్స్ ఇప్పుడు నెట్టింట దుమ్మెత్తిపోస్తున్నారు. ఇంగ్లాండ్ అడగబోతున్న రివ్యూకి ఆ అంపైర్ ముందే సైగలు



చేయడమే దానికి ప్రధాన కారణం. ఇంగ్లాండ్ బౌలర్ జోష్ టంగ్ వేసిన 13వ ఓవర్‌లో రెండో బంతిని సాయి సుదర్శన్ ఆడాడు. ఇన్‌స్వింగ్ యార్కర్‌గా వచ్చిన ఈ బంతిని డిఫెండ్ చేసుకోబోయి టీమ్‌ఇండియా బ్యాటర్ సాయి సుదర్శన్ కింద పడిపోయాడు. అయితే అప్పటికే ఆ బంతి బ్యాటును తాకింది. దాన్ని గమనించని బౌలర్, ఇతర ఇంగ్లాండ్ ఆటగాళ్లు ఎల్బీడబ్ల్యూ కోసం అప్పీల్ చేశారు. అయితే అదే సమయంలో అంపైర్ గా వ్యవహరిస్తున్న కుమార్ ధర్మసేన.. 15 సెకన్ల రివ్యూ సమయం అవ్వకముందే ఇంగ్లాండ్ ఆటగాళ్లకు సైగలు చేస్తూ హింట్ ఇచ్చాడు. ఆ బంతి ఇన్‌సైడ్ ఎడ్జ్ తాకిందని చేతి వేళ్లతో బౌలర్ జోష్ టంగ్‌కు సిగ్నల్ ఇచ్చాడు. దీంతో ఇంగ్లాండ్ జట్టు ఆ బంతికి రివ్యూకు వెళ్లలేదు. ఒకవేళ ఆ బంతికి ఇంగ్లాండ్ ఆటగాళ్లు రివ్యూ కోరితే వాళ్లకు ఓ రివ్యూ పోయేది. అయితే ఈ క్రమంలో ఇంగ్లాండ్ రివ్యూ కోల్పోకుండా అంపైర్ కాపాడదని నెటిజన్లు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. అందుకు సంబంధించిన వీడియో ఇప్పుడు వైరల్ అయ్యింది.

## వరుసగా విఫలమౌతున్న జైస్వాల్

తన తొలి ఆస్ట్రేలియా పర్యటనలో యశస్వి జైస్వాల్ తన అద్భుతమైన బ్యాటింగ్‌తో అందరినీ ఆకట్టుకున్నాడు. అలాంటి పరిస్థితిలో, ఇంగ్లాండ్ పర్యటనలో కూడా యువ భారత ఓపెనర్ నుంచి ఇలాంటి ప్రదర్శన ఆశించారు. దీనికి తోడు, జైస్వాల్



కూడా ఇలాంటి ఆరంభాన్ని పొంది మొదటి ఇన్నింగ్స్‌లో అద్భుతమైన సెంచరీ సాధించాడు. కానీ ఆ తర్వాత, అతని ప్రదర్శన ప్రత్యేకంగా ఏం లేదు. ఇప్పుడు, జైస్వాల్ ఓవల్ టెస్ట్ తొలి ఇన్నింగ్స్‌లో కూడా సింగిల్ డిజిట్‌కే అలసిపోయాడు. ఈ విధంగా, ఈ సిరీస్‌లో ఆరోసారి, అతను 50 కంటే తక్కువ స్కోరుకే ఔటయ్యాడు. కానీ, అతను 7వ సారి కూడా అదే విధంగా ఔట్ కావడం జట్టు ఆందోళనలను పెంచింది. భారత్, ఇంగ్లాండ్ మధ్య జరుగుతున్న టెస్ట్ సిరీస్‌లో చివరి మ్యాచ్ జులై 31న ప్రారంభమైంది. ఈ మ్యాచ్ లోనూ టాస్ ఓడిన టీం ఇండియా ముందుగా బ్యాటింగ్ ప్రారంభించింది. కానీ ఈసారి కూడా టీం ఇండియాకు మంచి ఆరంభం లభించలేదు. నాల్గవ ఓవర్ లో జైస్వాల్ ను గస్ అట్కిన్సన్ ఎల్బీడబ్ల్యూగా అవుట్ చేసి జట్టుకు తొలి షాక్ ఇచ్చాడు. ఈ ఇన్నింగ్స్‌లో జైస్వాల్ మరోసారి టీం ఇండియాకు భారీ ఆరంభం ఇవ్వలేకపోయాడు. ఎందుకంటే, అతను కేవలం 2 పరుగులకే ఔటయ్యాడు. ఈ సిరీస్‌లో ఇంగ్లాండ్‌తో జరిగిన తొలి టెస్ట్ మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లో జైస్వాల్ సెంచరీ చేశాడు. తర్వాతి మ్యాచ్‌లో కూడా జైస్వాల్ ఇలాంటి ప్రదర్శన చేస్తాడని ఊహించారు. కానీ, తర్వాతి 8 వరుస ఇన్నింగ్స్‌లలో జైస్వాల్ బ్యాటింగ్‌తో కేవలం 2 అర్ధ సెంచరీలు మాత్రమే చేశాడు. 4 సార్లు సింగిల్ ఫిగర్‌కు అవుట్ అయ్యాడు. వీటిలో, జైస్వాల్ 2 సార్లు తన ఖాతాను కూడా తెరవలేకపోయాడు. మొత్తం మీద, ఈ సిరీస్‌లో అతని స్కోర్లు వరుసగా 101, 4, 87, 28, 13, 0, 58, 0, 2గా ఉన్నాయి. తక్కువ స్కోరు మాత్రమే కాకుండా, ఈ సిరీస్‌లో జైస్వాల్‌ను ఔట్ చేసిన విధానం కూడా ప్రశ్నలను లేవనెత్తింది. వాస్తవానికి, జైస్వాల్ ఈ సిరీస్‌లోని 9 ఇన్నింగ్స్‌లలోనూ వికెట్ సమర్పించుకున్నాడు. వాటిలో 7 ఇన్నింగ్స్‌లలో అతను అదే లోపానికి బలి అయ్యాడు. నిజానికి, కుడిచేతి వాటం ఫాస్ట్ బౌలర్ అయిన జైస్వాల్, వికెట్ చుట్టూ తిరిగినప్పుడల్లా %ాదీఔ% లేదా స్లిప్‌లో క్యాచ్ అయ్యాడు. దీని అర్థం జైస్వాల్ బలహీనత ఇంగ్లాండ్‌లో బాగా తెలిసింది. అందువల్ల, రాబోయే రోజుల్లో ఈ లోపాన్ని సరిదిద్దడం జైస్వాల్‌కు సవాలుగా ఉంటుంది.

## కరుణ్ నాయర్, ప్రసిద్ధ్ కృష్ణకు ఇదే చివరి అవకాశం!

టీమ్ ఇండియాలో నాలుగు ప్రధాన మార్పులు చోటు చేసుకున్నాయి. గాయపడిన వికెట్ కీపర్ బ్యాట్స్‌మన్ రిషబ్ పంత్ స్థానంలో ధ్రువ్ జురెల్‌కు అవకాశం ఇచ్చారు. ఫాస్ట్ బౌలర్ జస్‌ప్రీత్ బుమ్రా స్థానంలో ప్రసీద్ కృష్ణకు, శార్దూల్ ఠాకూర్ స్థానంలో కరుణ్ నాయర్‌కు, అన్షుల్ కాంబోజ్ స్థానంలో ఆకాష్ దీప్‌కు అవకాశం ఇచ్చారు. అయితే ముఖ్యంగా కరుణ్ నాయర్, ప్రసిద్ధ్ కృష్ణకు బహుషా ఇదే చివరి అవకాశం అయ్యే ప్రమాదం ఉంది. ఒక వేళ వాళ్లు ఇందులోనూ రాణిచలేకపోతే. కరుణ్ నాయర్ కు చివరి అవకాశం లభించింది. తొలి మూడు మ్యాచల్లో బాగా రాణించకపోవడంతో కరుణ్ 4వ టెస్ట్ మ్యాచ్ కు దూరమయ్యాడు. ఇప్పుడు శార్దూల్ ఠాకూర్ స్థానంలో కరుణ్ ను జట్టులోకి తీసుకున్నారు. కాబట్టి కరుణ్ తన కెరీర్ ను కాపాడుకోవాలంటే డూ ఆర్ డై మ్యాచ్ అయిన ఓవల్ టెస్ట్ మ్యాచ్



లో మెరవాలి. జట్టు పేసర్ జస్ప్రీత్ బుమ్రా వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా జట్టుకు దూరంగా ఉన్నాడు. అతని స్థానంలో ప్రసీద్ కృష్ణకు ప్లేయింగ్ ఎలెవన్‌లో స్థానం కల్పించారు. ప్రసీద్ కూడా ఈ సిరీస్‌లో పెద్దగా రాణించలేదు. అందువల్ల అతన్ని కూడా జట్టు నుండి తొలగించారు. కానీ ఇప్పుడు ప్రసీద్‌కు చివరి టెస్ట్‌లో చివరి అవకాశం దొరికింది. గాయం కారణంగా టీం ఇండియా వికెట్ కీపర్ బ్యాట్స్‌మన్ రిషబ్ పంత్ చివరి టెస్ట్‌కు దూరమయ్యాడు. అందువలన ధ్రువ్ జురెల్‌కు అవకాశం లభించింది. ఈ టెస్ట్ సిరీస్‌లో రిషబ్ పంత్ మంచి ఫామ్‌లో ఉన్నాడు, కానీ గాయం కారణంగా అతను జట్టుకు దూరమయ్యాడు. ఇప్పుడు అతనికి జట్టులో స్థానం లభించడంతో ధ్రువ్ జురెల్ బాగా రాణించాల్సి ఉంటుంది. ఈ సిరీస్ మొత్తంలో ఒక్క అవకాశం కూడా దక్కని అతికొద్ది మంది ఆటగాళ్లలో కుల్దీప్ ఒకడు. ఇంగ్లాండ్ జట్టులో ప్రధాన స్పిన్నర్‌గా వచ్చిన కుల్దీప్ బెంచ్ మీద వేచి ఉండటం తప్ప మరేమీ చేయలేకపోయాడు. అతనితో పాటు అభిమన్యు ఈశ్వరన్, అర్ష్‌దీప్ సింగ్ కూడా అవకాశం దక్కకుండా బెంచ్ మీద కూర్చోవాల్సి వచ్చింది. అయితే ఈ మ్యాచ్‌లోనూ రాణించకుంటే కరుణ్ నాయర్ ఇక అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్ ఇవ్వాల్సిందే అనే ప్రచారం జరుగుతోంది.

## బుమ్రాపై బీసీసీఐ సీరియస్?

టీమిండియా స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా విషయంలో భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) ఆగ్రహంగా ఉన్నట్లు తెలుస్తోంది. వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా ఇంగ్లండ్ పర్యటనలో జస్‌ప్రీత్ బుమ్రా మూడు టెస్ట్‌లు మాత్రమే ఆడిన విషయం తెలిసిందే. ఓవల్ వేదికగా గురువారం ప్రారంభమైన ఆఖరి టెస్ట్ మ్యాచ్‌కు బుమ్రా దూరంగా ఉన్నాడు. వర్క్‌లోడ్‌లో భాగంగానే అతన్ని టీమిండియా మేనేజ్‌మెంట్ దూరంగా ఉంచింది. అయితే బుమ్రాకు రెస్ట్ ఇవ్వడాన్ని మాజీ క్రికెటర్లు తప్పుబట్టారు. అన్ని మ్యాచ్‌లు ఆడలేనప్పుడు సిరీస్‌లకు ఎంపిక చేయడం ఎందుకని ప్రశ్నించారు. ఈ క్రమంలోనే బుమ్రా విషయంలో బీసీసీఐ కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. అన్ని మ్యాచ్‌లకు అందుబాటులో ఉంటేనే బుమ్రాను జట్టులోకి తీసుకోవాలని సెలెక్టర్లకు సూచించినట్లు వార్తలు వస్తున్నాయి.'స్ట్రెంగ్త్ అండ్ కండీషనింగ్ కోచ్‌లు ఎప్పటికప్పుడు ఆటగాళ్ల వర్క్‌లోడ్‌పై అధ్యయనం చేస్తూనే ఉంటారు. బుమ్రా ఫిట్‌గా ఉండటం జట్టుకు కీలకం. వైద్య బృందం పర్యవేక్షించిన తర్వాతే అతన్ని తుది జట్టులో ఆడించడం జరుగుతుంది. అతను అన్ని మ్యాచ్‌లు



ఆడగలడని భావిస్తేనే ఏదైనా సిరీస్‌కు ఎంపిక చేయాలనే ఆలోచనలో బీసీసీఐ, సెలెక్షన్ కమిటీ ఉంది.'అని ఓ బీసీసీఐ అధికారి చెప్పినట్లు జాతీయ మీడియా పేర్కొంది. అయితే ఈ వార్తలను టీమిండియా అసిస్టెంట్ కోచ్ ర్యాన్ టెన్ డస్కాటే ఖండించాడు. ఇందులో నిజం లేదని చెప్పాడు. 'బుమ్రాపై వస్తున్నవన్నీ తప్పుడు వార్తలే. అతన్ని అన్ని మ్యాచ్‌ల్లోనూ ఆడించాలని అనుకుంటాం. కానీ అతని శరీరం సహకరించాలి కదా? అతని శరీరానికి గౌరవం ఇవ్వాలి. అందుకే బుమ్రా వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్‌ను జాగ్రత్తగా పరీక్షిస్తున్నాం. ఇష్టానుసారం ఆడుతానని బుమ్రా ఎప్పుడూ చెప్పలేదు. ఇలాంటి కామెంట్స్ రావడం బాధాకరం. మూడు టెస్ట్‌లు మాత్రమే ఆడుతానని సిరీస్‌కు ముందే చెప్పాడు. ఆ మ్యాచ్‌లు ఏంటో మేనేజ్‌మెంటే నిర్ణయించాలన్నాడు. పరిస్థితులకు అనుగుణంగా మేం నిర్ణయాలు తీసుకున్నాం.'అని డస్కాటే పేర్కొన్నాడు. జస్‌ప్రీత్ బుమ్రా సుదీర్ఘ కాలంగా వెన్ను గాయంతో ఇబ్బంది పడుతున్నాడు. అతని విలక్షణమైన బౌలింగ్ శైలి కారణంగా వెన్నుపై అదనపు భారం పడుతోంది. గతేడాది టీ20 ప్రపంచకప్ ముందు జట్టుకు దూరమైన బుమ్రా.. న్యూజిలాండ్‌తో మూడు టెస్ట్‌ల సిరీస్‌తో రీఎంట్రీ ఇచ్చాడు. ఆ తర్వాత ఆస్ట్రేలియాతో బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో బరిలోకి దిగాడు. ఈ పర్యటనలో కెప్టెన్‌గా జట్టు బౌలింగ్ భారాన్ని ఒక్కడే మోసాడు. ఆ సిరీస్ ఆఖరి మ్యాచ్‌లో గాయపడిన అతను ఛాంపియన్స్ ట్రోఫీ కూడా ఆడలేదు. మళ్లీ ఐపీఎల్‌తోనే రీఎంట్రీ ఇచ్చాడు. నాలుగో టెస్ట్‌లో బుమ్రా పేస్ దారుణంగా పడిపోయింది. చీల మండ గాయంతో కూడా అతను ఇబ్బంది పడ్డాడు. ఈ క్రమంలోనే అతను ఆఖరి మ్యాచ్‌కు దూరమయ్యాడు.

# సాక్ష్యం

CINEMA

హైదరాబాద్
శనివారం 02 ఆగస్టు 2025






# 'కింగ్‌డమ్' చిత్రం.. ఇది ప్రేక్షకుల విజయం

### సక్సెస్ ప్రెస్ మీట్ లో చిత్ర బృందం

### ఆ వెంకన్న స్వామి ఆశీస్సులు, ప్రేక్షకుల ప్రేమ వల్లే ఈ విజయం సాధ్యమైంది : కథానాయకుడు విజయ్ దేవరకొండ

### 'కింగ్‌డమ్' వసూళ్లు అద్భుతంగా ఉన్నాయి : నిర్మాత సూర్యదేవర నాగ వంశీ

ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రేక్షకులంతా ఎంతగానో ఎదురుచూసిన 'కింగ్‌డమ్' చిత్రం నేడు థియేటర్లలో అడుగుపెట్టింది. విజయ్ దేవరకొండ కథానాయకుడిగా నటించిన ఈ చిత్రానికి గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహించారు. సత్యదేవ్, భాగ్యశ్రీ బోర్సే ముఖ్య పాత్రలు పోషించారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగ వంశీ, సాయి సౌజన్య ప్రతిష్టాత్మకంగా నిర్మించారు. రాక్ స్టార్ అనిరుధ్ రవిచందర్ సంగీతం అందించారు. భారీ అంచనాల నడుమ నేడు(జూలై 31) విడుదలైన 'కింగ్‌డమ్' చిత్రం.. మొదటి షో నుంచే పాజిటివ్ టాక్ ని సొంతం చేసుకుంది. అన్నదమ్ముల అనుబంధం నేపథ్యంలో గ్యాంగ్ స్టర్ డ్రామాగా తెరకెక్కిన 'కింగ్‌డమ్' సినిమా వెండితెరపై ఓ కొత్త అనుభూతిని కలిగిస్తోందని, విజువల్ గా అద్భుతంగా ఉందని చూసిన ప్రతి ఒక్కరూ చెబుతున్నారు. విమర్శకుల ప్రశంసలతో పాటు, ప్రేక్షకులను మెప్పు పొందుతూ.. షో షోకి వసూళ్లను పెంచుకుంటోంది. ఈ నేపథ్యంలో తాజాగా పాత్రికేయుల సమావేశం నిర్వహించిన చిత్ర బృందం, తమ ఆనందాన్ని పంచుకుంది.

ఈ సందర్భంగా కథానాయకుడు విజయ్ దేవరకొండ మాట్లాడుతూ.. "కింగ్‌డమ్ సినిమాకి వస్తున్న స్పందన పట్ల మాటల్లో చెప్పలేనంత ఆనందంగా ఉంది. యూఎస్ ప్రీమియర్ల నుంచే పాజిటివ్ టాక్ వచ్చింది. రాత్రి నుంచి ఫోన్లు వస్తూనే ఉన్నాయి. చాలా మంది ఫోన్ చేసి 'అన్నా మనం హిట్ కొట్టినం' అని ఎమోషనల్ అవుతున్నారు. మీ అందరి ప్రేమ వల్లే ఈ విజయం సాధ్యమైంది. మీడియా సపోర్ట్ కూడా మరిచిపోలేను. నా తెలుగు ప్రజలు నా వెనుక ఎంత ఉన్నారో నిన్నటి నుంచి చూస్తున్నా. అభిమానులు సినిమా కోసం ఎంతలా మొక్కుకున్నారో, ఎంతలా సెలబ్రేట్ చేస్తున్నారో చూస్తున్నా. ఆ వెంకన్న స్వామి ఆశీస్సులు, మీ ప్రేమ వల్లే ఇదంతా సాధ్యమైంది. ఈ విజయాన్ని ప్రేక్షకుల మధ్యలో సెలబ్రేట్ చేసుకోవాలని ఉంది. తెలుగు ప్రేక్షకులతో పాటు యూఎస్ ఆడియన్స్ ని కూడా త్వరలో కలుస్తాను. గురువారం విడుదలంటే నేను మొదట భయపడ్డాను. కానీ, నాగవంశీ గారు ఈ సినిమా నమ్మి గురువారం విడుదల చేశారు. ఇప్పుడు ఆయన నమ్మకం నిజమైంది. సినిమాకి నా నటనకు ఇన్ని ప్రశంసలు రావడానికి కారణం దర్శకుడు గౌతమ్. టీజర్ కి వాయిస్ ఓవర్ అందించిన ఎన్టీఆర్ అన్నకి, అభిమానులకు, తెలుగు ప్రేక్షకులకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు." అన్నారు.

నిర్మాత సూర్యదేవర నాగ వంశీ మాట్లాడుతూ.. "మేము అనుకున్నట్టుగానే సినిమాకి మంచి స్పందన వస్తోంది. రివ్యూలు కూడా పాజిటివ్ గా వచ్చాయి. ఈ మధ్య కాలంలో సాంకేతికంగా ఇంత గొప్పగా ఉన్న సినిమా ఇదేననే మాటలు వినిపిస్తుండటం సంతోషంగా ఉంది. ఒక తెలుగు సినిమాని సాంకేతికంగా హాలీవుడ్ స్థాయిలో తీశాము. థియేటర్ కి వచ్చి సినిమా చూడండి. మీరు ఖచ్చితంగా ఎంజాయ్ చేస్తారు. విజయ్ దేవరకొండ గారి అభిమానులు కోరుకున్నట్టు ఈ సినిమాతో ఆయన హిట్ కొట్టడం చాలా ఆనందంగా ఉంది. అనిరుధ్, నవీన్ నూలి సహా అందరూ ఎంతో ఎఫర్ట్ పెట్టి సినిమా కోసం పని చేశారు. మేము మంచి కంటెంట్ ని అందించాము, దానిని ప్రేక్షకుల్లోకి తీసుకొని వెళ్ళడానికి మీడియా ఎంతో సపోర్ట్ చేసింది. సినిమా వసూళ్లు కూడా అద్భుతంగా ఉన్నాయి. మొదటి రోజే చాలా చోట్ల బిజినెస్ చేసిన దానిలో సగానికి పైగా రాబడుతోంది. మాకు మరో విజయాన్ని అందించిన ప్రేక్షకులకు కృతజ్ఞతలు." అన్నారు.

నటుడు సత్యదేవ్ మాట్లాడుతూ.. "కింగ్‌డమ్ కి వస్తున్న స్పందన పట్ల సంతోషంగా ఉంది. సినిమాపై మీరు కురిపిస్తున్న ప్రేమకు కృతజ్ఞతలు. ఈ చిత్రంతో నా సోదరుడు విజయ్ స్ట్రాంగ్ కమ్ బ్యాక్ ఇవ్వడం చాలా ఆనందాన్ని ఇచ్చింది. విజయ్ గెలిస్తే నేను గెలిచినట్లే. సొంతంగా వచ్చి ఏదో సాధించాలి అనుకునే ఎందరికో విజయ్ స్ఫూర్తి. అలాంటి విజయ్ గెలవడం ఆనందంగా ఉంది. నాగవంశీ గారు డేరింగ్ ప్రొడ్యూసర్. అందరూ భయపడే సినిమాలను రిస్క్ చేసి తీస్తారు. నాకు ఈ అవకాశం ఇచ్చిన వంశీ గారి ధన్యవాదాలు. గౌతమ్ ఈ కథ చెప్పగానే.. ఖచ్చితంగా ఈ సినిమా చేయాలి అనుకున్నాను. బ్రదర్ సెంటిమెంట్ గురించి, ఆర్టిస్ట్ ల పర్ఫామెన్స్ ల గురించి అందరూ పాజిటివ్ గా మాట్లాడుతున్నారు. వంశీ గారు అన్నట్టు.. ఈ సినిమా హాలీవుడ్ ఎక్స్ పీరియన్స్ ని ఇస్తుంది. కింగ్‌డమ్ ఇచ్చిన ఉత్సాహంతో ప్రేక్షకులకు మరిన్ని మంచి సినిమాలు అందిస్తాను." అన్నారు.

నటుడు వెంకటేష్ మాట్లాడుతూ.. "ఇది నా మొదటి సక్సెస్ ప్రెస్ మీట్. ప్రేక్షకులతో కలిసి కింగ్‌డమ్ చూశాను. ఈ సినిమాకి, ఇందులో నా పాత్రకు ప్రేక్షకుల నుంచి వచ్చిన స్పందన చాలా సంతోషాన్ని కలిగించింది. ఇది ఖచ్చితంగా థియేటర్ లో చూసి అనుభూతి చెందాల్సిన చిత్రం. అన్ని వర్గాల ప్రేక్షకులు మెచ్చే ఎలిమెంట్స్ ఇందులో ఉన్నాయి. అందరూ సినిమా చూసి ఎంజాయ్ చేయండి." అన్నారు.




## కింగ్డమ్ పార్ట్ -2 పై అప్పడే ప్రకటన

విజయ్ దేవరకొండ అభిమానులు కోరుకున్నట్టుగానే 'కింగ్డమ్' పార్ట్ 2 ఉంటుందని తేలిపోయింది. నాగవంశీయే ఈ విషయం చెప్పారు. కింగ్డమ్‌తో తో ఆయన విజయాన్ని అందుకోవడం ఆనందంగా ఉందని నిర్మాత సూర్యదేవర నాగవంశీ అన్నారు. విజయ్ ప్రస్తుతం చేస్తున్న సినిమాలు పూర్తవ్వగానే 'కింగ్డమ్ 2' మొదలవుతుందని, అందులో మరో అగ్ర హీరో కూడా ఉంటారని చెప్పారు. ఆయన ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ సంస్థతో కలిసి సితార ఎంటర్-టైన్‌మెంట్స్ పతాకంపై నిర్మించిన చిత్రమే 'కింగ్డమ్'. విజయ్ దేవరకొండ, భాగ్యశ్రీ బోర్సే జంటగా నటించారు. గౌతమ్ తిన్ననూరి దర్శకుడు. ఈ చిత్రం గురువారం ప్రేక్షకుల ముందుకొచ్చింది. చిత్రానికి లభిస్తున్న స్పందనపై ఆనందం వ్యక్తం చేసారు. మేం ఊహించినట్టుగానే సినిమాకి మంచి స్పందన లభిస్తోంది. సాంకేతికంగా గొప్పగా ఉందనే ప్రశంసలు లభిస్తున్నాయి. ఒక తెలుగు సినిమాని హాలీవుడ్ స్థాయి సాంకేతికతతో తీశాం. థియేటర్‌కి వచ్చిన ప్రేక్షకులంతా తప్పకుండా సినిమాని ఆస్వాదిస్తారు. త్వరలోనే ఆంధ్రలో విజయోత్సవాన్ని నిర్వహిస్తాం' అన్నారు. 'కింగ్డమ్ 2'లో హీరోయిన్ పాత్రకి ప్రాధాన్యం ఉంటుందని, ఈ సినిమాలో పాట పెట్టేందుకు అవకాశం లభించలేదని ఆయన చెప్పారు. సినిమాలో కీలక పాత్ర పోషించిన నటుడు సత్యదేవ్ మాట్లాడుతూ విజయ్ గెలిస్తే నేను గెలిచినట్టే. ఏదైనా సాధించాలనే తపనతో సొంతంగా వచ్చే ఎంతోమందికి విజయ్ స్ఫూర్తి. ఇందులోని అన్నదమ్ముల బంధం గురించి, నటుల అభినయం గురించి అంతా మాట్లాడుతున్నారు. ఈ సినిమా ఇచ్చిన ఉత్సాహంతో మరిన్ని మంచి సినిమాల్ని అందించడానికి ప్రయత్నిస్తాం అన్నారు.

## రామాయణ మ్యూజిక్‌లో కొత్త ఒరవడి

### రుద్రవీణను ఉపయోగిస్తున్న ఎఆర్ రహమాన్

బాలీవుడ్ నుంచి వస్తున్న ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టులలో 'రామాయణ'దాదాపు రూ.4000 కోట్ల బడ్జెట్‌తో రూపొందుతున్న ఈ ప్రాజెక్ట్‌లో సాయిపల్లవి, బాలీవుడ్ నటు–డు రణ్‌బీర్ కపూర్, కన్నడ స్టార్ నటుడు యష్ ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. ఈ సినిమాకు దంగల్ సినిమా దర్శకుడు నితేశ్ తివారీ దర్శకత్వం వహిస్తుండగా.. నమిత్ మల్హోత్రా నిర్మిస్తున్నాడు. రణ్‌బీర్ కపూర్ రాముడి పాత్రలో నటిస్తుండగా.. సాయి పల్లవి సీత పాత్రను పోషిస్తుంది. కన్నడ స్టార్ నటు–డు యష్ రావణుడి పాత్రలో నటించబోతున్నాడు. ఇక హనుమంతుడి పాత్రలో సన్నీ డియోల్, –కై–కేయి పాత్రలో లారా దత్తా నటిస్తుండగా.. లక్ష్మణుడి పాత్రలో రవి దూబే




నటించబోతున్నాడు. రెండు పార్టులుగా ఈ సినిమా రాబోతుంది. అయితే ఈ సినిమాకు ఆస్కార్ దిగ్గజాలు, ప్రముఖ సంగీత దర్శకులు ఆ.. రెహమాన్, హన్స్ జిమ్మర్ కలిసి సంగీతం అందిస్తున్నారు. ఇదిలావుంటే తాజాగా ఈ ప్రాజెక్ట్‌కి సంబంధించి ఆసక్తికర విషయం సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుంది.రామాయణం సినిమాలో బ్యాక్ గ్రౌండ్ స్కోర్ కోసం భారతీయ వాయిద్యాలలో పురాతనమైన రుద్ర వీణను రెహమాన్ ఉపయోగించబోతున్నట్లు– సమాచారం. దీనికి సంబంధించి ఇప్పటికే మ్యూజిక్ పనులు కూడా మొదలు పెట్టినట్లు– తెలుస్తుంది. కాగా దీనిపై అధికారిక ప్రకటన వెలుబడలేదు.

## 'మిత్ర మండలి' నుంచి రెండవ గీతం 'స్వేచ్ఛ స్టాండు' విడుదల

### 'కత్తందుకో జానకి' శైలిలో 'మిత్ర మండలి' నుంచి మరో సరదా గీతం 'స్వేచ్ఛ స్టాండు'

ప్రముఖ నిర్మాత బన్నీ వాస్ స్థాపించిన నిర్మాణ సంస్థ బి.వి. వర్క్స్ సమర్పణలో సప్త అశ్వ మీడియా వర్క్స్, వైరా ఎంటర్టైన్మెంట్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం 'మిత్ర మండలి'. అభిరుచి గల నిర్మాతలు కళ్యాణ్ మంతిన, భాను ప్రతాప, డా. విజయేందర్ రెడ్డి తీగల నిర్మిస్తున్నారు. ప్రియదర్శి, రాగ్ మయూర్, విష్ణు ఓయ్, ప్రసాద్ బెహరా ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రంతో సోషల్ మీడియా సంచలనం నిహారిక ఎన్.ఎం. తెలుగు తెరకు పరిచయమవుతున్నారు. నూతన దర్శకుడు విజయేందర్ ఎస్ దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్, 'కత్తందుకో జానకి' గీతం ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. తాజాగా ఈ చిత్రం నుంచి రెండవ గీతంగా 'స్వేచ్ఛ స్టాండు' విడుదలైంది.

'మిత్ర మండలి' నుంచి మొదటి గీతంగా విడుదలైన 'కత్తందుకో జానకి' అందరూ సరదాగా పాడుకునేలా ఉండి, సోషల్ మీడియాలో ఒక ఊపు



ఊపింది. ఇప్పుడు రెండవ గీతంగా వచ్చిన 'స్వేచ్ఛ స్టాండు' కూడా అంతే సరదాగా ఉంది.

ఆర్.ఆర్. ధృవన్ స్వరపరిచిన ఈ పాటకు ఆర్.ఆర్. ధృవన్, విజయేందర్ ఎస్ సంయుక్తంగా సాహిత్యం అందించారు. తేలికైన ఇంగ్లీష్ పదాలతో సరదా సరదాగా ఈ గీత రచన ఉంది. 'వై దిస్ కొలవెరి' శైలిలో సాగిన 'స్వేచ్ఛ స్టాండు' గీతం.. ఆ పాట శైలిలోనే సోషల్ మీడియాలో సంచలనం సృష్టించేలా ఉంది.

ధనుంజయ్ సీపాన, ఆర్.ఆర్. ధృవన్ ల గానం ఈ పాటను ఉత్సాహభరితంగా మార్చింది. కథానాయిక దృష్టిలో పడటం కోసం కథానాయకులు వచ్చీరాని ఇంగ్లీష్ పదాలతో పాట పడటం భలే సరదాగా ఉంది. ముఖ్యంగా ఈ తరం శ్రోతలకు నచ్చేలా 'స్వేచ్ఛ స్టాండు' గీతం సాగింది. వెన్నెల కిషోర్, సత్య, వి.టి.వి. గణేష్ ముఖ్య పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి అద్భుతమైన సాంకేతిక బృందం పని చేస్తోంది. ఛాయాగ్రాహకుడిగా సిద్దార్థ్ ఎస్.జె, కళా దర్శకుడిగా గాంధీ నడికుడికర్ వ్యవహరిస్తున్నారు. పీకే ఎడిటింగ్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. సహ నిర్మాతగా సోమరాజు పెన్మెత్స, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా రాజీవ్ కుమార్ రామా వ్యవహరిస్తున్నారు. టీజర్, 'కత్తందుకో జానకి' గీతం ఆకట్టుకొని 'మిత్ర మండలి' చిత్రంపై మంచి అంచనాలు ఏర్పడేలా చేశాయి. ఇప్పుడు ఈ 'స్వేచ్ఛ స్టాండు' గీతం ఆ అంచనాలను రెట్టింపు చేసిందని చెప్పవచ్చు. 'మిత్ర మండలి' అనేది స్నేహం ప్రధానంగా నడిచే కథ. బాధలన్నీ మర్చిపోయి, థియేటర్లలో మనస్ఫూర్తిగా నవ్వుకునేలా ఈ సినిమా ఉంటుందని చిత్ర బృందం తెలిపింది. ప్రేక్షకులకు సరికొత్త వినోదాన్ని అందించడానికి త్వరలోనే ఈ చిత్రం థియేటర్లలో అడుగుపెట్టనుంది.

## 'మోతెవరి లవ్ స్టోరీ' నుంచి ఆస్కార్ విన్నర్ రాహుల్ సిప్లిగంజ్ పాడిన లవ్ సాంగ్ 'గిబిలి గిబిలి' విడుదల ..ఆగస్ట్ 8 నుంచి సిరీస్ ZEE5లో స్ట్రీమింగ్

భారతదేశంలో అతిపెద్ద స్వదేశీ వీడియో స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్ అయిన ZEE5లో ఓ అచ్చమైన, స్వచ్ఛమైన తెలంగాణ గ్రామీణ నేపథ్యంతో 'మోతెవరి లవ్ స్టోరీ' అనే సిరీస్ ఆగస్ట్ 8న రాబోతోంది. అనిల్ గీలా, వర్షిణి రెడ్డి జున్నుతుల ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సిరీస్‌ను శివ కృష్ణ బుర్రా రూపొందించారు. మధుర శ్రీధర్ రెడ్డి, శ్రీరామ్ శ్రీకాంత్ నిర్మాతలు.



ఏడు ఎపిసోడ్స్‌గా రాబోతోన్న ఈ విలేజ్ కామెడీ, లవ్ సిరీస్ అందరినీ ఆకట్టుకునేలా ఉండబోతోందని ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్‌తో స్పష్టమైంది. శుక్రవారం ఈ మూవీ నుంచి 'గిబిలి గిబిలి' అనే పాటను మేకర్స్ విడుదల చేశారు.

హీరోయిన్‌కు తన మనసులోని ప్రేమను హీరో వ్యక్తం చేసే క్రమంలో 'గిబిలి గిబిలి' పాట వస్తుంది. సోషల్ మీడియాలో ఫ్రీక్వెంట్‌గా ఉపయోగించే పదాలతో ఈ పాటను రాయటం అందరినీ ఆకట్టుకుంటోంది. మల్లెగోడ గంగ ప్రసాద్ రాసిన ఈ పాటను రాహుల్ సిప్లిగంజ్ పాడగా, చరణ్ అర్జున్ ఈ సినిమాకు సంగీతాన్ని అందిస్తున్నారు.

అనిల్ గీలా, వర్షిణి రెడ్డి జున్నుతుల ప్రధాన పాత్రల్లో నటించిన ఈ చిత్రానికి శ్రీకాంత్ అరుపుల సినిమాటోగ్రఫీ అందిస్తుండగా, చరణ్ అర్జున్ సంగీతాన్ని అందిస్తున్నారు. అనీల్ గీల ఎడిటర్‌గా వ్యవహరిస్తున్నారు.

ZEE5 గురించి... జీ5 భారతదేశపు యంగస్ట్ ఓటీటీ ప్లాట్‌ఫార్మ్. మల్టీలింగ్వల్ స్టోరీటెల్లర్‌గా ప్రసిద్ధి పొందింది. మిలియన్ల కొద్దీ అభిమానులను సంపాదించుకుంది. గ్లోబల్ కంటెంట్ పవర్ హౌస్ జీ ఎంటర్‌టైన్‌మెంట్ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్ (జీఎల్) నుంచి శాఖగా మొదలైంది జీ5. అత్యద్భుతమైన వీడియో స్ట్రీమింగ్ ప్లాట్‌ఫార్మ్ గా పేరు తెచ్చుకుంది. 3,500 సినిమాల లైబ్రరీ ఉన్న ప్లాట్‌ఫార్మ్ ఇది. 1,750 టీవీ షోలు, 700 ఒరిజినల్స్, 5 లక్షలకు పైగా ఆన్ డిమాండ్ కంటెంట్ ఈ సంస్థ సొంతం. 12 భాషల్లో (హిందీ, ఇంగ్లీష్, బెంగాలీ, మలయాళం, తెలుగు, తమిళ్, మరాఠీ, ఒరియా, భోజ్‌పురి, గుజరాతీ, పంజాబీ)లో అందుబాటులో ఉంది. బెస్ట్ ఒరిజినల్స్, ఇంటర్నేషనల్ మూవీస్, టీవీ షోస్, మ్యూజిక్, కిడ్స్ షోస్, ఎడ్‌టెక్, సినీ ప్లేస్, న్యూస్, లైవ్ టీవీ, హెల్త్, లైఫ్‌స్టైల్ విభాగాల్లో ప్రేక్షకులను రంజింపజేస్తోంది. ఇంత గొప్ప డీప్ టెక్ స్టాక్ నుంచి ఎదిగిన ప్లాట్‌ఫార్మ్ కావడంతో జీ5 12 భాషల్లో అత్యద్భుతమైన కంటెంట్‌ని ప్రేక్షకులకు అందించగలుగుతోంది.

## మెహర్ రమేష్ చేతుల మీదుగా విడుదలైన ఫన్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'బన్ బటర్ జామ్' టీజర్.. ఆగస్ట్ 8న మూవీ గ్రాండ్ రిలీజ్

రాజు జెయమోహన్, ఆధ్య ప్రసాద్, భవ్య త్రిఖ హీరో హీరోయిన్లుగా రాఘవ్ మిర్దత్ దర్శకత్వంలో.. సురేష్ సుబ్రమణియన్ సమర్పకుడిగా వసన్ తమ కొడుకు గొప్పతనం గురించి మరొకరితో ఫోన్‌లో చెబుతుంటారు. మరో వైపు హీరో క్యారెక్టర్‌ను ఫన్నీగా ప్రజెంట్ చేశారు.



రెయిన్ ఆఫ్ ఎరోస్, సురేష్ సుబ్రమణియన్ నిర్మించిన ఫన్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'బన్ బటర్ జామ్' ఔట్ అండ్ ఔట్ కామెడీ గా తమిళ లో రిలీజ్ అయ్యి సూపర్ హిట్ అయ్యింది. ఈ మూవీని తెలుగులో ఆగస్టు 8న శ్రీ విఘ్నేశ్వర ఎంటైన్మెంట్స్ బ్యానర్ పైన సిహెచ్ సతీష్ కుమార్ ఆగస్ట్ 8న గ్రాండ్ రిలీజ్ చేస్తున్నారు.

ఈ నేపథ్యంలో గురువారం టీజర్‌ను టాలీవుడ్ ప్రముఖ దర్శకుడు మెహర్ రమేష్ విడుదల చేసి సినిమా పెద్ద సక్సెస్ కావాలని చిత్ర యూనిట్‌కు అభినందనలు తెలియజేశారు.'బన్ బటర్ జామ్' టీజర్‌ను గమనిస్తే తల్లిదండ్రులైన చార్లి, శరణ్య పొన్ అలాగే హీరో, హీరోయిన్ మధ్య లవ్ ట్రాక్‌ను కూడా ఎంటర్‌టైనింగ్ వేలోనే చూపించటం కొస మెరుపు. సునిశితమైన ఎమోషన్, అన్‌స్టాపబుల్ ఎంటర్‌టైన్‌మెంట్‌తో మూవీ ప్రేక్షకుల ముందుకు రానుందని స్పష్టమవుతోంది.

రాఘవ్ మిర్దత్ ఫన్నీగా సినిమాను తెరకెక్కించిన తీరు, నివాస్ కె.ప్రసన్న సంగీతం, బాబు కుమార్ సినిమాటోగ్రఫీతో పాటు ప్రొడక్షన్ వేల్యూస్ సినిమాపై ఆసక్తిని పెంచుతోంది. ఆగస్ట్ 8న రిలీజ్ కాబోతున్న ఈ సినిమాను తెలుగులో విఘ్నేశ్వర ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై సి.హెచ్.సతీష్ కుమార్ విడుదల చేస్తున్నారు.

## ' ఆగస్టు 8న వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వస్తున్న సెన్సేషనల్ సైంటిఫిక్ థ్రిల్లర్ మూవీ "మాతృ"


హీరో శ్రీరామ్ ముఖ్య పాత్రలో నటించిన చిత్రం 'మాతృ' ఇందులో సుగి విజయ్, రూపాలీ భూషణ్ జంటగా నటించారు అలీ, ఆమనీ, రవి కాలే, పృథ్వీ రాజ్, దేవి ప్రసాద్, నందినీ రాయ్ ముఖ్య భూమికలు పోషించారు ఈ చిత్రాన్ని శ్రీ పద్మిని సినిమాస్ బ్యానర్ పై బూర్లె శివ ప్రసాద్ ప్రతిష్ఠాతకంగా నిర్మించారు. సైంటిఫిక్ త్రిల్లర్ కథనం తో దర్శకుడు జాన్ జాక్కి ఈ చిత్రాన్ని తెర కెక్కించారు. అ న్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ మాతృ చిత్రం ఆగస్ట్ 8 న మీ అభిమాన థియేటర్ లో ప్రదర్శింపబడుతుంది ఈ చిత్రం లోని సంగీతంకు ఆదిత్య మ్యూజిక్ లో మంచి వచ్చింది.



నిర్మాత బి. శివప్రసాద్ మాట్లాడుతూ – మా బ్యానర్ లో నిర్మించిన మాత్రు సినిమాను ఈ నెల 8వ తేదీన ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నాం. వీలైనన్ని ఎక్కువ థియేటర్స్ లో గ్రాండ్ గా రిలీజ్ కు ప్లాన్ చేస్తున్నాం. ఒక డిఫరెంట్ సైంటిఫిక్ థ్రిల్లర్ మూవీగా మాత్రు మిమ్మల్ని ఆకట్టుకుంటుంది. ఇప్పటికే రిలీజ్ చేసిన మా సినిమా కంటెంట్ కు మంచి రెస్పాన్స్ వస్తోంది. శేఖర్ చంద్ర మ్యూజిక్ ఆకర్షణగా నిలుస్తుంది. సినిమాకు కూడా థియేటర్స్ లో ప్రేక్షకుల నుంచి మంచి ఆదరణ దక్కుతుందని ఆశిస్తున్నాం. అన్నారు.

## మత్స్యకారుల బతుకుపోరాటం: 'అరేబియా కడలి' ట్రైలర్తో ఆసక్తి రేపుతున్న సత్యదేవ్!

కొన్ని కథలు వినడానికే ఆసక్తిగా ఉంటాయి. మరికొన్ని తెరపై చూస్తే మనసును కదిలిస్తాయి. అలాంటి ఒక బలమైన కథతో వస్తున్నారు సత్యదేవ్! ఆయన నటించిన ప్రైమ్ వీడియో ఒరిజినల్ సిరీస్ 'అరేబియా కడలి' ట్రైలర్ తాజాగా విడుదలై, సినీ ప్రియుల్లో చర్చకు దారితీసింది. క్రిష్ జాగర్లమూడి సమర్పణలో, వి. వి. సూర్య కుమార్ దర్శకత్వంలో రూపొందిన ఈ సిరీస్, సముద్రంలో చేపల వేటపై ఆధారపడి జీవించే కొందరు మత్స్యకారుల హృదయవిదారక కథను ఆవిష్కరించనుంది. అనుకోకుండా అంతర్జాతీయ సరిహద్దులు దాటి, విదేశీ గడ్డపై బందీలుగా మారిన వారి పోరాటం, బంధాలు, ఆశల గురించి ఈ సిరీస్ వివరంగా చూపించనుంది.



ట్రైలర్లో కనిపించిన దృశ్యాలు, సంభాషణలు, నేపథ్య సంగీతం సిరీస్కు హై-ఇంటెన్సిటీ డ్రామాను అందిస్తున్నాయి. సత్యదేవ్ 'బదిరి' పాత్రలో, ఆనంది 'గంగ' పాత్రలో ఒదిగిపోయినట్లున్నారు. ఇతర నటులైన నజర్, రఘు బాబు వంటివారు కూడా సిరీస్కు మరింత బలం చేకూర్చారు. దర్శకుడు సూర్య కుమార్ మాట్లాడుతూ, "ఇది కేవలం బ్రతకడం గురించి కాదు, మనుషులు కష్టాల్లో ఎలా ఒకరికొకరు అండగా నిలబడతారో చూపిస్తుంది" అని చెప్పడం సిరీస్ థీమ్ ఎంత బలంగా ఉందో తెలియజేస్తుంది. సత్యదేవ్ కూడా తన కెరీర్లోనే ఇదొక ఛాలెంజింగ్ రోల్ అని పేర్కొన్నారు. సత్యదేవ్ తన పాత్ర గురించి మాట్లాడుతూ, ఇది తన "కెరీర్లో అత్యంత తీవ్రమైన మరియు సంతృప్తినిచ్చిన ప్రయాణాలలో ఒకటి" అని అన్నారు. కష్టాలు, త్యాగాల మధ్య చిక్కుకున్న ఒక పాత్రను పోషించడం చాలా సవాలుతో కూడుకున్నదని చెప్పారు.ఆనంది కూడా తన 'గంగ' పాత్ర గురించి మాట్లాడుతూ, అందులో చాలా ఎమోషన్స్ ఉన్నాయని, అన్యాయంపై పోరాడే మహిళగా నటించడం సంతృప్తినిచ్చిందని తెలిపారు. ట్రైలర్లో కనిపించిన నటీనటుల అద్భుతమైన నటన, నేపథ్య సంగీతం సిరీస్కు మరింత బలం చేకూర్చాయి


Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756